
9-8Pg1exHMNWJQE ONG_9-8Pg1exHMNWJQE.qxd 8/9/2025 12:23 AM Page 1

ఆదివారం గత వారం వార్తల్లో వ్యక్తులు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
9-8-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 189 పేజీలు: 12 వెల: 6.50

## గాజా స్వాధీనానికి ఇజ్రాయెల్ కేబినెట్ ఆమోదం
9లో

## తమిళనాడుకు ఇక సొంత విద్యావిధానం


## భారత్‌కు రండి
### రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని మోడీ ఫోన్‌కాల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండడంతో భారత్‌పై అమెరికా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. తన మాట వినడం లేదంటూ భారత్‌పై ఆయన ప్రతీకార సుంకాలను అంతకంతకు పెంచుకుంటూ పోతున్నారు. అలాంటి వేళ రష్యా అధ్యక్షుడు పుతిన్‌కి భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్ చేశారు. భారత్‌లో పర్యటించాలని పుతిన్‌ను ఆహ్వానించారు. ఈ ఏడాది చివరిలో 23వ భారత్, రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు హాజరు కావాలని రష్యా దేశాధ్యక్షుడు పుతిన్‌ను మోడీ కోరారు. దీంతో భారత్, రష్యా మధ్య భాగ స్వామ్యం మరింత బలోపేతం కావ డంపై వీరిరువురు చర్చించారు. ఉక్రెయిన్‌తో >>2

## పట్టణాల్లో ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లకు చెక్
### తగిన అనుమతి ఉంటేనే ఏర్పాట్లు చేయాలి
### లైసెన్స్‌లున్న సంస్థలకే అనుమతులు


**విజయవాడ.ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:**తగిన అనుమతులు లేకుండా ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు,హోర్డింగులు ఏర్పాటు చేసే పద్ధతికి ఏపీ ప్రభుత్వం ఇక చెక్ పెట్టనుంది.హైకోర్టు ఆదేశాలను అనుసరించి ఈ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది.ఇకపై లైసెన్సులు తీసుకున్న సంస్థల ఆధ్వర్యంలోనే వాటిని ఏర్పాటు చేసేలా మార్గదర్శకాలు సిద్ధం చేస్తోంది. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లోనూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా హోర్డింగ్‌లు పెట్టకుండా పాలసీలో పలు కీలక మార్పులు చేయనుంది. ఈ ప్రకటనల పాలసీలో పలు సవరణలు చేయనున్నారు.
ఏజెన్సీల నుంచి ఫీజులు వసూలు చేస్తారు.
**హోర్డింగ్‌లు పెట్టే ప్రతి ఏజెన్సీ పుర, నగరపాలక సంస్థల నుంచి విధిగా లైసెన్సులు తీసుకోవాలి.**
అక్రమంగా, అభ్యంతరకరమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసే హోర్డింగ్‌ల తొలగింపునకు ప్రత్యేక బృందాల ఏర్పాటు. కమిషనర్లు ఎప్పటికప్పుడు హోర్డింగ్‌లను తనిఖీ చేయాలి.
హైకోర్టు గతంలోనే ప్రశ్నించింది: హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, బోర్డుల ఏర్పాటుకు అనుమతిచ్చే విషయంలో నగరపాలక సంస్థలు, పురపాలక సంస్థలు, స్థానిక సంస్థలకు మార్గదర్శనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా విధానాన్ని రూపొందించిందా? వర్షం, బలమైన గాలులు వీచినప్పుడు వాటి వల్ల ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అందులో పొందుపరిచారా? రాష్ట్రంలో అధికారికంగా ఏర్పాటు చేసిన ప్రచార బోర్డులు, హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఎన్ని? అనధికారికంగా ఏర్పాటు చేసినవెన్ని, ఇలాంటి వాటిపై అందిన ఫిర్యాదులెన్ని, వాటిలో ఎన్నింటిని పరిష్కరించారుఖి అని హైకోర్టు గతంలోనే ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఈ వివరాలతో నివేదిక ఇవ్వాలని పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవిలతో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ ఉత్తర్వులిచ్చింది.
అక్రమంగా ఏర్పాటు చేస్తున్న హోర్డింగ్‌లు, బ్యానర్లను తొలగించడంలో అధికారులు విఫలమయ్యారంటూ డాక్టర్ అగరాల ఈశ్వర్‌రెడ్డి 2018లో హైకోర్టులో పిల్ వేశారు. ఇటీవల విచారణ జరిపిన ధర్మాసనం నగరాలు, పట్టణాలు ఉన్నది విచ్చలవిడిగా >>2

## గాడిన పడిన సంక్షేమం



### ఆదాయవనరుల వృద్ధికి ప్రత్యేక కార్యాచరణ
### ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలి
### కేంద్రనిధులు పూర్తిగా రాబట్టాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదాయ ఆర్జనరంగాలపై దృష్టి పెట్టాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఆ మేరకు సీఎం ఓ కార్యాలయం నుంచి వివిధ శాఖలకు ఆదేశాలు జారీ అయ్యాయి. సంస్కరణల అమలు ద్వారా రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టామన్నారు. సంక్షేమం అందిస్తూ అభివృద్ధి కార్యక్ర మాలు చేపడుతున్నామని ఆదాయార్జన శాఖల ద్వారా మరింత రెవెన్యూ పెరగాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, పంచాయతీరాజ్, అటవీశాఖల అధికారులు దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. ఆయా శాఖల్లో ఆదాయార్జనకు సంబంధించి పురోగతిపై అధికారులు ఎప్పటికప్పుడు అప్డేట్ నివేదికలు ఇవ్వాలన్నారు. లక్ష్యాలకు అనుగుణంగా ఆదాయ సముపార్జన అనేది ఎంత వరకు చేయగలిగామనే విషయంలో నిర్దేశిత లక్ష్యం, ఆలోచన ఉండాలన్నారు. రాష్ట్రంలోని ఆదాయార్జన శాఖలు సొంతంగా ఆదాయాలు పెంచుకోవడం పైనా దృష్టి సారించాలి.ఆదాయ సముపార్జనలో ఉన్న లీకేజీలను గుర్తించి వాటిని నివారిస్తూ రాష్ట్రానికి ఆదాయం పెంచేలా చూడాలి. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆదాయాలను ఎలా ఆర్జించాలనే అంశాలపై దృష్టి సారించాలి. వివిధ పథకాల్లో కేంద్రం నుంచి ఎలా నిధులు ఉన్నాయో గుర్తించి ఆ మేరకు ప్రతి పైసాను రాష్ట్రానికి తెచ్చుకునేలా కార్యాచరణ అమలు చేయాలి. రాష్ట్ర సొంత ఆదాయాలు పెంచుకుంటూనే కేంద్ర నిధులపై దృష్టి పెడితే రాష్ట్ర ఖజనాకు నిధుల ఇన్ ఫ్లో పెరుగుతుంది. ఈదిశగా అధికారులు నిరంతరం పని చేస్తూనే ఉండాలి అని ముఖ్యమంత్రి సూచించారు. 2014-19 మధ్య కాలంలో చేప ట్టిన రూ.180కోట్ల విలువైన ఉపాధి హామీ పనులను గత ప్రభుత్వం నిలిపేసింది. దీని వల్ల ఆ డబ్బులు కేంద్రం నుంచి రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగిపోయిన ఉపాధి హామీ పనులను తిరిగి రీఓపెన్ చేయించాం. ఏడాది పాటు నిరంతరం ఫాలో అప్ చేయడం వల్ల 3.52లక్షలకు పైగా పనులను మళ్లీ రీ ఓపెన్ చేసేందుకు కేంద్రం అంగీకరించింది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు త్వరగా ప్రాసెస్ చేయాలి. ఓ నెల రోజుల్లోగా ఈ పనులకు సంబంధించిన రూ.180 కోట్లు వచ్చేలా చేయాలి. ఇక గత ఏడాది లానే ఈసారి కూడా గ్రామాల్లో నరేగా పనులను ప్రాధాన్యతల వారీగా గుర్తించి గ్రామ సభల్లో ఆమోదం తీసుకోవాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్సైజ్, ఇసుక, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్ల లాంటి శాఖల్లో సంస్కరణలు తెచ్చాం. ఇవిసత్ఫలితాలు ఇస్తున్నాయి. ఈ సంస్కరణలతో ప్రజలకు మేలు జరుగుతోంది. రాష్ట్రానికి కొంతమేర ఆదాయం పెరిగింది.ప్రజలతో నిత్యంసంబంధం కలిగిఉండే ఆదాయార్జన శాఖల పనితీరు >>2



## మోడీజీ! మీరు చైనా రండి
### ఆహ్వానించిన జిన్‌పింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** భారత్‌తో వాణిజ్య చర్చలు నిలిపివేసినట్లు ట్రంప్ ప్రకటించడం అంతేకాకుండా 50శాతానికి సుంకాలు పెంచడం వంటి అంశాలపై విభేదించిన భారత్‌తో కటీఫ్ చెపుతున్న ట్రంప్ వైఖరి ఇలా ఉంటే మరోపక్క భారత్‌తో దౌత్యబంధాలు మరింతపెంచుకునేందుకు ప్రపంచదేశాలు తహతహలాడుతున్నాయి. ఇందులోభాగంగానే ఆగస్టు చివరిలో తియాంజిన్ నగరంలోజరిగే >>2

## ఇక న్యాయం జరగదా?

**పులివెందుల, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ఈ ప్రాంత ప్రజలు కొత్త పులివెందులను కోరుకుంటున్నారని పూర్తిగా మార్పు చెందాలని హింస లేని న్యాయం,ధర్మం ఉండేప్రాంతం గా పులివెందుల మారాలని మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీత అన్నారు. దివంగత నేత వైయస్ వివేకానంద రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకొని నివాళులర్పించడానికి ఆయన సతీమణి సౌభాగ్యమ్మ కుమార్తె సునీత అల్లుడు రాజశేఖర్‌రెడ్డిలు పులివెందులకు వచ్చారు. వైయస్ కుటుంబ సమాధితోట యందు వైయస్ వివేక సమాధికి పూలమాలవేసి నివాళులర్పించారు. పట్టణంలోని పాల డెయిరీకి సమీపంలో ఉన్న వివేకానంద రెడ్డి ఇంటి వద్ద డాక్టర్ సునీత మీడియాతో మాట్లాడుతూ మేమంతా పాత ఎస్బిఐ బ్యాంక్ సమీపంలో నివసిస్తున్నప్పుడు అవినాష్ రెడ్డి చిన్నపిల్లవాడిని మాతోపాటు ఆడు కుంటూ ఉండేవాడని అలాంటి అవినాష్ రెడ్డి ఇలా చేస్తాడని కలలో కూడా ఊహించుకోలేదని, అవినాష్ రెడ్డిని వైయస్ వివేకానంద రెడ్డి మంచి నాయకుడిగా మార్చాలనుకున్నాడు అని కానీ వారు అర్థం చేసుకోలేకపోయారన్నారు. నాన్న మృతి చెంది ఖచ్చితంగా ఆరు సంవ త్సరాలు అవుతుందని మృతి చెందిన రోజున నాన్నను చంపినది ఆదినారాయణ రెడ్డి బీటెక్ రవి సతీష్ రెడ్డి లని నమ్మించారని పోలీసులను నాడు బెదిరించి రక్తమంతా శుభ్రం చేసి కట్లు కట్టి మేము వచ్చే సమయానికి బయటకు తెచ్చి పెట్టారన్నారు. ఏనాడు కూడా అవినాష్ రెడ్డి ఇలా చేయించారన్న అనుమానం నాకు రాలేద న్నారు. అయితే ప్రభుత్వం మారింది విచారణ సిట్ బృందాలు మారుతున్నా యి కానీ న్యాయం జరగలేదు. పోలీసులను అడ్డుపెట్టుకొని చివరకు సిబిఐని కూడా నిర్బంధించారు. సిబిఐ అరెస్టు చేయడానికి వెళితే ఆసుపత్రికి వెళ్లే ఒక మార్గానంతటిని కూడా పోలీసులచే మూసి వేయించారు ఎవరు పోలీసులను అడ్డం పెట్టుకున్నారు, ఎవరు పక్షపాతం పోయి ఇచ్చారు, ఎవరికి తొత్తులుగా పనిచేశారు వైకాపా వారికి తెలియదా అని ప్రశ్నించారు.
నాడు అంతక్రియలకు వెళ్లే సమయంలో పులివెందుల పట్టణం గుండా వెళతారు అనుకుంటే అక్కడ జనాలు ఉండరు చూసేదానికి బాగుండదు షార్ట్ డిస్టెన్స్ లో వెళ్దాం అని చెప్పి నేడు ఘర్షణలో దెబ్బలు తగిలి నందుకే ప్రధాన వీధుల గుండా ర్యాలీగా వెళ్లారు అంటే నాడు వారే చేశారు కాబట్టి షార్ట్ డిస్టెన్స్ అన్నట్టు అర్థమవు తోందన్నారు. సుప్రీంకోర్టులో అయినా మాకు న్యాయం లభిస్తుంది అని విశ్వసిస్తున్నానన్నారు. పులివెందులలో పాత పులివెందులగా అంటే బెదిరింపులు, హత్య రాజకీయాలు ఉన్నటువంటి ప్రాంతంగా వైకాపా వారు చూడాలని చూస్తున్నారని ప్రజలందరూ ఆలోచించాలని పులివెందులలో ఒక మార్పు తీసుకురావాలని ఆమె కోరారు.
ఈ ఎన్నికల్లోనైనా ఆ మార్పు వైపు ప్రజలు ఆలోచించాలన్నారు.


శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న సునీత

### అవినాష్ అలా చేస్తాడనుకోలేదు..
### గత పాలనలో సిబిఐని కూడా నిర్బంధించారు
### హింసలేని పులివెందులను చూడాలి
### సంచలన వ్యాఖ్యలు చేసిన వివేకా కుమార్తె సునీత




## ఇసికి రాహుల్ 5 ప్రశ్నలు
### ఓటు హక్కుపై మీరు దాడిచేస్తే మీపై మేం చేస్తాం
### ఒక వ్యక్తి.. ఒక ఓటు మీకు లెక్కలేదా?
### తీవ్ర ఆరోపణలు చేసిన కాంగ్రెస్ అగ్రనేత

**బెంగళూరు, ఆగస్టు 8:** బీహార్ ఓటర్ల జాబితా సవరణ 'సర్'పై తీవ్ర ఆరోపణలుచేసిన ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ ఆధారాలుచూపించాలని లేదంటే దేశప్రజలకు క్షమాపణలు చెప్పాలని సంజాయిషీ కోరిన భారత ఎన్నికల సంఘానికి రాహుల్‌గాంధీ కూడా ధీటుగా అల్టిమేటమ్ ఇచ్చారు. అంతేకాకుండా తాము సంధించిన ఐదు ఆరోపణలకు సమాధానాలు ఇవ్వాలని ఆరోపించారు. భారత ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కుపై మీరు దాడిచేస్తే, మీపై మేం దాడి చేస్తామని రాహుల్. కేంద్ర ఎన్నికల >>2

### ఆరోపణలు రుజువు చేయకుంటే క్షమాపణ చెప్పాల్సిందే: సవాల్ విసిరిన ఇసి
2లో



## భర్తల పేరుతో చెట్లకు రాఖీలు
### గోండు మహిళల వింత ఆచారం

**చింద్వారా(ఎంపి), ఆగస్టు 8:** రక్షా బంధన్ అంటే అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల పవిత్ర బంధానికి ప్రతీకగా రాఖీలు కట్టి ఒకరినొకరు తమ అప్యాయతలను తెలుపుకునే రోజుగా భావిస్తారు. అయితే మధ్యప్రదేశ్‌లోని కొన్ని గ్రామాల్లో మహిళలు నేటికీకూడా తమ సోదరుడిని తమ రక్షకుడిగా భావించరు. అందుకే వారు వారి సోదరులకు రాఖీలు కట్టరు. ఈగిరిజనతెగ మహిళలు తమ >>2

## ముగ్గురు కెజిహెచ్ వైద్యుల అరెస్ట్






### 'సృష్టి' కేసులో తవ్వేకొద్దీ అక్రమాలు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త:** సృష్టి ఫెర్టిలిటీ కేసు రాష్ట్రవ్యాప్తంగాసంచలనం సృష్టిస్తోంది. శిశువుల అక్రమ రవాణా,మధ్యవర్తుల హస్తంతో నడిచిన ఈ అమానవీఘటనలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. తాజాగా విశాఖలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజిహెచ్)కుచెందిన ఇద్దరు వైద్యులను గోపాలపురం పోలీసులు గురువారం అరెస్ట్ చేయగా వారిలో మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ వాసుపల్లి రవి కుమార్, ప్రసూతి విభాగం అసిస్టెంట్‌ప్రొఫెసర్ ఉషాదేవి ఉన్నారు. ఇక వాసుపల్లి రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే తమ్ముడు కావడంతో ఈ కేసులో మరోరాజకీయ కోణాన్ని తీసుకు రాబోతుంది. ఇదివరకు ఇదే కేసులో అరెస్టయి,బెయిల్‌పై విడుదలైన డాక్టర్ విద్యుల్లత కూడా కేజిహెచ్ పిల్లల విభాగంలో >>2

## డిసెంబరుకు టిడ్కో గృహాలు
### 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు
### తొలివిడతలో 650 పట్టాల అందజేత
### తల్లికివందనం కింద పదివేల కోట్లు జమ

**నెల్లూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త- వైద్యం:** రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు రెండుకళ్ళుగా భావించి ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక 54వ డివిజన్‌లోని భగత్ సింగ్‌కాలనీలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుచేతుల మీదుగా వర్చువల్ విధా నంలో పట్టాలుపంపిణీ కార్యక్రమం సందర్భంగా >>2


శుక్రవారంనపర్యాట్లను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ తదితరులు



## 'సురక్షితం'లో ఇండియా.. 67
### దేశంలో టాప్ మంగళూరు

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** నంబియో సేఫ్టీ ఇండెక్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న సురక్షిత నగరాలు, దేశాలు2025 జాబితాను విడుదల చేసింది. అందులో భారత్‌లోని 10 నగరాలు కూడా ఉన్నాయి. భారతదేశానికి చెందిన సురక్షిత నగరాల్లో కర్ణాటకలోని మంగళూరు తొలి స్థానంలో నిలిచింది. దేశ రాజధాని ఢిల్లీ అట్టడుగున ఉంది. గుజరాత్‌లోని వడోదర, అహ్మదాబాద్, సూరత్ నగరాలకు కూడా టాప్ 10 ఈ జాబితాలో స్థానం దక్కింది. కానీ హైదరాబాద్ నగరానికి టాప్10 >>2

## రూ.44వేల కోట్లతో జాతీయ రహదార్లు

**విజయవాడ,ఆగస్టు 8,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో రూ.44వేల కోట్ల విలువైన జాతీయరహదారుల నిర్మాణంఅమరావతిలో హరిత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. వాటి నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకు ఇంపాక్ట్ ఫీజు,రెరా రిజిస్ట్రేషన్ ఫీజుల్లో ప్రత్యేక రాయితీలు ఇస్తామని ప్రకటించారు. విజయవాడలో సీఐఐ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్(ఐజీబీసీ),రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో గ్రీన్ ఆంధ్ర సమ్మిట్-2025లో ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొని ప్రసంగించారు. 'రాష్ట్రంలో హరిత భవనాల విస్తీర్ణం పెంచాలని సిఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు. పర్యావరణ హిత భవనాల నిర్మాణమే ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు ప్రత్యామ్నాయం.గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ,20 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్‌లు,ప్రకృతి వ్యవసాయం వంటి ప్రాజెక్టులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది, అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్,ఏపీ సీఆర్డీఏ కమీషనర్ కన్నబాబు,కో-చైర్మన్ గణేష్ సాయి,చైతన్య,సిఐఐ ఏపీ చాప్టర్ ఉపాధ్యక్షుడు నరేంద్రకుమార్,క్రెడాయ్ ఏపీ చాప్టర్ ప్రధాన కార్యదర్శి రాంబాబు,నరెడ్కో ఏపీ చాప్టర్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. ఐజీబీసీ ధృవీకరణ పొందిన హరిత భవనాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రకటించింది. సిల్వర్,గోల్డ్,ప్లాటినం రేటింగ్ పొందిన బహుళ అంతస్థుల భవనాలకు ఇంపాక్ట్ ఫీజులో 10,15,20 శాతం రాయితీ. ఇంధన సామర్థ్యం,మెరుగైన నీటి వ్యవస్థతో నిర్మించి, సిల్వర్, గోల్డ్,ప్లాటినం రేటింగ్ పొందిన భవనాలకు ఏపీ రెరా రిజిస్ట్రేషన్ ఫీజులో 10,15,20 శాతం రాయితీ ప్రాజెక్ట్ పూర్తియిన తర్వాత ఐజీబీసీ ధృవీకరణ సమర్పించిన వాటికి రాయితీ వర్తింపుకొత్తగా నిర్మించే మెట్రో రైల్వేస్టేషన్లలో గ్రీన్ బిల్డింగ్ విధానాలను అమలు చేసేలా ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎంఆర్‌సీఎల్), సిఐఐ ఐ.జీబీసీల మధ్య అవగాహన ఒప్పందం.దీని ద్వారా ఇంధన సామర్థ్యం,పర్యావరణ అనుకూల సామాగ్రి,నీటి సంరక్షణ,పునరుత్పాదక ఇంధనం ఆధారంగా పట్టణరవాణా వ్యవస్థ వంటి అంశాలకు ప్రాధాన్యంవిశాఖలో హరిత భవనాల నిర్మాణం.వ్యర్థాల నిర్వహణలో ఆధునాతన విధానాలు కాలుష్యరహితంగా నగరాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ >>2

### అమరావతిలో హరిత భవనాల నిర్మాణాలు
### విజయవాడలో గ్రీన్ ఆంధ్ర సమ్మిట్‌లో మంత్రి నారాయణ

## జిఎస్టీ జ్యుడీషియల్ సభ్యునిగా వేమిరెడ్డి



**విజయవాడ, ఆగస్టు 8, ప్రభాతవార్త :** సీనియర్ న్యాయవాది వేమిరెడ్డి భాస్కరరెడ్డి జిఎస్టీ జ్యుడిషియల్ సభ్యునిగా నియమితులయ్యారు. 1987నుండి న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న ఆయన పన్నుల చట్టాల్లో మంచి ప్రావీణ్యం సాధించారు.ఈ అనుభవంతో 1993లో పన్నుల విభాగంలో ప్రత్యేకఅసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులైనారు. తెలంగాణ హైకోర్టు ఆయనను సీనియర్ న్యాయవాదిగా గుర్తించింది. ఈ సందర్భంగా ఆయన >>2



శుక్రవారం బెంగళూరులో జరిగిన 'ఓట్ అధికార్ ర్యాలీ'లో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఖర్గే, సిఎం సిద్దరామయ్య, డికె తదితరులు

# ఇసికి రాహుల్ 5 ప్రశ్నలు

>> సంఘాన్ని హెచ్చరించారు. ఎన్నికల్లో ప్రధానంగా ఐదు విధాలుగా అక్రమాలు జరిగాయని తాము లేవనెత్తిన ప్రశ్నలకు ఇసి సంజాయిషీ ఇవ్వాలని డిమాండ్‌చేశారు.

1. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచిపెడుతున్నారు?
2. సిసి ఫుటేజీని ఎందుకు ఎవరి ఆదేశంతో తొలగిస్తున్నారు?
3. నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు?
4. విపక్షాలను ఇసి ఎందుకు భయపెడుతోంది?
5. బిజెపి ఏజెంట్‌గా ఇసి మారిపోయిందా? అని ప్రశ్నలు సంధించారు.

ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్‌చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ప్రజలకు ఉన్న ఓటుహక్కుపై ఇసి దాడిచేస్తోందని మండిపడ్డారు. ఇది కేవలం తన గొంతుక కాదని, యావత్ హిందుస్థాన్ గొంతుక అని స్పష్టం చేశారు. ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి ఇసి అఫిడవిట్ కోరిందని, కానీ తాను ఇప్పటికే లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశానని రాహుల్ గుర్తుచేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు' అని, ఇసి అధికారులు దానిపైనే దాడి చేస్తున్నారని విమర్శించారు. మీరు పేదలపై దాడి చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఎన్నికల్లో మోసం చేసి సులభంగా తప్పించుకో వచ్చని అనుకుంటే పొరపాటని, సమయం పట్టినా మిమ్మల్ని ఒక్కొక్కరిగా పట్టుకుంటామని రాహుల్ వార్నింగ్ ఇచ్చారు. బెంగళూరుసెంట్రల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఒక్క మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌పై మాత్రమే తాము దృష్టి సారించామని, అక్కడ బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయని రాహుల్‌గాంధీ ఆరోపించారు. ప్రతి అడుగులో ఒక ఓటును తారుమారు చేశారని రాహుల్‌గాంధీ చెప్పారు. ఈ మోసం ఐదు ప్రధాన పద్ధతుల్లో జరిగిందని ఆరోపించారు.

## ఆరోపణలు రుజువు చేయకుంటే క్షమాపణ చెప్పాల్సిందే: సవాల్ విసిరిన ఇసి

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఓటర్ల జాబితా అక్రమాల ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం తీవ్రంగా స్పందించింది. రాహుల్ విశ్లేషణ అర్థం పర్థం లేనిదిగా అభివర్ణించిన ఇసి, ఆయన తన ఆరోపణలకు కట్టుబడి ఉంటే ప్రమాణ పూర్వకంగా ఫిర్యాదు చేయాలని, లేనిపక్షంలో దేశానికి క్షమాపణ చెప్పాలని శుక్రవారం సవాల్ విసిరింది. గురువారం సాయంత్రం జరిగిన ఇండియా కూటమి సమావేశంలో రాహుల్ గాంధీ, 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కర్ణాటకలోని ఓ అసెంబ్లీ సెగ్మెంట్‌లో భారీగా ఓట్ల అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. తమ సర్వేలో ఒకే ఓటరుకు పలుమార్లు ఓటు నమోదు కావడం, ఉనికిలో లేని చిరునామాలు, ఒకే ఇంటి నంబర్‌పై వందలాది ఓట్లు, ఫొటోలు సరిగా లేని గుర్తింపు కార్డులు, కొత్త ఓటర్ల కోసం ఉద్దేశించిన ఫారం6 దుర్వినియోగం వంటి అనేక అవకతవకలను గుర్తించినట్లు ఆయన వివరించారు. అంతేకాకుండా, అధికార బీజేపీకి ప్రయోజనం చేకూర్చేలా ఎన్నికల సంఘం ఎన్నికల 'మ్యాచ్ ఫిక్సింగ్'కు పాల్పడిందని, డిజిటల్‌ఓటర్ల జాబితాను తమకు ఇవ్వడానికి నిరాకరించిందని రాహుల్ ఆరోపించారు. ఈ ఆరోపణలను ఇసి తీవ్రంగా ఖండించింది. "రాహుల్ గాంధీ తన విశ్లేషణ, ఈసీపై చేసిన ఆరోపణలను నిజమని నమ్మితే, ప్రమాణ పత్రంపై సంతకం చేయడానికి ఎలాంటి అభ్యంతరం ఉండకూడదు. ఒకవేళ ఆయన సంతకం చేయకపోతే, ఆయన తన విశ్లేషణను నమ్మడం లేదని స్పష్టమవుతుంది. ఆ పక్షంలో ఆయన దేశానికి క్షమాపణ చెప్పాలి. ఆయన ముందు ఈ రెండే మార్గాలున్నాయి" అని ఇసి వర్గాలు స్పష్టం చేశాయి. ఈ వ్యవహారంపై బీజేపీ కూడా స్పందించింది. రాహుల్ గాంధీ తన ఆరోపణలకు సంబంధించిన అసత్యాల జాబితాను ఎందుకు సమర్పించడం లేదని బీజేపీ మీడియా సెల్ చీఫ్ అమిత్‌మాలవీయ ప్రశ్నించారు. ఆయన ఆధారాలు సమర్పించడంలో విఫలమైతే, ఇదంతా కేవలం రాజకీయ నాటకమని స్పష్టమవుతుంది. ప్రజల మనసుల్లో సందేహాలు రేకెత్తించి, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే రాజ్యాంగబద్ధ సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడానికే ఆయన ప్రయత్నిస్తున్నారని మాలవీయ విమర్శించారు.

# మరో రెండు రోజులు వర్షాలు

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలు చోట్ల సాధారణ వర్షాలు కురిశాయి.కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు పడ్డాయి.ఒక్కటి,రెండు చోట్ల కుంభవృష్టి పడింది.ఉత్తరప్రదేశ్‌లో వేడి, ఉక్కపోతతో ఇబ్బందిపడుతున్న ప్రజలకు వాతావరణశాఖ శుభవార్తతెలిపింది. వాతావరణ శాఖ మూడు దస్సుగానే రాయలసీమ, ఉత్తర తమిళనాడు మీదుగా ద్రోణి విస్తరించి ఉందని, దీని ప్రభావంతో శుక్రవా రం రాయలసీమలో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శనివారం తరువాత రాష్ట్రవ్యాప్తంగా తగ్గుముఖం వానలు కురిసే అవకాశం ఉంటుందని అంచనా వేసింది. ఏపీ లో నైరుతి రుతుపవనాలు చురుగ్గా మారుతుండటంతో ఇప్పటికే పలు ప్రాంతాల్లో వానలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండగా.. మరో రెండు వారాల్లో ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశం తరువాత ఆశించిన వర్షపాతం నమోదు కాలేదు. జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటివరకు సగటున 288.8 మి.మీ వర్షం కురవాల్సి ఉండగా.. 215.6 మి.మీ వర్షం కురిసింది. ఈ నెలలో అధిక వర్షాలు కురిసేందుకు అవకాశం ఉంది. అయితే గతంలో మాదిరి ఏకధాటిగా వర్షాలు పడే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఐఎండీ మాజీ డైరెక్టర్ జనరల్ కె.జె.రమేశ్ వెల్లడించారు. సెప్టెంబర్ నెల నాటికి సాధారణ కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని ఆయన అంచనా వేశారు. నేడు, రేపు.. మంగళవారం, బుధవారాల్లో కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది. శుక్రవారం మన్యం, అల్లూరి, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పిడుగుపాటు పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. కాగా గురువారం నెల్లూరు జిల్లాలోని వింజమూరులో అత్యధికంగా 73.5 మి.మీ వర్షపాతం నమోదైంది.

## మహిళల అభ్యున్నతికి పెద్దపీట:మంత్రి నారాయణ

**నెల్లూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త-ప్రైజం:** మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఇందులో భాగంగా మైపాడు గేట్ స్మార్ట్ సిటీలో ఏర్పాటు చేస్తున్న కంటైనర్లను మంత్రి నారాయణ పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తమ అధికారంలోకి వచ్చినప్పటినుంచి, లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసిన మంత్రికి మెప్మా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. నెల్లూరు సిటీలో 1000 మంది మెప్మా మహిళలకు షాపులు కేటాయించాలన్నది తమ లక్ష్యమని అందులో భాగంగానే తొలి విడతలో 240 షాపులు ఏర్పాటు చేస్తామన్నారు. 120 షాపులను ఈ నెలలోనే ప్రారంభిస్తామని, ఒక్కో షాపు ఏర్పాటుకు నాలుగు లక్షలు ఖర్చు అవుతోందన్నారు. మెప్మా కార్పొరేషన్ నుంచి రెండు లక్షలు సబ్సిడీ వస్తుందని, రెండు లక్షలు బ్యాంకు రుణం ఇప్పిస్తున్నారు. షాపులు తీసుకున్న మహిళలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు సొంత నిధి నుండి ఇస్తున్నారు. బ్యాంకులోను లక్షరూపాయలే ఉంటుందన్నారు. చెన్నై బర్మాబజార్‌లో వ్యాపారం లను పరిశీలించేందుకు మెప్మా మహిళలను పంపించామన్నారు. ఈ విధ్యలో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. వెయ్యి మందికి నా కుటుంబం నుంచి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నానన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను తూచా తప్పక అమలు చేస్తామని ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నామన్నారు. మంచి చేస్తుంటే వైఎస్సార్‌సీపీ ఓర్వలేకుందని, పని లేక కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నారన్నారు. నేను మంత్రి కాదని చెప్ప గలను మంత్రి నారాయణ తెలిపారు. ఎవరెన్ని చేసినా అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతాం అన్నారు.కార్యక్రమంలో కమిషనర్ నందన్‌తో పాటు టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, లెక్కల వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, శేషమ్మ,రత్నమ్మ, టీడీపీ ముఖ్యనేతలు, తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో నేడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం
### హాజరు కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విజయవాడ ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే గిరిజన ప్రాంతాల్లో నూతన అధ్యాయం ఆరంభమైంది. ఏజెన్సీ జిల్లాల్లోని ఆదివాసీ జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరులో జరగనున్న కార్యక్రమానికి హాజరు కానున్నారు.

# గాడిన పడిన సంక్షేమం

>>మెరుగ్గా ఉండాలి. ఆయా శాఖల పనితీరు మీద ప్రజల్లో సంతృప్తి స్థాయి కూడా పెరగాలి. ప్రస్తుతం అన్న క్యాంటీన్లు, పెన్షన్ల పంపిణీ వంటి వాటిల్లో సంతృప్తి స్థాయి 90 శాతం దాటింది. స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, పంచాయతీ రాజ్, ఎక్సైజ్, గనులు వంటి శాఖల్లో కూడా సంతృప్త స్థాయి కూడా 90శాతం వచ్చేలా అధికారులు పని చేయాలని చంద్రబాబు ఆదేశించారు.ఆదాయార్జన శాఖలను లీడ్ చేస్తున్న అధికారులు వినూత్నంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ శాఖలకు చెందిన అధికారులు చక్కటి నాయకత్వం అందిస్తే ఆయా శాఖల పని తీరు మరింత మెరుగ్గా ఉంటుంది. నాయకులుగా ఆలోచించి..పని చేస్తే..ఎలాంటి సమస్యకు అయినా పరిష్కారం లభిస్తుంది. రాష్ట్రానికి అభివృద్ధి ఎంత ముఖ్యమో.. సంక్షేమమూ అంతే ముఖ్యం. రెండు సమపాళ్లల్లో ఉండాల్సిందే. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని.. రాష్ట్రాన్ని మరింత ప్రగతి బాటన పయనించే విధంగా పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధనే లక్ష్యంగా కుటుంబాన్ని ఒక యూనిట్‌గా చేసుకుని పథకాలను రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆర్థిక, ప్రణాళిక, ఇతర కీలక శాఖల అధికారులతో ఆయన అభివృద్ధి, జిఎస్ డిపి వంటి అంశాలపై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ప్రణాళికలు సిద్ధంచేసే సమయంలో నాణ్యమైన ప్రజల జీవన ప్రమాణాల సాధనను లక్ష్యంగా తీసుకోవాలన్నారు. కేంద్రంలో నీతి అయోగ్ తరహాలోనే రాష్ట్రంలోనూ ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. రాష్ట్రంలో తలసరి ఆదాయం పెంచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని, ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 3,47,871 రూపాయల తలసరి సాధించేలా చూడాలని నిర్దేశించారు. అలాగే 2029 నాటికి 5.42 లక్షల రూపాయల తలసరి సాధించాలని సూచించారు. అలాగే ప్రజలు, సమాజం. కుటుంబాలు, వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలను, పథకాలను అమలు చేయాలన్నారు. పర్యావరణంపైనా అధికారులు దృష్టి సారించాలని చెప్పారు. ఒక పరిశ్రమలోని వ్యర్థాలను ఇంకో పరిశ్రమకు ముడి సరుకులా ఉపయోగపడేలా సర్క్యులర్ ఎకానమీని అమలు చేయాలని, సహజ వనరులను సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. వస్తువుల విలువ పెంపుపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. తద్వారా రాష్ట్ర జీఎస్టిడిపి కూడా పెరుగుతుందన్నారు. గనులు, వ్యవసాయం జివిఏకు కీలకమని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉద్యానవన పంటల ద్వారా 1,26,098 కోట్ల వరకు జీవిఏ వచ్చిందని, ఆక్వా, అనుబంధ పరిశ్రమల ద్వారా 1.12 లక్షల కోట్ల జివిఏ నమోదైనట్లు ప్రణాళిక శాఖ అధికారులు వెల్లడించారు.

**రాష్ట్రంలో రైతులకు అవసరం మేరకు యూరియా.డిఏపీ ఎరువుల నిల్వలు:** రాష్ట్రంలో ప్రస్తుతం రైతుల అవసరం మేరకు తగిన యూరియా, డిఏపి ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులతో ఆగస్టు మాసానికి 1.65లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందన్నారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో 2.04లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. డిఏపి 70 వేల మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా ప్రస్తుతం 88,248 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని వివరించారు. అగ్రిగ్రేడ్ యూరియాను పారిశ్రామిక అవసరాలకు, పశు, కోళ్ల పరిశ్రమల యూనిట్లు, ఆక్వా రైతుల దానా కోసం వినియోగించేందుకు దారి మళ్లించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను,అధికారులను ఆదేశించామన్నారు. జిల్లా స్థాయిలో వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులతో వెంటనే కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ, పిఎంకిసాన్‌లలో ఎన్‌పిసిఐ ఇన్‌యాక్టివ్, ఇకెవైసి మ్యాపింగ్ కానీ రైతుల ఖాతాలను వేగవంతంగా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని చెప్పారు. అర్హులైన రైతులందరికీ నిధులు జమయ్యేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పట్టణాల్లో ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లకు చెక్

>>హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడానికికాదని ఘాటుగా వ్యాఖ్యానించింది. వాటి వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వెల్లడించింది. ఇందుకోసం భాగస్వామ్య పక్షాల(ఏజెన్సీ)తో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ అధికారులు సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. అనుమతులు తీసుకోకుండా ఏర్పాటు చేస్తున్న హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలపై హైకోర్టు ఇటీవల అభ్యంతరం తెలిపింది. ఇలా అక్రమంగా ఏర్పాటు చేస్తున్నవాటిపై తీసుకున్న చర్యల గురించి తెలియజేయాలని ఆదేశించింది. దీంతో పురపాలకశాఖ అధికారుల్లో చలనం వచ్చింది. జీఎస్‌టీ చట్టం అమలులోకి వచ్చాక హోర్డింగ్‌లపై ప్రకటనల పన్ను వసూళ్లు నిలిచిపోయాయి. జీఎస్‌టీ చెల్లించాక మళ్లీ స్థానిక సంస్థలు పన్ను వసూలు చేయడంపై హోర్డింగ్‌లు పెట్టే పలు ఏజెన్సీలు కోర్టుకు వెళ్లాయి. అప్పటి నుంచి పురపాలక, నగరపాలక సంస్థలు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నాయి. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం తదితర నగరాల్లో మాత్రం ఏటా రూ.150 కోట్ల నుంచి రూ.200కోట్ల వరకు పన్నులు వసూలు చేస్తున్నారు. ఇటీవల కొత్తగా అనేక ఏజెన్సీలు పుట్టుకొచ్చాయి. లైసెన్సులు తీసుకోకుండానే హోర్డింగ్‌లు విచ్చలవిడిగా పెడుతున్నాయి. కొందరికి రాజకీయ అండ ఉండటంతో వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అధికారులు వారి జోలికి వెళ్లలేదు.

# డిసెంబరుకు టిడ్కో గృహాలు

>> ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల కోట్లు అప్పులు ఉన్నప్పటికి సంక్షేమ పథకాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గత 30, 40 సంవత్సరాలుగా భగత్ సింగ్ కాలనీలో ప్రజలు ఎటువంటి పట్టాలు లేకుండా జీవిస్తున్నారని అన్నారు. మొత్తం 1400 పట్టాలకు గాను సుమారుగా 650 పట్టాలను అందజేయనున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన దృవపత్రాలపై బ్యాంకు రుణాలు రాక చాలా మంది ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. అంతే కాకుండా చాలా మందికి బ్యాంకు లోన్ తీసుకున్నట్లుగా గుర్తించారని వారందరికి సంబంధించి 144 కోట్ల రూపాయలను జమ చేసినట్లు ఆయన తెలిపారు. మిగిలిన పట్టాలను త్వరలో అందిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికి పింఛన్లను 3000 రూపాయల నుండి 4 వేలకు పెంచడం జరిగిందని అదే విధంగా అంగవైకల్యం కలిగిన వారికి రూ.6వేలు, శాశ్వత చికిత్స పొందుతున్న వారికి రూ.15వేలు అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం కింద 67లక్షల మందికి పది వేల కోట్ల రూపాయలు ఒకే సారి జమ చేయడం జరిగిందన్నారు. ఆగష్టు 15 తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామన్నారు. మేనిఫెస్టోలో తెలిపిన విధంగా మెగా డీఎస్సీ నిర్వహించామని అర్హత పొందిన వారికి త్వరలో ఉద్యోగ పత్రాలను అందించనున్నామని ఆయన తెలిపారు. ప్రతి మహిళకుటుంబసభ్యులతో కలిసి సంతోషంగా జీవించే విధంగా టిడ్కో గృహాలను మంజూరు చేయనున్నామన్నారు. 430 చదరపు అడుగులు ఆ 365 చదరపు అడుగుల గృహాలను డిసెంబర్ నాటికి చేయడం జరుగుతుందన్నారు. భగత్ సింగ్ కాలనీ వద్ద పలు ప్రాంతాలను సందర్శించి అవసరమైన చర్యలు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్, కమీషనర్ నందన్, రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, 53,54 డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జీ జహీర్, నెల్లూరు నగర కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు జమీర్, 54వ డివిజన్ అధ్యక్షులు షాహిద్, యూనిట్ ఇన్‌ఛార్జీ ఖాదర్ భాషా, యువత అధ్యక్షులు ముస్తాక్, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భర్తల పేరుతో చెట్లకు రాఖీలు

>> సోదరులను కాకుండా తమ భర్తలను రక్షకులుగా భావిస్తారు. మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలోని గ్రామాల్లో గోండ్ తెగకు చెందిన మహిళలు ఇప్పటికీ తమ సోదరులకు కాకుండా తమ భర్తలను మాత్రమే తమ సంరక్షకులుగా భావించి పొలాలను పూజించి చెట్లకు, ఇతరత్రా తమ భర్తలు సంరక్షించేవాటికి రాఖీలు కడతారు. ఎందుకంటే తమ భర్తలే తమ సంరక్షకులుగా భావిస్తారు. తమను రక్షించే వ్యక్తికే రాఖీ కట్టాలని వారు విశ్వసిస్తారు. ఈ గోండు మహిళలు తమ భర్తలే తమకు జీవితాంతం తోడుగా ఉంటారని అందుకే సోదరులకు బదులు వారు పొలాలకువెళ్లి వాటిని పూజించిన తర్వాత పంటలకు రాఖీలు కడతారు. మహిళలు తమ జీవనోపాధికి మార్గంగా ఉన్న చెట్లు మొక్కలకు కూడా రాఖీలు కడతారు. గిరిజనుల్లోని గోండు తెగ సాధారణంగా అడవులపైనే ఆధారపడి ఉంటారు. రక్షాబంధన్ సందర్భంగా వారి పండగ మొత్తం పొలాల్లో పంటలు, అడవుల్లోని చెట్లతో జరుపుకుంటారు. ఇక్కడి మహిళలు పొలాలకువెళ్లి పూజలుచేసాక పంటలకు రాఖీలు కడతారు. వీరి రాఖీలు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. మణికట్టుపై కట్టుకోడానికి అనేక రంగుల రాఖీలు వస్తాయి. మరోరాఖీని దేవ్‌రాఖీ అంటారు పసుపుదారంలో దూదిని ఉంచి రాఖీని తయారుచేస్తారు. ఈ రాఖీలను పూజించి వాటిని పొలాలు, పశువుల దొడ్లు, అడవుల్లో దేవుళ్లకు కడుతుంటారు. దేశంలోని అతిపెద్ద గిరిజన తెగల్లో గోండ్ తెగ ఒకటి. సుమారు 1.3 కోట్లు జనాభా ఉంది. భారత్‌లోని దక్కన్ ద్వీపకల్పంలో ఎక్కువ ఉంటారు.మధ్యప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌ఘర్, ఒడిశా, జార్ఖండ్‌లలో వీరంతా విస్తరించారు.

# 'సురక్షితం'లో ఇండియా.. 67

>> జాబితాలో చోటు దక్కకపోవడం గమనార్హం. ఇక ప్రపంచంలోని అత్యంత సురక్షితమైన దేశాల జాబితాలో భారత్ 67వ స్థానంలో నిలిచింది. ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ 55.8 స్కోర్‌ను సాధించింది. దేశంలో టాప్10నగరాలు వరుసగా మంగళూరు టాప్‌వన్ ప్రపంచ స్థాయిలో 49 ర్యాంక్ వచ్చింది. వడోదర రెండో ర్యాంకులోను, అహ్మదా బాద్, సూరత్, జైపూర్, నవీముంబయి, తిరువనంతపురం, చెన్నై, పూణె, చండీ గఢ్‌నగరాలు వరుసగా పదిర్యాంకులు సాధించుకున్నాయి. అయితే ఈజాబితాలో హైదరాబాద్ నగరానికి స్థానం లేకపోవడాన్నిచూస్తే మనభాగ్యనగరం సురక్షితనగరం కాదన్నట్లుగా సంకేతాలు పంపిస్తోంది.



శుక్రవారం సితామర్హిలో ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్న బీహార్ సిఎం నితీష్‌కుమార్, కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# ముగ్గురు కెజిహెచ్ వైద్యుల అరెస్ట్

>> పనిచేశారు. ఈ వైద్యులు కేజీహెచ్లో విధులు నిర్వహిస్తూనేఖిసృష్టిఖి ఫెర్టిలిటీ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేవారనిఆరోపణలు ఉన్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్‌వాణి ఈ అరెస్టులపై తనకు వివరాలు తెలియవనితెలిపారు. డాక్టర్ వాసుపల్లి రవి కుమార్ గత మూడురోజులుగా సెలవులో ఉన్నట్లు సమాచారం.ఇక మరో వైపు, ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతతోసంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు వైద్యులు డాక్టర్ రమ్య,డాక్టర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతోఇప్పటివరకు ఈ కేసులో అరెస్టైన వారి సంఖ్య 28కి చేరింది.దర్యాప్తులో బయటపడ్డ వివరాల ప్రకారం, సరోగసి పేరుతోడాక్టర్ నమ్రత ఇప్పటి వరకు సుమారు 50 మంది బాధితువద్ద నుంచి రూ.20 కోట్లకు పైగా వసూలు చేశారు. మరోకీలక నిందితురాలు సంతోషి ఏజెంట్ల ద్వారా 18 మందిశిశువులను సేకరించినట్లు తేలింది.ముఖ్యంగా గిరిజన మహిళలను ప్రలోభపెట్టి వారి నుంచిశిశువులను రూ.5 లక్షలకు కొనుగోలు చేసి, తక్లయింట్లకు ఒక్కో శిశువును రూ.50 లక్షలకువిక్రయించినట్లు వెల్లడైంది. మొత్తం 80 మంది పిల్లలనుఅమ్మిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలోపోలీసులు డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేశారు.తల్లులను గుర్తించి శిశువులను తిరిగి వారికిఅప్పగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. విశాఖలో శిశువుల అక్రమ రవాణా: విశాఖ కేంద్రంగా జరిగిన ఈ స్కాంలో ఇప్పటి వరకూఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా,హైదరాబాద్ పోలీసులు విచారణలో భాగంగావిశాఖలో ముగ్గురు మధ్యవర్తులు అయిన విజయ్,సరోజ, రత్నాను అరెస్టు చేశారు.ఈ మధ్యవర్తులు శిశువులకొనుగోలు, అమ్మకాల్లో కీలకంగా వ్యవహరించినట్లు ఆధారాలు లభించాయని సమాచారం.సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వ్యవహారంలో నవజాత శిశువులను పేద కుటుంబాల నుంచి తీసుకొని దరఖాస్తు చేసుకున్న జంటలకు పెద్ద మొత్తాలకు విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. ఇది పూర్తిగా వ్యాపార ధోరణితో నడిచిన శిశువుల అక్రమ ముఠాగా భావిస్తున్నారు.

# జిఎస్టీ జ్యుడీషియల్ సభ్యునిగా వేమిరెడ్డి

>> మాట్లాడుతూ సమర్ధవంతమైన జిఎస్టీ అప్పిలేట్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా వివాదాల పరిష్కారానికి పట్టే సమయం తగ్గి, పరోక్ష పన్నుల వ్యవస్థపై నమ్మకం పెరుగుతుందన్నారు.

# రూ.44వేల కోట్లతో జాతీయ రహదార్లు

>> (జీవీఎంసీ),సిఐఐ ఐజీబీసీల మధ్య అవగాహనా ఒప్పందం.గ్రీన్ ఆంధ్ర సమిట్-2025 వేదికపై రాష్ట్రంలో నిర్మాణంలోఉన్న 116 కొత్తప్రాజెక్టుల నమోదుకు అవకాశం.దీంతో ఐజీబీసీలో రిజిష్టర్ ప్రాజెక్టుల సంఖ్య 500కు చేరిక. 612 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో హరిత భవనాల నిర్మాణం.

# 'స్థానిక' ఉప ఎన్నికలకు భద్రతా చర్యలు చేపట్టండి

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల ఉప ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతిభద్రతల రక్షణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఇసి) హైకోర్టు ఆదేశించింది. ఉప ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు పోలీసు భద్రత కల్పించడంతో పాటు, సిసిటివిలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను నెట్ క్యాస్టింగ్ చేసేలా రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఉత్తర్వులు ఇవ్వాలంటూ వైసిపి ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి పిటిషన్ వేశారు. ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు స్వతంత్ర పరిశీలకులను నిమించాలని కోరారు. ఈ మేరకు ఎస్ఇసికి వినతిపత్రాలు కూడా సమర్పించామని లాయర్ వడ్లమూడి కిరణ్ కుమార్ గురువారం కోర్టుకు తెలిపారు. దీనికి ఎస్ఇసి న్యాయవాది స్పందిస్తూ పిటిషనర్ వినతిపత్రాన్ని డిజిపికి పంపినట్లు చెప్పారు. ఎన్నికల పర్యవేక్షకులుగా జేసీలు ఉన్నారని తెలిపారు. వాదనలు విన్న జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఎన్నికల ప్రక్రియ మొదలైన తర్వాత కోర్టుల జోక్యం చేసుకునే అవకాశాలు తక్కువగా ఉంటాయని చెప్పారు. శాంతిభద్రతలకు ఇబ్బంది లేకుండా ఎస్ఇసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## భారత్‌కు రండి

>> యుద్ధం నేపథ్యంలో తాజా పరిణామాలను ప్రధాని మోడీకి ఈ సందర్భంగా పుతిన్ వివరించారు. ఇరుదేశాల మధ్య నెలకొన్న ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పుతిన్‌కు ప్రధాని మోడీ సూచించారు. అలాగే ఈ ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ట్రంప్ పాలనపగ్గాలు చేపట్టిన ప్పటినుంచి భారత్‌పై నిప్పులు చెరుగుతూనే ఉన్నారు. పాక్‌పై యుద్ధాన్ని తానే నివారించానని 30 సార్లు చెప్పినా భారత్ సమర్థించక పోవడం, ట్రంప్‌నకు నోబెల్ శాంతిపురస్కారం ఇవ్వాలన్న ప్రతిపాదనలు ఎండార్స్ చేయక పోవడం వంటి వాటితోపాటు రష్యా ముడి చమురు కొనుగోళ్లవల్లనే ఉక్రెయిన్ యుద్ధానికి పరోక్షంగా సాయం చేస్తున్నదంటూ ట్రంప్ అనుచిత వ్యాఖ్యలుచేస్తున్న సంగతితెలిసిందే. ఈక్రమంలోనే ఇక భారత్‌తో వాణిజ్య చర్చలుండవని కూడా ట్రంప్ స్పష్టంచేసారు. ఈతరుణంలో ప్రధాని మోడీ పుతిన్‌కు ఫోన్‌చేసి భారత్‌పర్యటనకు రావాలని ఆహ్వానించడం సంచలన అంశంగా మారింది.

## మీరు చైనా రండి

>> షాంఘై సహకారసంస్థ (ఎస్సీవో) సదస్సుకు రావాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రధాని నరేంద్రమోడీకి ఆహ్వానం పలికారు. 2020లో గల్వాన్‌లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణలు తర్వాతప్రధానిమోడీ ఇపుడు తొలి సారిగా చైనాలో పర్యటిస్తున్నారు. ఈనెల 31, సెప్టెంబరు ఒకటితేదీల్లో తియాంజిన్‌లో ఎస్సీఓ సదస్సు జరగనున్నదని ఆ సదస్సుకు రావాలని చైనా విదేశాంగప్రతినిధి గువోజియాకున్ బీజింగ్‌లో ధృవీకరించారు. గల్వాన్ సంఘర్షణల తర్వాత ఇరుదేశాలమధ్య ద్వైపాక్షిక బంధం దెబ్బతిన్న సంగతి తెలిసిందే. సుమారు నాలుగేళ్లపాటు సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. వాస్తవాధీనరేఖ వెంబడిగస్తీ పరంగా కూడా ఇరుదేశాలుమధ్య ఒక అంగీకారం కుదరడంతోప్రతిష్టంభన వీడింది. ఈక్రమంలోనే 2019 తర్వాత మోడీ తొలిసారి చైనా పర్యటనకు వెళుతుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. విదేశాంగ మంత్రి జైశంకర్, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్; జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవ్ ఇటీవలేచైనాలోపర్యటించారు. ఉగ్రవాదంపై ద్వంద్వవైఖరి వీడాలని, లష్కరే తోయిబా, జైషేమహ్మద్ వంటిసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అజిత్‌దోవల్ ఎస్సీఓ భద్రతా సలహాదారుల సమావేశంలో స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## వారం - వర్జ్యం

9-08-2025, శనివారం (రక్షాబంధన్)
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
○ పౌర్ణమి మ.1.21
శ్రవణ మ.2.20
వర్జ్యం : సా.6.15-7.49
దు.తె.5.51-7.30
శుభసమయం:ఉ.7.45-8.25, సా.6.30-7.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** జీవితభాగస్వామితో విభేదాలు రాకుండా సామరస్యంగా ఉండేటట్లు మెలగడం చెప్పదగిన సూచన.

**వృషభం:** కొత్త పెట్టుబడులను వాయిదా వేయడం మంచిది. పాతబాకీలు వసూలవుతాయి.

**మిథునం:** వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** వివాదాలకు దూరంగా ఉండండి. మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:** ఆర్థికపరమైన లావాదేవీలలో మధ్యవర్తి వ్యవహారాలు లాభించవు.

**కన్య :** సన్నిహితులకు మీవంతు సహాయాన్ని అందిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**తుల :** దూరప్రాంతాలనుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. ఆర్థికప్రగతిని సాధిస్తారు.

**వృశ్చికం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. వస్తు లాభం పొందుతారు.

**ధనుస్సు:** భూములు, ఇళ్లకు సంబంధించిన అగ్రిమెంట్లు చేసు కుంటారు, సోదరులనుండి శుభవార్తలు.

**మకరం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**కుంభం:** బాధ్యతలు సమర్ధవంతంగా నెరవేర్చి పలువురి ప్రశంసలు పొందుతారు.

**మీనం :** ఆస్తి వివాదాలు తీరి లాభం పొందుతారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

3RD ONG_09-08Pg3exHMNWJQE.qxd 8/9/2025 1:02 AM Page 1



# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



బ్రహ్మగుడి ఆవరణలో నిర్వహిస్తున్న సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తున్న మహిళా భక్తులు, హాజరైన ఇఓ

**పూజలతో పునీతం వెల్లి విరిసిన భక్తి భావం**

**శ్రీకాళహస్తి,ఆగస్టు 8 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రం దక్షిణ కైలాసం.భక్తి భావంతో పునీతం. శ్రావణ మాసం మహిళలకు ప్రత్యేకం. నెల నెలా ఓ ఉత్సవాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించటం ఆనవాయితి. శ్రావణ మాసం వరలక్ష్మీ వ్రతాన్నిగతంలో ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించటం ఆనవాయితి.అయితే ఇక్కడ జీర్ణోద్ధారణ జరుగుతున్న దృష్ట్యా వేదికను మార్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని బ్రహ్మగుడి వద్ద వేదికను చక్కగా ఏర్పాట్లు చేసారు. ప్రత్యేక షెడ్డులు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు ,దీపావళి నోముల్ని ఆలయంలో నిర్వహించటం ప్రత్యేక ఏర్పాట్లు చేయటం ఆనవాయితిగా వస్తుంది. ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతాన్ని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి, డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి పర్యవేక్షణలో చక్కటి ఏర్పాట్లు చేపట్టారు. శ్రీకాళహస్తీశ్వరాయం శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతపూజలు నిర్వహించారు.శ్రీకాళహస్తీశ్వరాలయం తమ అనుబంధ ఆలయమైన బ్రహ్మగుడి వద్ద సంప్రదాయబద్దంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహిళలు విశేష సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు.మహిళా భక్త జనులతో నిర్వహించటం వేలాది మంది మహిళలు నోములు నోచుకున్నారు. సుమారు 5వేల మంది నోములు నోచుకున్నారు. వర్షం వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసారు. కానీ సూర్యభగవానుడు తమ ప్రతాపం చూపాడు. పట్టణ నలుమూలల నుంచే కాకుండా చుట్టు పక్కల గ్రామాల నుంచి కూడా మహిళా భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. గతం కన్నా ఈ ఏడాది మహిళ సంఖ్య బాగా పెరిగింది. శ్రావణ మాసం మహిళలు నియమనిష్టలతో నిర్వహించే వ్రతం 'వరలక్ష్మీ వ్రతం' ఇందుకు ప్రతి ఏడాది శ్రీకాళహస్తీశ్వరాయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయటం ఆనవాయితి. ఇక్కడి కార్యక్రమాల్ని డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, అనుబంధ ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్యల పర్యవేణలో టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు, చిన్న ఆలయాల ఇన్‌చార్జిలు నిర్వహించారు. అధికారుల పర్యవేక్షణలో జరిగే కార్యక్రమాలు కాబట్టి మహిళలకు సంబంధించి ఎలాంటి విమర్శలు, ఆరోపణలు లేకుండా ఏర్పాట్లును చేపట్టారు. మహిళల సెంటిమెంటుకు సంబంధించి వ్రతం కాబట్టి రెండు రోజులుగా ఇఒ బాపిరెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. ఆలయానికి సమీపంలోని ఓం కార మఠం . నుంచి ఆలయం వరకు మామిడి తోరణాలు పూల తోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేశారు.

## మహిళలకు వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు

### - సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి సంవత్సరం, శ్రావణ మాసంలో వరమహాలక్ష్మి పండుగను జరుపుకుంటారు. ఈ రోజున మహిళలు ఉపవాసం ఉంటూ దీర్ఘకాలం సుమంగళిగా ఉండాలని వరలక్ష్మీ వ్రతం చేస్తారు. సిరుల తల్లి లక్ష్మీదేవిని భక్తితో పూజించడం వల్ల అష్టైశ్వర్యాలు లభిస్తాయని వారి నమ్మకం. ఈ పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగింటి ఆడపడుచులందరికీ వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు తెలిపారు. ఆ మహాలక్ష్మి మీ ఇంటిల్లిపాదికీ అష్టైశ్వర్యాలు, ఆరోగ్య, ఆనందాలను అనుగ్రహించాలని కోరుకుంటున్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలను ఆయన తెలిపారు.మహిళలకు ఈ నెలల్లోనే "స్త్రీశక్తి" ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు**

ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మహిళలకు శ్రీవరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు తెలిపారు. లోకేశ్ ఎక్స్ లో స్పందిస్తూ.. వరలక్ష్మీ వ్రతం మహిళలకు ఎంతో ప్రత్యేకమైనదన్నారు. వరలక్ష్మీ దేవి అనుగ్రహం అందరికీ అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు కలుగ చేయాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరికీ కలగాలని కోరుకుంటూ శ్రావణ శుక్రవారం, వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వరలక్ష్మీ వ్రతం పూజలు ఘనంగా జరుగుతున్నాయి. మహిళలు ఉదయానే లేచి భక్తిశ్రద్ధలతో పూజలు ప్రారంభించారు. వరలక్ష్మి వ్రతం అనేది హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన పండుగ. వరలక్ష్మీ దేవి విష్ణుమూర్తి భార్య, లక్ష్మిఅవతారంగా భావిస్తారు. ఈ రోజున స్త్రీలు ఉపవాసం ఉండి, వరలక్ష్మీ దేవిని భక్తితో పూజిస్తారు. తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం, సుఖం కోసం దీవెనలు కోరుకుంటారు.

# తిరుమల సమాచారం


## స్వర్ణరథంపై సిరులతల్లి - అశ్వాలుగా రథంలాగిన మహిళా భక్తులు



**తిరుపతి ,ఆగస్ట్ 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణమాసం వరలక్ష్మివ్రతం పర్వదినాన తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం సిరులతల్లి స్వర్ణరథం అధిరోహించి ఊరేగారు. బంగారురథంపై పద్మావతిదేవి భక్తులను కటాక్షించారు. ఆలయం ముందు వేద మంత్రోచ్ఛరణల నడుమ అమ్మవారిని బంగారు రథంపై అధిరోహింపజేశారు. అర్చకులు కర్పూరహారతులిచ్చి ఆలయమాఢవీధుల్లో ప్రదక్షిణగా బయలుదేరింది. పద్మావతిదేవి పాహిమాం అంటూ నామస్మరణలతో మహిళా భక్తులు స్వయంగా ఈ రథాన్నిలాగి భక్తిపారవశ్యంతో పునీతులయ్యారు. భక్తులు తిరుమాఢవీధులలో అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, ఆలయ సూపరింటెండెంట్ వాణి,మహిళ భక్తులు పాల్గొన్నారు. ఉరుములుమెరుపులతో భారీ వర్షం కురవగా వరుణదేవుడు పద్మావతిదేవిని సేవించినట్లు భక్తులు వానలోనే స్వర్ణరథాన్ని లాగారు.

## నేడు మాదిరి గరుడసేవ

### - శ్రావణపౌర్ణమి రోజు బ్రహ్మోత్సవ తరహాలో నిర్వహణ



**తిరుమల,ఆగస్ట్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఏటా సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజురాత్రి జరిగే గరుడవాహనసేవకు అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంటుంది. ఆరోజు నిర్వహించే గరుడసేవ మాదిరి ప్రయోగాత్మకంగా శ్రావణమాస పౌర్ణమి గరుడసేవ జరిపించడం తిరుమలలో ఆనవాయితీ. శనివారం (నేడు)ఎంతో పవిత్రమైన విశిష్టమైన శ్రావణపౌర్ణమి సందర్భంగా రాత్రి 7గంటలకు మారిది గరుడసేవ నిర్వహిస్తారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామికి సాయంత్రం నిత్యకైంకర్యాలు అనంతరం వాహనమండపం వద్దకు వేంచేపుచేస్తారు. స్వామివారు లక్ష్మీకాసులహారం, పచ్చలహారం, మరిన్ని అమూల్యమైన ఆభరణాలు ధరిస్తారు.

## అందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నాం

**తిరుమల,ఆగస్ట్ 8 ప్రభా తవార్తప్రతినిధి:** తిరు మల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించు కుంటే అందరికీ మంచి జరుగుతుందని ,ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ ప్రవీణ్‌కుమార్, సింగర్ గజల్‌శ్రీనివాస్ ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారం దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## వారాంతం.. వరుస సెలవులు - తిరుమలలో పెరిగిన భక్తులు



**తిరుమల,ఆగస్ట్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం...ఆపై వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో తెలుగురాష్ట్రాల నుండేగాక తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాల నుండి భక్తులు భారీగా తిరుమలకు తరలివస్తున్నారు. శుక్రవారం వరలక్ష్మీవ్రతం, నేడు(రెండవ శనివారం),ఎల్లుండి ఆదివారం కావడంతో వరుసగా వచ్చిన మూడురజులు సెలవులతో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామి దర్శనంకోసం భక్తులు భారీగా తిరుమలకు చేరుకున్నారు. ఎలాంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా ఉన్న భక్తులు సర్వదర్శనం కోసం నారాయణగిరి ఉద్యానవనాల్లోని షెడ్లవరకు బారులుతీరారు. సాయంత్రానికి రద్దీ పెరగడంతో శిలాతోరణం వరకు క్యూలైన్లు వ్యాపించాచి. వైకుంఠం-1,2లో కంపార్టుమెంట్లలో భక్తులు నిండిపోయారు. సాదారణ సర్వ దర్శనానికి భక్తులు 20గంటలు నిరీక్షిస్తున్నారు. తిరుమలలో వున్నభక్తులకు వైకుంఠం, నారాయణ గిరి ఉద్యానవనాల్లో క్యూలైన్లలో, వెలుపల క్యూలైన్లలో భక్తులకు అన్నప్రసాదాలు, టీ,మజ్జిగ, పాలు,తాగునీరు శ్రీవారిసేవకులు నిరంతరాయంగా పంపిణీచేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సత్వర దర్శనం అయ్యేలా అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ఆలయ అధికారులకు సూచనలు చేశారు. సాయంత్రంవరకు 43వేలమంది భక్తులు శ్రీవారిని దర్శనం చేసుకున్నారు.

## రెండోఘాట్‌లో జింకపిల్ల మృతి

**తిరుమల, ఆగస్ట్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నుండి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో శుక్రవారం ఉదయం జింకపిల్ల మృతి చెందింది. అడవిలో కొండపైనుండి జారిపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనను గమనించిన వాహనదారులు అటవీఅధికారులకు సమాచారం అందించారు. అధికారులు ఘటనాస్థలికి చేరుకుని చనిపోయిన జింకపిల్లను పోస్టుమార్టమ్ కోసం ఎస్వీపశువైద్యకళాశాలకు తరలించారు. అనంతరం జూపార్కులో ఖననం చేశారు. కాగా జింకపిల్ల ఆహారం కోసం వెదుకులాడుతూ కొండపైనుండి పడటంతోనే ప్రమాదంలో మృతి చెందిందని వైద్యులుతెలిపారు.

## నేతన్నలకు నూలును రాయితీపై ఇవ్వండి

### - పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ.ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** నేతన్నలకు నూలును సబ్సిడీపై అందించాలని పిసిసి చీఫ్ వై.ఎస్ షర్మిల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత వస్త్రాలపై 5 శాతం జిఎస్‌టి విధించి కేంద్రం వెన్నుపోటు పొడిస్తే, ప్రతి మగ్గానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చామని హామీ ఇచ్చి ఇప్పుడు సగానికి కోత పెట్టి చంద్రబాబు తీరని అన్యాయం చేశారని గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో 1.70 లక్షల మగ్గాలు ఉంటే కేవలం 62 వేల మగ్గాలకు ఉచిత విద్యుత్ ఇచ్చి చేతులు దులుపుకోవడం దుర్మార్గమన్నారు. గత ఎన్నికల్లో చేనేతలకు ఇచ్చిన 25 హామీలను ప్రభుత్వం బుట్టదాఖలు చేసి, చేనేత సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. చేనేతల సంక్షేమానికి 5 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తామని చెప్పిన ప్రధాని మోడి ముష్టి రూ.200 కోట్లు మాత్రమే ఇవ్వడం దారుణమని తెలిపారు. చేనేతలకు సబ్సిడీ కింద బకాయి పడిన రూ. 152 కోట్లు వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రతి చేనేతకు హెల్త్ కార్డు అందించాలని, భీమా సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.

## పట్టణ పేదలకు సేవలను చేరువ చేసేందుకు 'డిజి లక్ష్మి' కియోస్క్ సెంటర్ల ఏర్పాటు

**విజయవాడ.ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** పట్టణ స్వయం సహాయ సంఘాల సభ్యుల్లో డిగ్రీ చదివిన మహిళలకు ఉపాధి కల్పించడంతో పాటు ప్రజలకు డిజిటల్ సేవలు అందించే ఉద్దేశంతో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) "డిజి లక్ష్మి" కార్యక్రమాన్ని రూపొందించింది.ఇందుకు సంబంధించి మెప్మా కీలక సమాచారాన్ని విడుదల చేసింది సీఎస్‌ఈ ఈ గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ తోడ్పాటుతో స్లమ్ లెవల్ సమాఖ్య (ఎస్ఎల్ఎఫ్) పరిధిలో ఒక కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) నెలకొల్పుతారు. వీటిలో మీసేవ కేంద్రాల్లో అందించే అన్ని రకాల ప్రభుత్వ డిజిటల్ సేవలు అందిస్తారు. త్వరలోనే ప్రారంభించనున్న వీటి ద్వారా పౌర సేవలు సులభం కావడంతో పాటు మహిళలకు స్వయం ఉపాధి లభించనుంది."డిజి లక్ష్మి" పేరుతో కియోస్క్ సెంటర్లు అందుబాటులోకి తీసుకుని వస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. వ్యాపార లైసెన్సులు, రేషన్ కార్డు కోసం దరఖాస్తులు, ఇలా ప్రతి పనికీ డిజిటల్ సేవలు అవసరం అవుతున్నాయి. పట్టణ పేదలకు ఈ సేవలను చేరువ చేసేందుకు ప్రభుత్వం "డిజి లక్ష్మి" పేరుతో కియోస్క్ సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. ఒక్కో కేంద్రంలో డిగ్రీ చదివిన మహిళతో పాటు మరో ఇద్దరు అతివలకు ఉపాధి లభించనుంది. మెప్మా పరిధిలో మున్సిపాల్టీల్లో ఉన్న స్వయం సహాయ సంఘాలు ఉన్నాయి. వాటిలో పరిధిలో వేలాది మంది సభ్యులున్నారు. ఆ సభ్యుల పరిధి నుంచి 300 పేద కుటుంబాలకు ఒకటి చొప్పున కియోస్క్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు. పది మున్సిపాల్టీల్లో 874 స్లమ్ లెవల్ సమాఖ్య (ఎస్ఎల్ఎఫ్)లలో కియోస్క్ సెంటర్లు ప్రారంభించనున్నారు. ఈ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన కంప్యూటర్, ప్రింటర్, స్కానర్, ఇతర పరికరాల కోసం బ్యాంకుల నుంచి రూ.2 లక్షల వరకు రుణం అందుతుంది. 874 ఎస్ఎల్ఎఫ్‌లకు గాను ఇప్పటి వరకు 801 మంది డిజి లక్ష్మిలను మాత్రమే ఎంపిక చేశారు.

## నాణ్యత ప్రమాణాలకు హామీగా ఎన్ఎబిఎల్ గుర్తింపు పొందిన వ్యవసాయశాఖ ప్రయోగశాలలు, పరీక్ష కేంద్రాలు: ఢిల్లీ రావు

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ శాఖ నాణ్యత ప్రమాణాలకు హామీగా ఎన్ఏబిఎల్ గుర్తింపు పొందిన రాష్ట్ర వ్యవసాయ ప్రయోగశాలలు/పరీక్ష కేంద్రాలుకు ఎన్ఏబిఎల్ గుర్తింపు లభించింది.రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో నాణ్యత ప్రమాణాలను బలోపేతం చేసేందుకు వ్యవసాయ శాఖ తీసుకుంటున్న చర్యలలో ఇది మరొక కీలకమైన మైలురాయి అని ఢిల్లీ రావు వ్యాఖ్యానించారు. పురుగు మందుల, జీవ సంబంధిత ,సేంద్రీయ, ఎరువుల రసాయనిక విశ్లేషణలకు ఆధునిక సదుపాయాలను కల్పిస్తూన్న నెల్లూరు, బాపట్ల, కర్నూలు లోని ప్రయోగశాలలకు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ సంస్థ గుర్తింపు లభించింది. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖకు గర్వకారణమైన విషయమన్నారు. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఎన్ఏబిఎల్ గుర్తింపు పొందినవిగా గుర్తించబడ్డాయి అని అన్నారు .ఎరువుల నియంత్రణ ప్రయోగశాల బాపట్ల జీవ మరియు సేంద్రీయ ఎరువుల నాణ్యత నియంత్రణ ప్రయోగశాల నెల్లూరు. పురుగుమందుల పరీక్ష కేంద్ర ప్రయోగశాల కర్నూలులను తమ సాంకేతిక నైపుణ్యం,గ్లోబల్ ప్రమాణాలతో నాణ్యత పరీక్షల రంగములో సామర్థం, ప్రమాణాలు నిరూపించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశ్వసనీయతను సంపాదించాయని తెలిపారు. ఎన్ఏబిఎల్ గుర్తింపు ద్వారా వ్యవసాయ వనరుల నాణ్యతపై రైతులకు నమ్మకం మరింత బలపడుతుంది అని, ఉత్పాదకతలో నాణ్యతా ప్రమాణాలను స్థిరపరిచే దిశగా కీలక అడుగు అని తెలిపారు.

## గోవిందుని మహిళా భక్తులకు 'స్త్రీ శక్తి' వర్తించదు!

**ఆర్టీసి ఎండి ద్వారకాతిరుమలరావు**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాఈనెల 15వతేదీ నుండి అమలుచేయనున్న "స్త్రీ శక్తి"పథకం మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం తిరుపతి-తిరుమల,తిరుమల -తిరుపతి మధ్య ఘాట్‌లో తిరిగే ఆర్టీసి సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌బస్సులు, విద్యుత్ ఏసి బస్సుల్లో వర్తించదు. ఈ విషయంపై ఆర్టీసి ఎండి ద్వారకాతిరుమలరావు ఒకరోజు క్రిందట స్పష్టంచేయడంతో తిరుమలకు వచ్చే మహిళ ప్రయాణీకులు ఎప్పటిలాగే టిక్కెట్ కొనుగోలుచేసి ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించడం తప్పనిసరి. ప్రస్తుతం 18కిలోమీటర్ల దూరం వున్న తిరుమలఘాట్‌లో నడిచే ఆర్టీసి బస్సుల్లో బస్సు ఛార్జీ ఒక్కోప్రయాణీకునికి 90రూపాయలు (ఒకవైపుప్రయాణం)వసూలుచేస్తున్నారు. తిరుగుప్రయాణంలోనూ (తిరుపతికి)90 రూపాయలు టిక్కెట్ ధరగా అమల్లో ఉంది. ఎవరైనా భక్తులు రానుపోను (అప్,డౌన్)టిక్కెట్లు కొనుగోలుచేస్తే వీరికి 20 రూపాయలు ఆదా అవుతుంది. 160 రూపాయలతోనే టిక్కెట్ పొందిన భక్తులు తిరుమలకు చేరుకుంటే ఆ భక్తులు 72గంటల్లో (మూడురోజులపాటు )తిరుమల నుండి తిరుపతికి ఏ ఆర్టీసి బస్సుల్లోనైనా ప్రయాణించే సదుపాయం ఉంది. 12సంవత్సరాలు దాటిన పిల్లలకు 50రూపాయలు బస్సుటిక్కెట్ అమలులో ఉంది. రెండువైపులా టిక్కెట్ 100 రూపాయలు .అయితే రానుపోను టిక్కెట్ ఒకేసారి తీసుకుంటే వీరికి 10 రూపాయలు ఆదా అవుతుంది. ఇక విద్యుత్‌తో నడుస్తున్న ఆర్టీసి ఏసి బస్సుల్లో ఒక్కో ప్రయాణీకునికి 110రూపాయలు ఛార్జీ వసూలుచేస్తున్నారు. తెలుగురాష్ట్రాల నుండి తిరుమలకు ప్రతిరోజూ భక్తులు పెద్దసంఖ్యలోనే వస్తున్నారు. ఇలా వస్తున్నవారిలో 30శాతంమంది మహిళ భక్తులు ఉన్నారు. దేశం నలుమూలల నుండి రోజుకు సరాసరి లక్షమందివరకు భక్తులు తిరుమలకు చేరుకుంటుండగా వీరిలో 40వేలమంది నుండి 50వేలమంది వరకు భక్తులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారనేది ఆర్టీసి అధికారుల సమాచారం. తిరుమల బస్సుల్లో బస్సు ఛార్జీలు కూడా అధికమేననేది అనాదిగా భక్తుల నుండి వస్తున్న విమర్శలు. పైగా 2013వ సంవత్సరంలోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, టిటిడి పాలకమండలి ఛైర్మన్ కనుమూరి బాపిరాజు కూడా తిరుమల ఘాట్‌లో భక్తులకు బస్సుఛార్జీలు తగ్గిస్తామని భరోసానిచ్చారు. అయితే ఆయన హామీ నెరవేరేలోపు ప్రభుత్వం మార్పుజరిగింది.2019లో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత బస్సుఛార్జీలు విపరీతంగా పెంచారు. ఈ పెరిగిన ఛార్జీలు తిరుమల ఘాట్‌లో ప్రయాణీకులకు వర్తించింది. ప్రస్తుతం 90రూపాయలు తిరుమలకు బస్సు టిక్కెట్ వసూలుచేస్తున్నారు. తిరుమలకు 450వరకు వివిధ డిపోలకు చెందిన ఆర్టీసి సప్తగిరి ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రతిరోజూ నడుస్తున్నాయి. ఎన్నికల హామీల్లో భాగంగా 15నెలల క్రిందట అప్పటి తెలుగుదేశం పార్టీ మహిళలకు ఉచిత బస్సుప్రయాణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చింది.

ఆ హామీని ఇప్పుడు నెరవేర్చేందుకు ఆగస్ట్ 15 శుభముహూర్తంగా నిర్ణయించారు. రాష్ట్రంలో ఎక్కడ నుండి ఎక్కడికైనా మహిళలు ఆధార్‌కార్డు,

ఓటరుకార్డు,డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంతో చూపి ఉచితంగా ఆర్టీసి నడుపుతున్న పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించేలా చూస్తారు.

## సీమాంధ్ర మీదుగా తిరిగే పలు రైళ్లకు అదనపు బోగీలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 8,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల నుంచి వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైలు సర్వీసులకు ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మచిలీపట్నం-ధర్మవరం-మచిలీపట్నం మధ్య తిరిగే నెంబర్ 17215/16టైర్ బోగీని ఏర్పాటు చేశారు. అలాగే తిరుపతి-హుబ్లీ-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 57401/02ఇంటర్ సిటీ రైలుకు ఈ నెల 13నుంచి తిరుపతి-గుంతకల్లు-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 57403/04పాసింజర్‌కు ఈ నెల 13నుంచి తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 57405/06 పాసింజర్ రైలు సర్వీసులకు ఈ నెల 15నుంచి అదనంగా మరో రెండేసి చొప్పున స్లీపర్ క్లాస్ బోగీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## విజయవాడ రైల్వే స్టేషన్‌లో అదృశ్యమైన చిన్నారి లభ్యం

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ రైల్వేస్టేషన్ వెయిటింగ్ హాల్ వద్ద మూడేళ్ల చిన్నారి అదృశ్యమైంది. గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసినట్లు జీఆర్‌పీ పోలీసులకు తలిదండ్రులు ఫిర్యాదు చేశారు. రైల్వే సీఐ నేతృత్వంలో రెండు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించారు. పాప ఆచూకీని పోలీసులు గుర్తించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. వెయిటింగ్ హాల్ వద్ద నుంచి చిన్నారిని ఇద్దరు దంపతులు తీసుకెళుతున్నట్లు పోలీసులు గుర్తించారు. వారు అక్కడి ఉంచి ఎక్కడికి వెళ్లారనే విషయంపై పలు సీసీ టీవీలను పరిశీలించారు. చిన్నారిని రాజమహేంద్రవరానికి తీసుకెళుతుండగా గుర్తించి మార్గమధ్యలో పట్టుకున్నారు.

మరోవైపు చిన్నారి తల్లిదండ్రుల మధ్య గొడవలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కిడ్నాప్ ఘటనపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డిలకు 41 ఎ నోటీసులు

### మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని కోరిన పోలీసులు

**పులివెందుల,ఆగస్ట్ 8, ప్రభాత వార్త:** వైకాపా నుంచి తెదేపాలో చేరిన మాజీ ఎంపీపీ విశ్వనాథరెడ్డిని ఇటీవల చరవానిలో బెదిరించిన కేసులో వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి పులివెందుల పోలీసులు 41ఏ నోటీసులు జారీ చేశారు. శుక్రవారం పోలీసులు హైదరాబాద్ వెళ్లి ఇద్దరికీ నోటీసులు అందజేశారు. మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య చేసినట్టు కేసులో వీరిద్దరూ నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. పులివెందుల మండల ఉపా ధ్యక్షుడు, ఆర్ తుమ్మల పల్లికి గ్రామానికి చెందిన విశ్వనాథ రెడ్డి ఇటీవల బీటెక్ రవి సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ నేపథ్యంలో భాస్కర్ రెడ్డి , శివశంకర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి పిఏ రాఘవరెడ్డి, తుమ్మలపల్లి గ్రామానికి చెందిన గంగాధర్ రెడ్డి తదితరులు విశ్వనాథ రెడ్డిని చరవాణి ద్వారా తీవ్ర స్థాయిలో బెదిరించినట్లు విశ్వనాథ రెడ్డి ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా ఫోన్ కాల్ డేటా ఆధారాలను కూడా పులివెందుల పోలీసులకు అందజే యడంతో కేసు నమోదు చేశారు. వీరందరిపైనా పోలీసులు ఈనెల 5వ తేదీన కేసు నమోదు చేశారు. అయితే, వివేకా హత్య కేసులో నిందితులుగా ఉన్న భాస్కర్ రెడ్డి, దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి హైదరాబాద్ లో ఉండాలని కండిషన్ బెయిల్ ఉన్నందువల్ల పులివెందుల పోలీసులు అక్కడికి వెళి 41 ఏ నోటీసులు అందజేశారు. రెండు మూడు రోజులలో వివరణ ఇవ్వాలని నోటీస్ లలో పేర్కొన్నారు.

## నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పట్ల ముఖ్యమంత్రికి ధన్యవాదాలు: అన్నవరపు బ్రహ్మయ్య

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్లో హెయిర్ కటింగ్ సెలూన్ నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణులకు నెలకి 150 నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.

## పోలీసు శాఖకు చెందిన 14 మందికి ఐపిఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్ర ప్రదేశ్ పోలీసు శాఖకు చెందిన 14 మందికి ఐపీఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ..కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐపీ ఎస్‌లుగా ఎన్నికైనా అభ్యర్థులు ఒక సంవత్సరం పాటు ప్రొబేషన్‌లో ఉండాలని సూచించింది. యూపీఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన పదోన్నతి కమిటీ పదోన్నతులకు ఆమోదం తెలిపింది. 2010 గ్రూప్1 బ్యాచ్‌కు చెందిన చౌడేశ్వరి, లక్ష్మీనారాయణ, ఈశ్వర్‌రావు, హిమావతి, లావణ్య లక్ష్మి, వెంకటరత్నం, లత మాధురి, సురేష్ బాబు, కరీముల్లా షరీఫ్, సత్తిబాబు, సుప్రజ, కృష్ణ ప్రసన్న, శ్రీనివాస్, కె.శ్రీని వాస్‌లకు కన్ఫర్డ్ ఐపీఎస్‌లుగా పదోన్నతి ఇచ్చింది. దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఇవాళ కమిటీ విడుదల చేసింది. 2010 గ్రూప్1 బ్యాచ్‌కు చెందిన కందుల చౌడేశ్వరి, లక్ష్మీనారాయణ, ఈశ్వర్‌రావు, హిమా వతి, లావణ్య లక్ష్మి, వెంకటరత్నం, లత మాధురి, సురేష్ బాబు, కరీముల్లా షరీఫ్, సత్తి బాబు, సుప్రజ, కృష్ణ ప్రసన్న, శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌లకు కన్ఫర్డ్ ఐపీఎస్‌లుగా పదోన్నతి ఇచ్చింది. దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను కమిటీ విడుదల చేసింది.


**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on X@SCRailwayindia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**No: B/C .576/YTSK/01/2025 Dt: 04-08-2025**
**అడ్వర్‌టైజ్‌మెంట్ ప్రకటన నం. 01/2025 (YTSK)**

PUB/0968

**దక్షిణ మధ్య రైల్వే యొక్క విజయవాడ డివిజన్‌లో రిజర్వ్‌డు మరియు రిజర్వ్‌డు కాని రైల్ టిక్కెట్‌ల జారీ కొరకు యాత్రీ టికెట్ సువిధ కేంద్రం (YTSK) నెలకొల్పటానికి ఉద్దేశించిన ప్రకటన**

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్, విజయవాడ వారు దక్షిణ మధ్య రైల్వే యొక్క విజయవాడ డివిజన్‌లో వివిధ ప్రదేశాల వద్ద ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా రిజర్వ్‌డు మరియు అన్ రిజర్వ్‌డు టిక్కెట్‌ల జారీ నిమిత్తం **యాత్రీ టికెట్ సువిధ కేంద్రం (YTSK)** యొక్క స్థాపన మరియు నిర్వహణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఆసక్తిగల పార్టీలు వారు YTSK నెలకొల్పుకొనే ఉద్దేశం ఉన్న ప్రదేశాన్ని సూచించవలెను.

YTSK యొక్క పథకం క్రింద దరఖాస్తు చేయటానికి అధీకృత రైల్వే అందరు టిక్కెటింగ్ ఏజెంట్లు, రైల్ ట్రావెల్ సర్వీస్ ఏజెంట్లు (RTSAs) రైల్ ట్రావెల్ ఏజెంట్లు (RTAs) మరియు భారతీయ రైల్వేల యొక్క జన సాధారణ టిక్కెట్ బుకింగ్ సేవక్‌లు (JTBS) మరియు ఇండియన్ రైల్వే కేటరింగ్ మరియు టూరిజం కార్పొరేషన్ (IRCTC)చే నియమింపబడిన టిక్కెటింగ్ ఏజెంట్లు కూడా, పని చేసినవారు/ప్రస్తుతం పని చేస్తున్నవారు, కనీసం రెండు (2) సంవత్సరాలు పని చేసినవారు అర్హులు అయి ఉన్నారు.

పథకం యొక్క వివరాలు, దరఖాస్తు ఫారంతోసహా ప్రమాణం, అర్హత, నియమాలు మరియు నిబంధనలు దక్షిణ మధ్య రైల్వే యొక్క అధికారయుత వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inలో ఉంచడమైనది.

"అప్లికేషన్ ఫర్ ఆపరేషన్ ఆఫ్ యాత్రీ టిక్కెట్ సువిధా కేంద్రం" (YTSK) అని కవర్ పైన రాసిన సీల్డ్ కవర్‌లో దరఖాస్తులతోసహా అన్ని నిర్దేశిత మరియు సంబంధిత డాక్యుమెంట్లతో "రిజిస్టర్డ్ పోస్ట్ విత్ Ackowledgement due" ద్వారా పంపవచ్చును. లేదా సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, 1వ అంతస్తు, DRM యొక్క ఆఫీస్ కాంపౌండ్, విజయవాడ డివిజన్, విజయవాడ-520001 వారి కార్యాలయంలో స్వయంగా అందచేయవచ్చును.

దరఖాస్తులు దాఖలుకు చివరి తేది: 01.09.2025న లేదా ముందు 15.00 గం. 01.09.2025 యొక్క 15.00 గం. తర్వాత వచ్చిన దరఖాస్తులు అంగీకరించబడవు. దరఖాస్తుల దాఖలులో ఏవిధమైన ఆలస్యానికి రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు.

YTSK పథకాన్ని గురించి అవసరమైన ఏ స్పష్టత కావాలన్నా, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, 1వ అంతస్తు, DRM's కార్యాలయం కాంపౌండ్, విజయవాడ డివిజన్, విజయవాడ-520001 కార్యాలయం నుండి ఏ పని రోజునైనా పొందవచ్చును. ఏ దరఖాస్తునైనా అంగీకరించటం లేదా తిరస్కరించే హక్కు దానికి ఎటువంటి కారణం చెప్పనక్కర్లేకుండానే రైల్వే అడ్మినిస్ట్రేషన్‌కు రిజర్వ్ అయి ఉన్నది. మరియు ఈ విషయమై తదుపరి ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు పరిగణించబడవు.

A1200 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ

వార్త

మానవుడి కష్టాలన్నింటికి కారణం అతని అజ్ఞానం, క్రమశిక్షణారాహిత్యం.

-కౌటిల్యుడు.

# భారత్ నెత్తిన సుంకాల పిడుగు

ట్రంప్ కోపమొచ్చింది. ఒక్కసారిగా విరిగి చాటం తయ్యింది. భారత్ ఎగుమతులపై సుంకాల శంఖం ఊదేశారు. శత్రు దేశంతోనే కాదు మిత్ర దేశంతో కూడా శ్వేతసౌధాధినేతది అదే తీరు. ఎదురుగానున్నది ఎవరైనా సరే తన,పర విచక్షణ ఉండదు. ఒకే వేగం, ఒకే వ్యవహారశైలి. ముందూవెనుకా చూడదు. భారత్‌ది మృత ఆర్థిక వ్యవస్థగా ఏనాడైతే వెక్కిరించాడో ఆనాడే అర్థమైంది. భారత్‌కు ట్రంప్‌తో ఉన్న స్నేహ బంధం తుమ్మితే ఊడిపోయే ముక్కులాంటిదని. ట్రంప్ వ్యాఖ్యలలో నిజంలేదని ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా జవాబిచ్చారు.ప్రపంచవృద్ధిలో భారత్ వాటా 18 శాతంగా ఉంటే, అమెరికా వాటా 11 శాతం కంటే తక్కువగా ఉందని తేల్చిచెప్పారు. ఏదో అక్కసుతో అలా అన్నారు కానీ,ట్రంప్‌కు ఈ విషయాలు తెలియవని అనుకోలేం. అమెరికాతో కయ్యానికి కాలు దువ్వే ఆలోచన భారతదేశానికి లేనేలేదు. అందుకనే 'ట్రంప్ నిర్ణయాలను ఓపికతో పరిశీలిస్తున్నారు మన పాలకులు. రష్యా నుంచి చాలా కాలంగా భారత్ ముడి చమురును చౌకగా దిగుమతి చేసుకుంటోంది. ట్రంప్ బెదిరింపుల మేరకు ఆయా ఒప్పందాలను ఉల్లంఘించేందుకు భారత్‌కు సుతరామూ ఇష్టం లేదు. 'మన దేశం -మన నిర్ణయం' అనే ధోరణిలో ప్రధాని మోదీ ఆచితూచి అడుగులేస్తున్నారు. ప్రపంచంలో అత్యధికంగా చమురును వినియోగించే దేశాలలో భారత్ మూడో స్థానంలో ఉంది. పెట్రో ఉత్పత్తుల కొనుగోలు పెరిగి వాటి వినియోగం మరింతగా పెరిగే అవకాశముంది. చమురు దిగుమతుల్లో 36శాతం చమురు రష్యా నుంచే వస్తోంది.కాగా అమెరికా అదనపు సుంకాలు సహేతుకం కాదని భారత్ భావిస్తోంది. ఈ ప్రతీకార సుంకాల వల్ల భారత్ వాణిజ్యంపై 86 మిలియన్ డాలర్ల ఎగుమతులపై ప్రభావం పడుతుంది. ట్రంప్ సంతకం చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ వలన దాదాపు 24దేశాల్లో సుంకాలు పెరిగాయి. పాత 25శాతం సుంకాలు అమల్లోకి వచ్చేసాయి. ఈ నెల 27 నుంచి అదనపు ప్రతీకార సుంకాలు కూడా అమల్లోకి వస్తాయి. దీనివలన భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వారంగం, తోలు ఉత్పత్తులపై ప్రభావం పడుతుంది. చెప్పాలంటే ట్రంప్ సుంకాల బాధిత దేశాల్లో భారత్‌ది రెండోస్థానం. రష్యా నుంచి కొన్న చమురును బహిరంగ మార్కెట్‌లో అమ్ముకొని విపరీతమైన లాభాలు ఆర్జిస్తోందన్నది ట్రంప్ అక్కసుకు మరో కారణం. అందుకే నట అదనపు సుంకాలు. ఇంత బహిరంగంగా బెదిరించి అభివృద్ధి చెందుతున్న దేశాలపై విరుచుకుపడడం ట్రంప్‌కు ఏమాత్రం తగదని, వివిధ దేశాల అధినేతలు,కొందరు స్వపక్షంలోని వారు కూడా వారిస్తున్నారు. అయినా ఆయన ధోరణిలో మార్పులేదు. అమెరికా ఆధిపత్య ధోరణికిది పరాకాష్ఠ.భారత్‌లో సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల ఉత్పత్తుల ఎగుమతి సంక్షోభంలో పడే అవకాశాలున్నాయి. అలానే సముద్ర ఉత్పత్తులు, తోలు, సానబెట్టిన వజ్రాలు, రత్నాభరణాల వంటి ఎగుమతులపై అదనపు భారం పడుతుంది.ఎంతో అర్థవంతంగా దుష్ప్రభావం పడే వస్తువులను భారతీయ ఎగుమతుల సంస్థ అంచనా వేసింది.దాదాపు 50శాతం మేరకు ఎగుమతులు తగ్గిపోతాయి.అమెరికా తన ఇరుగు పొరుగు, మిత్ర దేశాలతో ఏ దేశాన్ని వదల్లేదు. తనతో అంటకాగే దేశాలతో పాటు తన ప్రలోభాలకు బెదిరింపులకు లొంగని వారికి కూడా సుదీర్ఘస్థాయిలో సుంకాలు విధిస్తోంది.చైనా,కెనడలపై కన్నా భారత్‌పైనే అధికంగా సుంకాలు విధించారు. అమెరికా అత్యధికంగా బ్రెజిల్‌తోపాటు భారత్‌పైనా సుంకాలు విధించింది. ఇరుదేశాల దిగుమతులపై 50శాతమే. ఆ తర్వాత స్థానంలో స్విట్జర్లాండ్ (39 శాతం), కెనడా, ఇరాక్ (35శాతం), చైనా 30 శాతంసుంకాల భారం పడింది. ఇంకా 69దేశాల నుంచి వచ్చే అన్ని దిగుమతులపై 10 నుంచి 41శాతం వరకు ప్రతీకార సుంకాలను విధించింది. ఈ గురువారం నుంచి అవి అమల్లోకి వస్తాయి. బ్రెజిల్‌తో ముందుగా అనుకున్న 40శాతం సుంకాలతోపాటు ప్రతీకార సుంకాలు 10 శాతం అమల్లోకి వస్తుంది. అమెరికాకు ఎగుమతి చేసే వస్తువుల్లో 48 మిలియన్ డాలర్ల విలువ చేసే ఎగుమతులపై అదనపు సుంకాల ప్రభావం పడుతుంది. ఫార్మా సెమీకండక్టర్లు, స్మార్ట్‌ఫోన్లు వంటి 30 బిలియన్ డాలర్ల విలువ చేసే ఎగుమతులు మినహాయింపుల జాబితాలో ఉంచారు. కనుక పెద్దగా ఇబ్బందేమీ రాదు.విదేశీ పెట్టుబడులపై 250 శాతం వరకు సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ ఈనడుమ బెదిరించారు. అదే జరిగితే భారత్‌లో ఫార్మారంగం సంక్షోభంలో పడుతుంది. అమెరికా భారత్ నుండి ఎగుమతి చేసే వ్యవసాయోత్పత్తులు సుమారు 5.6 మిలియన్ డాలర్ల మేరకు ఉంటాయి. వీటి సుంకాల విషయంలో ట్రంప్ ఆంక్షల నేపథ్యంలో భారత్ పూర్తి అభ్యంతరం పెట్టింది. అమెరికా మార్కెట్లో భారతీయ ఉత్పత్తుల ధరలు పెరుగుతాయి. రైతులు,పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలతో భారతప్రభుత్వానికి అత్యంత ప్రాధమ్యాలు అయినందున ఆయారంగాలను కాపాడుకుంటామని, రాజీపడబోమని ప్రధాని నరేంద్రమోదీ ఎం.ఎస్. స్వామినాథన్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన అంతర్జాతీయ సదస్సులో వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా చర్యల వలన ప్రభావం దీర్ఘకాలంలో ఎక్కువవుతుందని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు వంటి ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు. భారత జీడీపీలో మొత్తం ఎగుమతుల వాటా 22 శాతం కాగా, అందులో అమెరికా వాటా 17శాతం అయినందున ప్రభావం తప్పదన్నారు. అమెరికా సుంకాల వల్ల ఏకాస్తేనా కన్నా చిన్న ఆదాయ వర్గాలపై ప్రభావం చూపిస్తుందని, వాటిని ప్రభుత్వం పరోక్షంగా ఆదుకోవాలని విజ్ఞుల మాట.

మాట్లాడిన మాట, వదిలిన బాణం, జరిగిన కాలం, వదులుకున్న అవకాశం, ఈ నాలుగు వెనక్కి రావు.



ప్లేటో

శత్రువుని జయించిన వాడు విజేతకాదు. శత్రుత్వాన్ని జయించినవాడే నిజమైన విజేత.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



## ట్రంప్ చర్యలను ఖండించాలి

**రాను** రాను అమెరికా అధ్యక్షుని పరిపాలనా విధానాలు చిన్నపిల్లవాడి మనస్తత్వం లాగా పిచ్చివాడి చేష్టలు లాగా కనబడుతున్నాయి. లేకపోతే ఏమిటీ సుంకాల గోల? ఇప్పటికే ఇండియా మీద దిగుమతుల సుంకాలు 25 శాతం పెంచి రష్యా నుండి చమురు కొనుగోలును భారత్ ఆపలేని కారణంగా ఈ నెల 27 నుంచి ఈ సుంకాన్ని 50శాతానికి పెంచుతానని భయపెడుతున్నాడు. మన ప్రధాని నరేంద్రమోడీ ఈ దుశ్చర్యలను ఖండించకమౌనం వహించడంలో ఆంతర్యమేమిటీ? ఆపరేషన్ సిందూర్‌ను తానే భారత్‌కుచెప్పి ఆపానని అహర్నిశలు జపం చేస్తున్న ట్రంప్ గోబెల్స్‌ను తలపోస్తున్నాడు.దీన్నికూడా గట్టిస్వరంతో ట్రంప్‌ను మందలించ లేదు. చైనా మీద చిన్న మాట కూడాఅనేధైర్యంలేదు ట్రంప్‌కు.ప్రపంచందేశాలన్నీ ట్రంప్ వ్యవహార శైలిని గమనిస్తున్నాయని ఆయన గ్రహించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## యువతకు అవకాశం ఇవ్వాలి

**ఒక ఉద్యోగి** పని చేసి చేసి అలసిపోతాడు.కొంత కాలానికి ఆ పని మీద విసుగు వచ్చేస్తుంది. దాంతో చేస్తున్న పని మీదఆసక్తి తగ్గిపోతుంది. ఈ కారణాలతో పని బాగా చేయలేడు. ఇలాంటి వారికి రిటైర్‌మెంట్ ఇచ్చి ఇంటికి పంపించేస్తుంటారు.తరువాత వారిస్థానంలో పని చేసేందుకు ఉత్సాహవంతులైన యువకులు ముందుకు వస్తారు. వయసు మీరాక ఉద్యోగస్థుల్లానే అత్యున్నత పదవుల్లో ఉన్న రాజకీయ నాయకులు కూడా రిటైర్‌మెంట్ తీసుకోవాలి. యువకులకుఅవకాశంఇవ్వాలి.కాని రాజకీయ రంగంలో అలా జరగడంలేదు. వయోవృద్ధులైన నాయకులు పదవులను వదలటం లేదు. వృద్ధుల స్థానంలో యువత రావాలి.

- శాస్త్రి, హైదరాబాద్

## రీడర్ అలవెన్సు పెంచాలి

అంధలెక్చరర్స్,టీచర్స్ గురుకులాలలో, ప్రభుత్వ విద్యా సంస్థలలో బోధన చేయడంలో, సహాయకుల అవసరత ఎక్కువగా ఉంటుంది.సూక్ష్మ అక్షరాలు, కంప్యూటర్ క్లాసులు, టీచింగ్ డైరీ రాయడం, హౌస్‌మాస్టర్ డ్యూటీలు ఇబ్బందికరంగా ఉంటుంది. సహాయకులకు ఇచ్చే ఆర్థిక సహాయం రీడర్ అలవెన్స్ పెంచాలి.

-రాపాక రవీందర్, జనగాం

## ప్రజా సమస్యల మాటేమిటి?

నరేంద్రమోడీ పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాదస్థావరాలపై దాడి చేసి విజయం సాధించాడు. విదేశాలలో పర్యటిస్తూ పురస్కారాలు, విదేశీ ప్రముఖుల ప్రశంసలు అందుకోవటంలోను విజయం సాధించారు. ఇలానే ఇందిరాగాంధీ పాలనా కాలాన్ని అధిగమించడంలోను ఆయన విజయం సాధించారు. అయితే 2014 ఎన్నికల సమయంలో ధరలు తగ్గిస్తానని యువతకు యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని పేదల బ్యాంకు ఖాతాల్లో విదేశీ బ్యాంకుల్లో నల్లకుబేరులు దాచి ఉంచిన కోట్లాది రూపాయలను వెనక్కి తెప్పించి 15 లక్షల రూపాయలు జమ చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ హామీలు నెరవేర్చటంలో దారుణంగా ఓడిపోయారు. అంతేకాదు మోడీ అధికారంలోకి వచ్చాక కొన్ని ప్రాంతాల్లో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి.

-మిథునం, హైదరాబాద్

## ట్రంప్ సుంకాల బాంబులు

**భారత్‌పై** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి తన అక్కసు వెళ్లగక్కారు. ఇప్పటికే ప్రకటించిన 25 శాతం సుంకాలకు తోడు,పెనాల్టీరూపంలో మరో 25శాతం సుంకాలు విధిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుండడం వల్లనే ఈ పెనాల్టీ విధిస్తున్నట్టు స్పష్టం చేశారు. తాజా పెనాల్టీతో భారత్ నుంచి అమెరికాలోకి ప్రవేశించే వస్తువులపై విధించిన సుంకాలు 50 శాతానికి పెరిగాయి. ట్రంప్‌కావాలని ఈ సుంకాలు విధిస్తున్నారు భారత్‌పై విధించే సుంకాల విషయంలో సొంత పార్టీ నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత ఎదురవుతున్నా ట్రంప్ ఏ మాత్రం వెనక్కి తగడం లేదు.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## ఖర్చులు తగ్గించాలి

**అనేక** పరీక్షలు వ్రాసి కఠినమైన అలజడిని వత్తిడిని తట్టుకొని పిల్లలతోట్రాన్ఫర్లు ఎదుర్కొని దీర్ఘకాల సర్వీస్‌చేసి రిటైర్ అయ్యేటువంటి వారికి వారు జీవితాంతం చేసిన సేవల గుర్తింపుకు పెన్షన్‌లు ఇవ్వడం ఒక మహాసహాయం.అంతేగాని పార్టీ నుంచి పార్టీలు మారి 5 సంవత్సరాలు కూడాసొంత ప్రయోజనాలకే సమయం కేటాయించి కోట్ల ఆస్తులు పెంచుకోనే ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు జీతాలు వరకూ బానేవుంది.ఎంత సర్వీస్ చేశారని అంతపెద్ద పెన్షన్లు సార్. ప్రభుత్వం కొంచెం ఆలోచించాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రకృతి దోషం కాదు మనిషి ద్రోహమే!

***సాంకేతిక పరిజ్ఞానం ఎంత సంపాదించినా ఆధునికంగా ఎంతో పురోభివృద్ధివైపు పయనించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుండి మానవుడు బయటపడలేకపోతున్నాడు. మొన్న ఆ మధ్య చైనాలో ప్రకృతి సృష్టించిన విలయంతో ప్రజాజీవనమే అస్తవ్యస్తమైంది. ఆర్థికంగా, సాంకేతికపరంగా ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు. చైనాయే కాదు అమెరికా లాంటి దేశాలు కూడా ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటున్నది. రోజుల తరబడి జనజీవనం స్తంభించిపోతున్నది. తుఫాన్‌ల బారి నుండి తీర ప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే దివిసీమను శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. దేవభూమిగా భావించే ఉత్తరాఖండ్ పరిస్థితి అంచనాలకే అందదు.***

దామెర్ల సాయిబాబ

తమలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేను ఇట్లంటా అన్నట్లుగా వ్యవహరిస్తున్నది మానవాళితో ప్రకృతి. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది నిందించాల్సింది మానవుడినే. మానవాళి పర్యావరణ విధ్వంసం చర్యల ఈ బీభత్సాన్ని, విపత్తులు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడకోలేకపోతే మానవుడి మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి వచేవచే చెబుతూ ఆందోళనలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేకుండాపోతున్నాడు. 'ముప్పుముంచుకొస్తున్నది. ఒక్కరోజు కూడా ఆలస్యం చేయడానికి వీలు లేదు. తక్షణం కార్యాచరణ ప్రారంభించాల్సిందేనంటూ' వాతావరణ మార్పులపై అంతర్ ప్రభుత్వాల కమిటీ (ఐపీసీసీ)ఆరో అంచనా నివేదిక నాలుగేళ్ల క్రితమే హెచ్చరించింది. రాబోయే ఇరవై యేళ్లలో పారిశ్రామిక యుగానికి ముందు (1850-1900) స్థాయి కంటే సగటు భూతాపం 1.5 డిగ్రీలు సెలియస్ పెరుగుతుందని ఇది మానవాళికి 'కోడ్ రెడ్' అని (ఐపీసీసీ) ఆ నివేదికలో వెల్లడించింది. సముద్రాల మట్టాలు పెరగడం వల్ల భారతే కాదు ప్రపంచవ్యాప్తంగా భారీ నష్టం వాటిల్లుతుందని కూడా హెచ్చరించింది. అయితే ఏడువేల ఐదు వందల కిలోమీటర్లకుపైగా పొడవైన తీరప్రాంతం ఉన్న భారతదేశం లోనే ఎక్కువ భూమి ముంపునకు గురవుతుందని ఫలితంగా వరదలు, భూమికోత వంటి విపత్తులు సంభవిస్తాయని వివరించింది. ఉద్గారాలు అదేస్థాయిలో కొనసాగితే ఈ శతా బ్దపు మధ్యకాలానికి భారత్‌లో యేటా వరదల బారినపడే వారి సంఖ్య మూడున్నర కోట్లకు చేరుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా దాదాపు మూడువందల ఎనభైకిపైగా విపత్తులు ఇప్పటికే యేటా చోటు చేసుకుంటున్నాయి. ఇవి మరింత పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. తాజాగా మొన్న మంగళవారం ఆధ్యాత్మిక ధామాలను దర్శించే పర్యాటకులతో ప్రకృతి సోయగాలతో అలలారే రమణీయమైన హిమాలయ గ్రామం 'ధారలీ'పై ప్రకృతి విరుచుకుపడింది. క్లౌడ్‌బరస్ట్ కారణంగా ఎగువ ప్రాంతాల నుంచి కొట్టుకు వచ్చిన వరద బురద ఆ గ్రామంలోని ఇళ్లను, రెస్టారెంట్లు, హోటళ్లను భూస్థాపితం చేసింది. అప్పటి వరకు ప్రకృతి అందాలతో తులతూగిన ఉత్తరాఖండ్‌లోని ఆ గ్రామం ఒక్కసారిగా మరుభూమిని తలపిస్తున్నది. మెరుపు వరద ధాటికి చాలా వరకు గ్రామం ధ్వంసమైంది. పలువురిని సజీవంగా కప్పేసింది. కొందరు ఆ బురద నుంచి దూసుకుంటూ బయటకు రాగలిగారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఇలా వరదలకు గ్రామాలకు గ్రామాలే ఊడ్చుకుపోవడం, ఎందరో అసువులు బాయడం సర్వసాధారణమైపోయింది. ప్రపంచ వ్యాప్తంగా కూడా పర్యావరణంలో వస్తున్న మార్పుల కారణంగా పరిస్థితి అదుపు తప్పుతున్నది. ఇందుకు కారణాలు, కారకులు ఎందరో ఉన్నారు. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలు పెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు రహదారుల నిర్మాణం, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది

## ఒక్క మాట

ఎకరాల పంటపొలాలను జనవాసాలుగా మార్చడం ఒకటే మిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం త్వరలో భారత జనాభా నూటనలభై కోట్లకుపైగా చేరుకుంటుందని అందుకు తగినట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని ప్రధానంగా అటవీ సంపద వేగంగా హరించుకుపోతుందని స్పష్టం చేసింది. భారతదేశంలో రోజూ దాదాపు మూడువందల యాభై ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతుందని గతంలోనే ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. బొగ్గగనులు, ధర్మల్‌విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం యథేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. పాలకుల అంతులేని నిర్లక్ష్యంతో అటవీ వనరులు, జీవవైవిధ్యం విధ్వంసానికి గురవుతున్నాయి. పర్యావరణ సమతుల్యం దెబ్బతింటున్నది.ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాజెక్టులకు ప్రభుత్వ భూములను బదలాయించడంపై ఇప్పటికే ఎన్నో విమర్శలు ఎదురవుతున్నాయి. పర్యావరణ అటవీ చట్టాలపై 2014లో అత్యున్నతస్థాయి కమిటీ సమగ్ర అధ్యయనం జరిపి ఇచ్చిన ప్రతిపాదనలు అటకెక్కించారనే చెప్పొచ్చు. ప్రస్తుతం అమలులో ఉన్న పర్యావరణ, అటవీ చట్టాలన్నిటిని ఒకేగొడుకు కిందకు తీసుకురావాలని సూచించింది. అటవీపర్యావరణ అనుమతుల ప్రక్రియలో పారదర్శకత పెంచాలని ప్రతిపాదించింది.అన్నింటికంటే మించి నిర్వహణలో పరిశ్రమలు, ప్రాజెక్టుల యాజమాన్యాలు హరిత చట్టాలను ఉల్లంఘిస్తే తీవ్రనేరంగా పరిగణించి శిక్షలు వేసి మార్పులు తీసుకురావాలని స్పష్టంచేసింది. ఆప్రతిపాదనలు అమలు చేసే విషయంలో దృష్టి సారించకపోవడం దురదృష్టకరం. ఇక ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించలేకపోతున్నారు. ఇందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతాఇంతా కాదు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అది కాగితాలకే పరిమితమవుతుంది. ఇక వాహన కాలుష్యం నియంత్రణ మాటలకే పరిమితమవుతున్నది. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపుస్థాయిలో వాహన కాలుష్యంతో పాటు పరిశ్రమలు వదులుతున్న పొగ, తదితరాలన్నీ కలిపి వాయుకాలుష్యాన్ని పెంచుతున్నాయి.దేశరాజధాని ఢిల్లీ లాంటినగరాల్లో వాయుకాలుష్యం అదుపులేని స్థాయికి పెరిగిపోయింది. చలికాలంలో ఢిల్లీపౌరులు కొందరునగరాన్ని వదిలిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటే అందుకు ప్రతిగా ప్రకృతి కూడా తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణం సమతుల్యత దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురియకపోవడం,కురిస్తే ఒకేసారి, ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. దానినే 'క్లౌడ్ బరస్ట్' అంటున్నారు.ఇప్పుడు ధరాలీ గ్రామంలో అలాంటి క్లౌడ్‌బరస్ట్‌తోనే విలయం సృష్టించింది. గురువారం సాయంత్రం తెలంగాణా రాజధాని హైదరాబాద్ ప్రాంతాల్లోగంటపాటు కురిసిన కుంభవృష్టితో నగరప్రజలకు నరకం చూపించింది. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఈ ఉపద్రవా లతో ప్రాణాలు వదులుతుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు.మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తులనష్టం గురించి చెప్పాల్సిన పనిలేదు.అయితే పాలకులు తీసుకుంటున్నముందుజాగ్రత్తల చర్యల వల్ల ప్రాణ,ఆస్తుల నష్టం కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా ప్రకృతి విధ్వంసానికి అడ్డుకట్ట వేయలేక పోతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత సంపాదించినా ఆధునికంగా ఎంతో పురోభివృద్ధివైపు పయనించినాప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుండి మానవుడు బయటపడలేకపోతున్నాడు. మొన్న ఆ మధ్య చైనాలో ప్రకృతి సృష్టించిన విలయంతో ప్రజాజీవనమే అస్తవ్యస్తమైంది.ఆర్థికంగా, సాంకేతికపరంగా ఎన్నోరంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు. చైనాయే కాదు అమెరికా లాంటి దేశాలు కూడా ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటున్నది. రోజుల తరబడి జనజీవనం స్తంభించిపోతున్నది. తుఫాన్‌ల బారినుండి తీరప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే దివిసీమను శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. దేవభూమిగా భావించే ఉత్తరాఖండ్ పరిస్థితి అంచనాలకే అందదు. ఎప్పుడు ఏ రూపంలో భూకంపాలు, వరదలు ముంచుకొస్తాయో చెప్పలేని పరిస్థితి. ఏదిఏమైనా ఈ ఉపద్రవాలను నియంత్రించేందుకు పర్యావరణ పరిరక్షణే మార్గం. అందుకు పాలకులు త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఇలాంటి ప్రళయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లిస్తూనే ఉండాల్సిందే! ●

# భారత్ ఆర్థిక స్వాతంత్ర్యం ఎవరి చేతుల్లో?

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్

అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత దేశంపై విధించిన టారిఫ్ పెంపులు, రష్యాతో వ్యాపార సంబంధాలను ఛేదించమన్న డిమాండ్లు కేవలం ఆర్థిక విధానాలే కాదు, భారత సార్వభౌమత్వంపై సవాళ్లు. ట్రంప్ ప్రభుత్వం భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు విధించి, రష్యాతో క్రూడ్ ఆయిల్ ఒప్పందాలను నిషేధించడానికి ప్రయత్నించిన సందర్భంలో, భారత ప్రభుత్వనిశ్శబ్దం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ట్రంప్‌తో సన్నిహిత సంబంధాలు ప్రచారం చేసినా, ఆయన భారత ప్రయోజనాలను సమర్థవంతంగా పరిరక్షించలేకపోయారు. ఈ పరిస్థితి భారత ఆర్థిక విధానాలలోని దౌర్బల్యాన్ని, అమెరికాపై ఉన్న అతిగా ఆధారపడటాన్ని బహిర్గతం చేస్తుంది. రష్యా భారతదేశానికి కేవలం వాణిజ్య భాగస్వామి మాత్రమే కాదు, సామరస్యపూర్వకమైన జియోపాలిటికల్ మిత్రుడు. 1971లోబంగ్లాదేశ్ యుద్ధంలో రష్యా భారతానికి అండగా నిలిచింది. కాశ్మీర్ విషయంలో ఐక్యరాజ్యసమితిలో మద్దతు ఇచ్చింది. ఇప్పటికీ భారత రక్షణ వ్యవస్థలో 60శాతం సైనిక సామగ్రి రష్యాదే. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆర్థిక ఆంక్షలు విధించినప్పటికీ, భారతదేశం తన జాతీయ ప్రయోజనాలను ప్రాధాన్యతనిచ్చి రష్యాతో క్రూడ్ ఆయిల్‌కొనుగోలు కొనసాగించింది. ఇది ట్రంప్‌కు మింగుడు పడని విషయం. ట్రంప్ ప్రకారం, 'భారత్ అమెరికా శత్రువులతో వ్యాపారం చేయకూడదు'. కానీ, అమెరికా ఎప్పుడూ భారత ప్రయోజనాలను ప్రధానంగా పరిగణించలేదు. 1960లలో భారత్‌లోని తేలికపాటి చమురు నిల్వలు లభించవు అని ప్రకటించింది. సోవియట్ యూనియన్ సహాయంతో బాంబే హైలో భారీ నిల్వలు కనుగొనబడ్డాయి. ఇది అమెరికా విశ్వసనీయతపై ప్రశ్నార్థకాలను ఎత్తుతుంది. ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థను 'మృతప్రాయం'గా వర్ణించినా, అతని సొంత సంస్థలు భారత్‌లో అపార లాభాలు ఆర్జిస్తున్నాయి.ముంబై, హైదరాబాద్, బెంగళూరు, నోయిడాలలో ట్రంప్ ఆర్గనైజేషన్ 11 మిలియన్ చదరపు అడుగుల భవన నిర్మాణ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టింది. హైదరాబాద్‌లోని 63 అంతస్తుల ట్రంప్ టవర్ ద్వారా 3,500 కోట్ల రూపాయల లాభం ఆయన కంపెనీలకు వస్తుంది. ట్రంప్ చెప్పినట్లు భారత్ 'మృతప్రాయ ఆర్థిక వ్యవస్థ' అయివుంటే ఈ లాభాలు ట్రంప్‌కు ఏలా వచ్చేవి? ట్రంప్ భారత్ నుండి ఒకవైపు లాభాలు దండుకుంటూ, మరోవైపు అదే భారత దేశాన్ని ఆర్థికంగా బలహీనపరచడానికి ప్రయత్నిస్తున్నాడు. అతని డబుల్ స్టాండర్డ్ స్పష్టంగా కనిపిస్తుంది. "మీ దేశం పేదది, కాబట్టి నేను మీపై పన్నులు విధిస్తాను. కానీ నా కంపెనీలు మీ భూమిలో కొనసాగాలి' అనే ధోరణి ప్రమాదకరమైన పరిస్థితికి తార్కాణం. ట్రంప్ భారత్‌పై ఆర్థికదాడులు చేస్తున్నప్పుడు, ప్రధాని మోడీ ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు? అదానీ వ్యాపార సంస్థల గుట్టు అమెరికా ఫెడరేషన్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేతికి చిక్కటం వల్ల దానిని అరెస్టు చేస్తామని భయపెట్టడం, బ్లాక్ మేయిలింగ్ చేయటం కారణం కావచ్చు అనే అభిప్రాయం సర్వత్రా వ్యాపించింది. అలాగే భారత రక్షణ వ్యవస్థలో అమెరికా సామగ్రి, టెక్నాలజీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం. మోడీ ప్రభుత్వం ట్రంప్ సంస్థలకు భారత్‌లో వ్యాపార విస్తరణకు అనుకూల వాతావరణం కల్పించింది. ఇది రాజకీయవ్యాపార ఒప్పందంగా కనిపిస్తుంది. చివరిగా భారత దేశం స్వదేశీ ఉత్పత్తులపైన, బహుళ ధ్రువ ప్రపంచ వైఖరి పైనా దృష్టి పెట్టటం అత్యంత కీలకమైన అవసరం. ట్రంప్ వ్యవహారాలు భారతదేశానికి ఒక ముఖ్యమైన పాఠం నేర్పాయి.' అమెరికా ఎప్పుడూ తన ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తుంది'.భారతదేశం తనఆర్థిక, రక్షణ విధానాలలో బహుళధృవ వైఖరినిఅనుసరించక తప్పదు. రష్యా,ఫ్రాన్స్, చైనా, ఇజ్రాయెల్ వంటి దేశాలతో సమతుల్యమైన సంబంధాలు పెంపొందించుకోవడమే సరైన మార్గం.అలాగే, విదేశీ పెట్టుబడులను నియంత్రించే నియమాలు కఠినంగా అమలు చేయాలి. ట్రంప్ లాంటి వ్యక్తులు భారత ఆర్థికవ్యవస్థను దోచుకునే అవకాశాలను, పరిస్థితులను నియంత్రించాలి. భారత్ 'స్వదేశీ విధానం'అనేది కేవలం నినాదంకాకుండా, ఆర్థికస్వాతంత్ర్యానికి ఆయుధంగా మారాలి. భారత ప్రభుత్వం, ప్రజలు ధృఢ సంకల్పంతో స్వదేశీ ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలి. మన దేశంలో లభించని అరుదైన ఉత్పత్తులను,సైన్స్,టెక్నాలజీని మాత్రమే విదేశాలనుండి దిగుమతి చేసుకోవాలి. ●

# ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు



రామ కిష్టయ్య సంగన భట్ల

జెనివాలో ఆగస్టు 9, 1982న అటవి వనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూప్‌ల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో 140 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆదివాసీల కోసం కూడా ఒక రోజు ఉండాలని ఐక్యరాజ్య సమితిని కమిటీ కోరగా, ఆదివాసుల సంరక్షణ చట్టాలకుఐక్యరాజ్య సమితి ఆమోదం తెలిపింది. మేధావుల వర్కింగ్ కమిటీ 1992 నుండి పది సంవత్సరాల పాటు ప్రపంచ వ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించింది. అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఏటా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని 1994లో ప్రకటించింది. 1994 నుండి 2014 వరకు ఆ మధ్య కాలాన్ని ఆదివాసీల అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీలు అంతరించిపోతున్న తరుణంలో వారి సంరక్షణ దిశగా ఐక్యరాజ్య సమితి చర్యలు చేపట్టింది. 1997లో గిరిజనులకు ప్రత్యేక చట్టాలు, హక్కులను కల్పిస్తూ,ప్రపంచ దేశాల ప్రతినిధులను తీర్మానానికి ఆహ్వానించింది. 143 ఐరాస సభ్యదేశాలు ఓటింగ్‌లో పాల్గొనగా 125 దేశాల ప్రతినిధులు తీర్మానాన్ని ఆమోదించారు. 14 మంది తటస్థ వైఖరి తెలపగా, కేవలం నలుగురు వ్యతిరేకించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఈ సనాతన ప్రజలను కాపాడవలసిన బాధ్యత మనపై ఉన్నది. అందుకు ప్రతి దేశం కొత్త చట్టాలు రూపొందించడం, వాటిని అమలు చేయడం, తద్వారా జీవించే హక్కుతోసహా ఆధునిక మానవునికి గల అన్నిహక్కులూ వారికి ఇవ్వవలసి ఉన్నదని 1994 డిసెంబర్ 23న ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 49/214 తీర్మానంలో పేర్కొన్నది. అప్పటి నుంచి గిరిజన హక్కులు, వారికి ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీల గురించి అవగాహన కల్పించేందుకు ఏటా ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. బ్రతుకు పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజ వనరులతో కళకళలాడుతుండేవి. సాటి



మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణ లేదు.ఆయాదేశాలలో కనీసపు చట్టాలు కూడా లేవు. ప్రపంచంలో సుమారు ఏడు వేల భాషలు ఉంటే అందులో ఆదివాసీ తెగలు మాట్లాడే భాషలే నాలుగు వేలు ఉన్నట్లు రికార్డులు చెపుతున్నాయి. నేడు అత్యధికులు మాట్లాడే, వాడే ఆరు భాషలు గతంలో అంతరించిపోయిన ఆదివాసీ తెగలు వాడినవే. నాగరిక సమాజపు కొత్త పోకడలకు దూరంగా తమ కట్టు, బొట్టు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందిస్తున్నారు. యేడాది పొడవునా వారు జరుపుకునే పండుగలు, వేడుకల్లో వారి సంస్కృతి ప్రతిబింబిస్తుంది. ఆదివాసీలు ఒడిషా, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. మన దేశంలో సుమారు 600 ఆదివాసీ తెగలు గుర్తించబడ్డాయి. భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలు కల్పించింది. 1874లోనే ప్రత్యేక షెడ్యూల్డ్ జిల్లాల చట్టం చేయబడింది. 1917లో ఆదివాసీ తెగల నివాస ప్రాంతాలలో ఉమ్మడి భూమి హక్కులు ఇవ్వబడ్డాయి. ఆదివాసీ తెగలకు అటవీ భూములపై హక్కులు కల్పిస్తూ 2006లో చట్టం చేయబడింది. చట్టం ప్రకారం అటవీ భూమిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికీ 10 ఎకరాల వరకూ పట్టా ఇవ్వవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా ఆదివాసీ తెగలు తమ సంప్రదాయపు భూముల నుంచి, అటవీ ప్రాంతం నుంచి నెట్టివేయబడుతున్నారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1/70 చట్టం అమలులో ఉన్నది. గిరిజనుల సాంప్రదాయక భూములు గిరిజన తెగలకే దక్కాలి. గిరిజనేతరులకు షెడ్యూల్డ్ భూమిపై ఎట్టి హక్కులేదు. ఉభయ తెలుగు రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించుకున్నారు. ఆదివాసీ తెగల వాయిద్య పరికరాలు, వారి నృత్యాలు ప్రభుత్వం ప్రోత్సాహం లేక అంతరించిపోతున్నాయి. ఆదివాసీ ప్రాంతాలలోకి పర్యాటకం ప్రవేశించాక ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చి యేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోని గిరిపల్లెలు నేటికీ ఉన్నాయి. విద్య, వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తాండాల్లో నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్డు, తాగటానికి నీటి సౌకర్యం కూడా లేని పల్లెలున్నాయి. ఇప్పటికీ పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషీ కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన ఉద్దేశిత పీసా చట్టం అమలు కోసం గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి. ●

Main tab page 111_Main tab page 111.qxd 8/8/2025 11:42 PM Page 1



## హరిహర క్షేత్రంలో వైభవంగా కుంకుమ అర్చనలు



**చీమకుర్తి, ఆగస్టు 8, ప్రభాతవార్త**

శ్రావణ మాసం శుక్రవారం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో వరలక్ష్మీ వ్రతము సందర్భంగా మహిళలతో సామూహిక కుంకుమార్చన అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు క్షేత్రంలో కొలువై వున్న సర్వ దేవతలకు విశేష పూజలు నిర్వహించారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆలయ అర్చకులు హరి వెంకట కుమారా చార్యులు పూజాది కార్యక్రమం నిర్వహించారు.



## పూర్వ విద్యార్థుల అనుభవాలతో విద్యార్థుల్లో ప్రేరణ

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



ఎస్. జయంత్ బాబుతో ఆయన నిర్వహించిన సెషన్ విద్యార్థులకు చాలా సమాచారం మరియు ఆకర్షణీయంగా ఉంది! నెట్వర్కింగ్ ఈవెంట్లు, మెంటర్షిప్ ప్రోగ్రామ్లు మరియు అతిథి ఉపన్యాసాల గురించి ఆయన అనుభవాలను పంచుకోవడం ఖచ్చితంగా విలువైన అంతర్దృష్టులను అందించింది. యస్ అండ్ నవ్ సీనియర్ ఇంజనీరుగా, క్విస్‌లో విద్యార్థిగా ఉన్నప్పటి నుండి ప్రస్తుత పాత్ర వరకు ఆయన ప్రయాణం ప్రస్తుత విద్యార్థులకు గొప్ప ప్రేరణగా ఉపయోగపడుతుంది. క్విస్ పూర్వ విద్యార్థుల విజయాలను హైలైట్ చేయడం ద్వారా డాక్టర్ పి. మోహన్ బాబు, డాక్టర్ ఎ. వాసుబాబు, డాక్టర్ సిహెచ్. కిరణ్‌కుమార్ అందించిన ప్రేరణ విద్యార్థులను మరింత ప్రేరేపించడానికి మరియు ప్రోత్సహించడానికి సహాయ పడింది. విద్యార్థులు చురుకుగా పాల్గొనడం, వారి సందేహాలను ఎస్. జయంత్ బాబు సమర్థవంతంగా నివృత్తి చేయడం అద్భుతం. ఇలాంటి సెషన్లు విద్యార్థుల భవిష్యత్తుపై దృక్పథాలను రూపొందించడంలో మరియు సంస్థలో బలమైన సమాజాన్ని నిర్మించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మొత్తంమీద, ఈ కార్యక్రమం గొప్ప విజయాన్ని సాధించినట్లు కనిపిస్తోంది, విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థుల మధ్య పరస్పర చర్యను పెంపొందించడంతో పాటు కెరీర్ అభివృద్ధి కోసం ఆకాంక్షలను పెంపొందించినది.

## వెండితెరపై చెరగని సంతకం

### - మధుర జ్ఞాపకం మోదుకూరి జాన్సన్

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



సినీ అభ్యుదయ రచయిత, అగ్ని కవి, మోదుకూరి జాన్సన్ గారి 89వ జయంతి కార్యక్రమం శుక్రవారం ఒంగోలులోని మంచి పుస్తకం షాపు దగ్గర ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా జాన్సన్ గారికి ప్రజాసంఘాల నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి చావలి సుధాకర్రావు ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులుఅధ్యక్షత వహించి కులాల ఆదిపత్యంతో నిండి ఉన్న సినీ రంగంలో అట్టడుగు వర్గాల నుంచి వచ్చిన మోదుకూరి జాన్సన్ తనకంటూ ఒక ముద్ర వేశారని మంచి నాటకాలకు సినిమాలకు మాటలు పాటల రచయితగా అగ్ని కవిగా పేరు పొందారని అన్నారు. ముఖ్య వక్తగా సోషల్ డెమొక్రటిక్ ఫోరం కన్వీనర్ రచయిత కత్తి కళ్యాణ్ మాట్లాడుతూ అంటరానితనం ఆటుపోట్లను ఎదుర్కొని న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించి నాటక రంగంలోకి ముందుగా ప్రవేశించారన్నారు. ముఖ్యంగా నటనలయం నాటకం ఆంధ్ర రాష్ట్రంలో ఒక ఊపు ఊపిందని. అన్నారు. కరుణామయుడు సినిమాకు మాటలు, ఈనాటికీ గుర్తుండే కదిలింది కరుణ రథం, సాగింది క్షమా యుగం పాట గుర్తుండిపోతుందన్నారు. మరో ప్రపంచం దేవాలయం హృదయాలయం సిలువ రథం నాటకాలు, పాడి పంటలు లాంటి 100 పైగా సూపర్ హిట్ సినిమాలకు సంభాషణలు మాటా పాటలు రాసిన అభ్యుదయ రచయితని అన్నారు. సంభాషణలు కదా మాట పాటలు రాసి సామాజిక రుగ్మతులను చీల్చి చెండాడిన అగ్ని కవి మధుర జ్ఞాపకం మోదుకూరి జాన్సన్ అని అన్నారు. ఆయన స్ఫూర్తిని నేటి రచయితలు కళాకారులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రెడ్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, రంగ భూమి కళాకారుల సమాఖ్య నాయకులు బాబు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, ఐఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, ఏఐపిఎస్పి జిల్లా అధ్యక్షులు టి వెంకట స్వామి, అభ్యుదయ రచయిత రెబ్బవరపు ఉదయ్, సర్పంచుల సంఘం మాజీ నాయకులు వీరభద్రాచారి, మాదిగ హక్కుల సంఘం నాయకులు ధనరాజు పల్లి ఆంజనేయులు, కార్మిక నాయకులు వీ శివరావు, ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఏఎల్ ప్రసాద్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో అమ్మవార్లకు శ్రావణమాస సారె వేడుకలు

**సంతనూతలపాడు, ఆగస్టు 8, ప్రభాతవార్త**

సంతనూతలపాడులో వాసవిక్లబ్, వాసవి మహిళా క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మ వార్లకు అదేవిధంగా స్థానిక త్రిపురాంతక స్వామి ఆలయంలో పార్వతి అమ్మవారికి శ్రావణ మాస సారే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు పట్టుచీరలను సమర్పించారు. ఆర్.ఎస్ బ్రదర్స్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారు పంపించిన పట్టు చీరలను సంతనూతలపాడు వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు చలువాది చంద్రావతి తదితరులు ఈ సందర్భంగా అమ్మవార్లకు సమర్పించారు. దేశవ్యాప్తంగా 2500 వాసవి క్లబ్బులకు హైదరాబాద్ ఆర్.ఎస్. బ్రదర్స్ ఈ పట్టు చీరలను అందించారు. ఆలయాల అర్చకులు పి. అజయ్ బాబు చార్యులు, ఎస్ బుజ్జి బాబు శర్మ లు ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా సహాయ కార్యదర్శి వేమూరి నాగేంద్ర ప్రసాద్‌రావు, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు జి.శరత్ బాబు, ఎస్.వెంకటేశ్వరరావు అలియాస్ వెంకన్న, వాసవి క్లబ్ సెక్రటరీ వేమూరి ఆంజనేయులు, వాసవి మహిళా క్లబ్ నేతలు వేమా కవిత, ఎన్.సుకన్యరాణి, జీ. వెంకటలక్ష్మి, ఎస్. అనుపమ, వి. కవిత, మట్టా వెంకట రాధాకుమారి, పి. సునీత, ఎస్. పద్మశ్రీ, సిహెచ్. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






## పొంచి ఉన్న ప్రమాదం - పరిశీలించిన విద్యుత్ ఏఈ

**రాచర్ల, ఆగస్టు 8, ప్రభాతవార్త**

మండలంలోని అనుములవీడు గ్రామంలోని దళిత కాలనీలో 11కెవి విద్యుత్ లైన్ తీగల వలన పొంచి ఉన్న ప్రమాద స్థలాన్ని మండల విద్యుత్‌శాఖ ఏఈ కె బాలగురవయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సి కాలనీలోని గృహాలపై, గృహాల పరిసరాలను పరిశీలించి విద్యుత్‌లైన్ ద్వారా ఏర్పడిన, ఏర్పడుతున్న సమస్యలను, ఇబ్బందులను ఆయన స్వయంగా పరిశీలించి స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురిసినప్పుడు, ఈదురు గాలులు, ఉరుములు, మెరుపుల వలన జరిగే పరిణామాల గురించి స్థానిక ప్రజలు అధికారులకు వివరించారు. సమస్యను పరిశీలించిన ఏఓ బాలగురవయ్య సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి వారిఅనుమతితో సమస్యను పరిష్కరిస్తామని వారికి తెలిపారు. ఏఈ వెంట లైన్‌మెన్ రహమత్ బాష, హెల్పర్ రామిరెడ్డి ఉన్నారు.



# మహిళా మణులకు జై..!

- ఆర్టీసీ ఉచిత ప్రయాణానికి సర్వం సిద్ధం
- ఆగష్టు 15 నుంచి అమలయ్యే అవకాశం
- సూపర్‌సిక్స్‌లో మరో హామీ అమలు చేయనున్న ప్రభుత్వం
- 35 బస్సులను సిద్ధం చేసిన ఆర్టీసీ
- జిల్లాలో 250 పల్లె వెలుగులు, 4 ఆల్ట్రా , 96 ఎక్స్‌ప్రెస్‌లు
- 13లక్షల మంది మహిళలకు లబ్ది

**ఒంగోలు, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ హామీలు ఇచ్చిన సంగతి తెలిసింది. అందులో మరో హామీ అమలుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. ఈ నెల 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం నాటి నుంచి మహిళలకు ఉచిత బస్సు హామీని నెరవేర్చనున్నారు. ఇందులో భాగంగా ఒంగోలు ఆర్టీసీ రీజియన్ పరిధిలోని బస్సులను కూడా సిద్ధం చేస్తున్నారు. సత్ప్రవర్తనపై సిబ్బందికి శిక్షణ పూర్తి చేశారు. బ్రేక్ డౌన్ లేని ప్రయాణమే లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన బస్సులతో పాటు అదనపు ట్రిప్పులు అవసరమైతే పాఠశాల బస్సులను కూడా వాడుకోనున్నారు. ఇందుకు సంబంధించి ఆయా పాఠశాల యాజమాన్యాలకు కూడా మార్గదర్శకాలు జారీ అయ్యాయి. ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు హామీ అమలు కానుండటంతో ఎప్పుడెప్పుడా ఉచిత ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేద్దామా అని మహిళలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఉచిత బస్సుల ఏర్పాటుతో ఆట వాలాల ఉపాధికి గండి పడనుంది. ప్రకాశం రీజియన్ ఆర్టీసీ అధికారులు ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. 350 బస్సులను సిద్ధం చేశారు. వాటిలో పల్లె వెలుగులు, ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. వీటిలో ప్రయాణించే మహిళలు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన గుర్తింపు కార్డులతో ఉచితంగా ప్రయాణించవచ్చు. ప్రకాశం రీజియన్ పరిధిలో 485 బస్సులు నడుపుతుండగా మహిళల ఉచిత ప్రయాణం కోసం 350 బస్సులు సిద్ధం చేశారు. వాటిలో 250 పల్లె వెలుగు, 4 ఆల్ట్రా బస్సులు, 96 ఎక్స్‌ప్రెస్‌లను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, పొదిలి డిపోలతో పాటు 650 గ్రామాలకు అనుసంధానమైన 20 డిపోలలో అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నారు. ఆయా బస్‌స్టేషన్‌లలో తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం, బస్సుల కోసం వేచిఉండేందుకు సోఫా సెట్లు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు మహిళలు మరింత సుఖవంతమైన ప్రయాణం చేయవచ్చునన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు,సిటి ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లను అందుబాటులోకి



తీసుకువస్తుంది. ఈ ఐదు రకాల బస్సుల్లో ప్రయాణించవచ్చు. ప్రకాశం రీజియన్ పరిధిలో ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, పొదిలి ఆర్టీసీ డిపోలు ఉన్నాయి. వాటి పరిధిలో 860 గ్రామాలకు అనుసంధానంగా 20 బస్సు స్టేషన్‌లు ఉన్నాయి. రోజుకు సుమారు 2 లక్షల కిలోమీటర్లు ప్రయాణికుల కోసం రాకపోకలు సాగిస్తుండగా అందులో 1.5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. దీంతో రోజుకు ప్రకాశం రీజియన్ పరిధిలో 77లక్షల 51వేల ఆదాయం వస్తుంది. అందులో సగం మంది మహిళలు కావడంతో వారికి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం అందించడంతో రోజు వారీగా 38.5లక్షల భారం ప్రభుత్వంపై పడనుంది. జిల్లాలో సుమారు 26లక్షల మంది వరకు జనాభా ఉంది. అందులో సగానికి మందికి పైగా మహిళలే ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఉచిత ప్రయాణ పథకం ఇప్పటికే తెలంగాణ, కర్నాటక, రాష్ట్రాల్లో అమల్లో ఉంది. రాష్ట్ర మంత్రుల బృందం ఆర్టీసీ అధికారులు ఆయా రాష్ట్రాల్లో ఉచిత ప్రయాణంపై జరుగుతున్న తీరుపై క్షుణ్ణంగా పరిశీలించి అధ్యయనం చేశారు. వీటిని దృష్టిలో పెట్టుకుని అక్కడ వచ్చిన ఇబ్బందులు ఇక్కడ రాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టారు. అధిక లోడ్ వలన ఫుట్‌బోర్డులు, డోర్‌లు, కట్టలు దెబ్బతింటాయని గ్రహించిన వాటిని అధిక లోడ్ తట్టుకునేందుకు విధంగా మరమ్మతులు చేపట్టారు. బస్సులకు అవసరమైన పెయింటింగ్ వేసి ముస్తాబు చేస్తున్నారు. ఉచితంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఇప్పటికే సర్వం సిద్ధం చేశారు. సూపర్‌సిక్స్‌లలో ఇచ్చిన హామీలలో ఒక్కటైన మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఆగష్టు 15 నుంచి అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో మహిళలు ఆర్టీసీ బసులో ఉచితంగా ప్రయాణించేందుకు రీజియన్ పరిధిలోని అన్ని డిపోలను టాయిలెట్లు, ఫర్నీచర్, నీటి సౌకర్యం అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నాయి.

## పార్టీ కోసం అహర్నిషలు కష్టపడ్డ మాకే అవమానాలా..

### - అంటు ఉడుముల అరుణరెడ్డి ధ్వజం..

**యర్రగొండపాలెం రూరల్, ప్రభాతవార్త**

పార్టీ నాకేమిచ్చింది అని కాకుండ పార్టీకి నేనేమిచ్చాను అని జగనన్న ఓదార్పు యాత్ర నుంచి పార్టీ కోసం పుల్లల చెరువు మండలంలో నేను నాభర్త ఉడుముల శ్రీనివాసరెడ్డి పనిచేస్తునే ఉన్నామని వైఎస్ఆర్ సిపి మహిళ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఉడుముల



అరుణారెడ్డి తెలిపారు. ఇటీవల పుల్లల చెరువులో జరిగిన బాబు ష్యూరిటీ భవిషత్తు గ్యారెంటీ కార్యాక్రమంలో సాక్షత్తు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్న కార్యాక్రమంలో మా దంపతులకు అవమానం జరిగిందని ద్వజమెత్తారు. పార్టీకోసం నా భర్త 11 సంవత్సరాలుగా పనిచెస్తున్నారని పార్టీ అవిర్భావం నుంచి పుల్లలచెరువు మండల కన్వీనర్ పనిచేసారని, పార్టీపిలుపులో భాగంగా ప్రతికార్యాక్రమం నిర్వహణకు లక్షలు ఖర్చుచెసిన పరిస్థితి నా భర్తది అని తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నా భర్త సేవలను గుర్తించిన పార్టీ యర్రగొండపాలెం ఏయంసి చైర్మన్ 2 సంవత్సారాల కాలం అవకాశం కల్పించిందని, ఆతరువాత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పార్టీలో పదవి పొందామని, పుల్లలచెరువు మండలంలో 2014 లో జరిగిన స్దానిక సంస్దల ఎన్నికలలో యంపిపి, జడ్పీటిసి, సర్పంచులు, యంపిటిసిలను, ఎక్కువ సంఖ్యలో ఏకగ్రీవంగా గెలిపించిన చరిత్రమాదన్నారు. అలాంటి మాకు ఈ బహుమానం ఎంటని ఆమె ఆవేదన చెందారు. పార్టీకోసం ఎంతో చెసామని ఎంతో పోగొట్టుకున్నమని అలాంటి మాకు గౌరవం ఇవ్వకుండగా పక్కన పెట్టి ఇటీవల ఎన్నికలప్పుడు పార్టీ మారి వచ్చిన వారికి గౌరవం ఇచ్చి మాకు అవమానపరచడం ఎమ్మెల్యేకు తగదని పేర్కొన్నారు. మొదటగా ఎమ్మెల్యే అభ్యర్దిగా తాటిపర్తి ఈ నియోజక వర్గంలోకి వచ్చినప్పుడు మొదటి పరిచయ సభ మా ఆధ్వర్యంలో పుల్లలచెరువులో నిర్వహించామని అలాంటిది నేడు ఎమ్మెల్యే గతం మరచి మమ్మల్ని ఉద్దేశ పూర్వకంగా అవమానించడం తగదన్నారు. ఎమ్మెల్యే నిజమైన పార్టీవారిని కాదని కొత్తవారిని అహ్వానించడం వారి ముందు అవమానించడం పద్దతి కాదని త్రీవస్వరంతో వ్యాఖ్యనించారు.

# ఏపీలో అంబులెన్స్ కలర్ మారింది..

### - పసుపు, తెలుపు రంగులో కొత్త స్టిక్కర్లు

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఏపీలో అంబులెన్స్‌ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి సర్కారు. వైసీపీ హయాంలో వేసిన నీలం రంగును తొలగించాలని నిర్ణయించింది ప్రభుత్వం. త్వరలోనే సాధారణ తెలుపు రంగుతో పాటు ప్రకాశవంతమైన ఎరుపు పసుపు రంగులతో రిఫ్లెటివ్ టేపులతో అంబులెన్స్‌లు సిద్ధం చేయాలని డిసైడ్ అయింది రాష్ట్ర ప్రభుత్వం. వైసీపీలో వేసీన రంగులు తొలగించి అత్యాధునిక సాంకేతిక పరికరాలు అమర్చిన కొత్త అంబులెన్స్‌లు వీలైనంత త్వరగా అందుబాటులో తేవాలని భావిస్తుంది రాష్ట్ర ప్రభుత్వం. ఇందుకు సంబంధించి కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లి పారిశ్రామిక వాడలో కుసలవ కోచ్‌లో కొత్త అంబులెన్స్‌లకు సంబంధించిన పనులు శరవేగంతో జరుగుతున్నట్లు తెలుస్తోంది. సంజీవని పేరుతో 104 వాహనంపై ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఫొటోలను ముద్రించనున్నట్లు తెలుస్తోంది. కొత్త అంబులెన్స్‌కు సంబంధించిన ఫొటోను కూడా నెట్టింటా వైరల్‌గా మారింది. ఈ క్రమంలో కూటమి సర్కారు నిర్ణయంపై ప్రతిపక్ష వైసీపీ విమర్శలు సందిస్తుంది. రంగులు విషయంలో జగన్‌ను విమర్శించిన సీఎం చంద్రబాబునాయుడు ఇప్పుడు తమ అంబులెన్స్‌లకు తమ పార్టీ రంగులు ఎలా వేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు వైసీపీ శ్రేణులు.




# అర్ధవీడు మండలంలో పెద్దపులి సంచారం

- వెలగలపాయ సమీపంలోని పోలేరమ్మ కొండపై రెండు ఎద్దులపై పెద్దపులి దాడి
- టైగర్ కదలికలను గుర్తించేందుకు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు
- ఎద్దుల బాధితులకు నష్టపరిహారం అందేలా చూస్తామని అధికారుల హామీ

**అర్ధవీడు, ఆగస్టు 8 ప్రభాతవార్త**

అర్ధవీడు మండలం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తూ వెలగలపాయ సెక్షన్ నందు పోలేరమ్మ కొండపై రెండు ఎద్దులపై పెద్దపులి దాడిచేసి చంపినట్లు బాధిత రైతులు తెలిపారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు గిద్దలూరు డిడిపిటి ఆదేశాల మేరకు తురిమెళ్ళ ఎఫ్ఆర్ఓ మధుప్రియాంక సూచనల మేరకు వెలగలపాయ సెక్షన్ నందు అనుములకొండ యేసయ్య, మరియు దున్నా రవణయ్యలకు చెందిన ఎద్దులపై పెద్దపులి దాడి చేసి చంపినట్లు గుర్తించారు. పెద్దపులి దాడిలో చనిపోయిన రెండు ఎద్దుల మృతి వలన తమకు సుమారు రూ.1.50లక్షలు నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారుల ఆదేశాల మేరకు పెద్దపులి కదలికలు గుర్తించేందుకు ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని అటవీశాఖ సిబ్బంది తెలిపారు. పెద్దపులి దాడిలో నష్టపోయిన రైతులకు వెలగలపాయ ఈస్ట్ అండ్ వెస్ట్ బీట్ ఆఫీసర్ అబ్దుల్ గఫార్ అండ్ వాసగిరి రాజేష్ మరియు వెలగలపాయ సెక్షన్ ఆఫీసర్ మంగే నాయక్, పిడబ్ల్యు బాదరయ్య, పిడబ్ల్యు సచిన్ తదితర అధికారులు చుట్టూ పరిసరాలను పరిశీలించి ఎద్దుల యజమానులకు జరిగిన నష్టంపై నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు తెలియపరిచి నష్టపరిహారం వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు గేదెలను అటవీప్రాంతం సమీపంలోకి పంపవద్దని, మనుషులు కూడా కొద్ది రోజులు అటవీ ప్రదేశాలలో తిరగవద్దని ఆదేశాలు జారీ చేశారు. గత 10రోజుల నుంచి డేబైడే యాంటే స్నారే డ్రైవ్ సెషన్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ప్రతి రోజు సాయంత్రం అందరూ కలిసి మాట్లాడుకునే రచ్చబండ ప్రదేశం నందు గ్రామ ప్రజలందరికీ వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ సంబంధించి నటువంటి విషయాల గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. పెద్దపులి విషయం వలన తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కూడా వివరించారు. పెద్దపులి నుండి ఎలాంటి ప్రమాదం ఉండదని ఎల్లవేళలా అటవీ అధికారులు మీకు అందుబాటులో



ఉంటారని వారు తెలియజేశారు. ప్రతిరోజు పులియొక్క కదలికలను పరిశీలిస్తున్నామని డిడిపిటి అధికారిణి వైల్డ్ లైఫ్ జంతువులు ప్రత్యేకంగా పులులు విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని బీట్ ఆఫీసర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.









6_6.qxd 8/9/2025 12:20 AM Page 1



## దశాబ్ద కాలం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల సమస్యకు...

# 100 రోజుల్లో శాశ్వత పరిష్కారం

- విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ప్రత్యేక శ్రద్ధతో 80 ఎకరాల పొలం నిరంతర సాగు
- 2.5 కి మీ నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు
- 7 ట్రాన్స్ఫార్మర్లు 25 మంది రైతులకు లబ్ది
- మంత్రి రవికుమార్ చొరవతో కృతజ్ఞతలు తెలుపుతున్న నిన్నెకల్లు రైతులు





**సంతమాగులూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**
సంతమాగులూరు మండలం ఎన్నికల్లో గ్రామానికి చెందిన రైతులు గత ఏడేళ్లుగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం వేచి చూస్తుండగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో వంద రోజుల్లో శాశ్వత పరిష్కారం లభించింది. మేనేకల్‌లో గ్రామానికి చెందిన 25 మంది రైతులు తంగేడు మల్లి మేజర్ చివరి ఆయకట్టు భూములలో సాగునీరు అందక బోర్లు ఏర్పాటు చేసుకున్నారు.వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం ఏడు సంవత్సరాలుగా దరఖాస్తు చేసి ఎదురుచూస్తూ ఉన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు కాకపోవడంతో గత ఏడేళ్లుగా బోర్లలోని నీటిని ఆయిల్ ఇంజన్లు ట్రాక్టర్లు విద్యుత్ జనరేటర్లతో తోడి పైర్లు కాపాడుకుంటున్నారు.ఈ విధానం వల్ల ఎకరాకు 50 నుండి 60 వేల రూపాయల ఖర్చు అదనంగా వస్తుందని రైతులన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లగా ఇది రైతు ప్రభుత్వం అని రైతుకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. హామీ ఇచ్చిందే తడవగా విద్యుత్‌శాఖ అధికారులను అంచనాలకు ఆదేశించారు. 2.5 కిలోమీటర్ల నూతన లైన్లో ఏర్పాటు చేయాలని ఏడు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రత్యేకంగా అవసరమని అందుకుగాను రు. 30 లక్షల మేర ఖర్చవుతుందని అంచనా వేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 మంది రైతుల దరఖాస్తు చేసుకోగా ఆ రైతులకు ప్రభుత్వం ఇంత వెచ్చించే అవకాశం లేదని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించి ఆమోదింపజేసి ఏ ఒక్క రైతుకు అదనపు భారం పడకుండా ప్రతి రైతు కేవలం తన బాటగా రు. 6,200 డిడి ద్వారా తీసుకొని విద్యుత్‌శాఖ అద్దంకి ఈ నల్లూరి మస్తాన్ రావు, సంతమాగులూరు ఏఈ దీపక్ రెడ్డిల పర్యవేక్షణలో రెండున్నర నెలలో కాలంలో నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటు ట్రాన్స్ఫార్మర్ల అమర్పు మొత్తం పూర్తి పూర్తి చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో విద్యుత్ శాఖ ఈ నల్లూరి మస్తాన్ రావు దీపక్ రెడ్డి రైతుల సమక్షంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ శుక్రవారం ట్రైన్ చేశారు. ఈ సందర్భంగా ఈ నల్లూరి మస్తాన్‌రావు మాట్లాడుతూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవతో రైతులకు ఈ సదవకాశం కుదిరిందని ఇకపై ఈ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల పరిధిలోని రైతులు బంగారు పంటలు పండించుకోవచ్చు అని అన్నారు. లబ్ధిదారులైన రైతులు మాట్లాడుతూ మంత్రి రవికుమార్ కృషి తమ జీవితాలకి వెలుగులు నింపిందని మంత్రి మేలు మరో రానిదని వ్యాఖ్యానించారు. అద్దంకి నియోజకవర్గం నుండి ఎన్నికైన గొట్టిపాటి రవికుమార్ విద్యుత్‌శాఖ మంత్రి కావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని మిన్నెకల్లు రైతులు తెలిపారు.

## దానయ్య పార్థివ దేహానికి ఘన నివాళి



**హనుమంతునిపాడు, ఆగస్టు 8, ప్రభాతవార్త**
మండలంలోని వీరరామపురం వైస్ సర్పంచ్ గొనా దానయ్య గురువారం పిడుగుపాటుతో మరణించగా దానయ్య పార్థివ దేహానికి నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణ స్వామి, ఉమ్మనపల్లి సర్పంచ్ కొదమల ప్రసన్న, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ రావినూతల కోటయ్య మాదిగ, కత్తి తిరుపాలు,కత్తి అశోక్, ఆలా శివ, కొండెపోగు రాబర్ట్, బంక నరసింహులు తదితరులు నివాళులర్పించారు.

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి



**హనుమంతునిపాడు, ఆగస్టు 8, ప్రభాతవార్త**
హనుమంతునిపాడు మండలం వీరరాంపురం గ్రామానికి చెందిన గోన దానయ్య(48) పిడుగుపడి గురువారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో చనిపోయారు. మృతదేహాన్ని సందర్శించి కేసు నమోదు చేసినట్లు హనుమంతునిపాడు ఎస్సై కే.మాధవరావు తెలిపారు.

## వివాహానికి హాజరైన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



**దర్శి, ఆగస్టు 8, ప్రభాతవార్త**
దర్శి మండలంలోని త్రిపురి సుందరిపురం గ్రామంలో శుక్రవారం గంగవరపు చిన్న సుబ్బారెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ. ఈ సందర్భంగా నూతన వధువుని ఆశీర్వదించి ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని దేవుని ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారం తెలియజేయండి

- నందనవనం గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై మాధవరావు



**హనుమంతునిపాడు, ఆగస్టు 8, ప్రభాతవార్త**
జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు శుక్రవారం హనుమంతునిపాడు పోలీసు స్టేషన్ పరిధిలోని నందనవనం గ్రామం స్థానిక సెంటర్ నందు ఎస్సై కే.మాధవరావు సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నియమాలు, డ్రగ్స్, మద్యం, హెల్మెట్, సీసీ కెమెరాలు తదితర వాటిపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యలను మా దృష్టికి తీసుకువస్తే వాటిని చట్టపరిధిలో పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న వారి గురించి సమాచారం తెలపాలని సూచించారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు ప్రజలు తమవంతు సహాయ సహకారాలు పోలీసు శాఖకు అందించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, ఇటీవల జరిగిన అనేక రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు హెల్మెట్ లేని కారణంగా మృత్యువాత పడుతున్నారన్నారు. హెల్మెట్ ధరిస్తే తల, మెడ భాగాలకు రక్షణ కల్పిస్తుందన్నారు. తద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఎవరైనా సైబర్ నేరాల భారిన పడితే 1930 నెంబరుకు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై వెంట స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 12న జాతీయ నులిపురుగల నివారణ కార్యక్రమం

**కొనకనమిట్ల, ఆగస్టు 8, ప్రభాతవార్త**
మండలంలోని గొట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో 8 సచివాలయాల పరిధిలో ఈనెల 12న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం జరుగుతుందని అందులో భాగంగా 1 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు మింగించటం జరుగుతుందని వైద్యాధికారులు డాక్టర్ వి.నరేంద్ర కుమార్, డాక్టర్ ఎస్పీ బాలయ్య తెలియజేశారు. మధ్యాహ్నం అన్నం తిన్న తర్వాత పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాల విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది మింగిస్తారన్నారు. 1 నుంచి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర, 2 నుంచి 19 సంవత్సరాల వారికి పూర్తి మాత్ర మింగించటం జరుగుతుందని తెలిపారు. అల్బెండజోల్ మాత్ర మింగించడం వల్ల నులిపురుగులు నివారించడం, రక్తహీనత కూడ నివారించవచ్చని వైద్యాధికారి నరేంద్ర తెలిపారు. మిగిలిపోయిన పిల్లలకు 20న మింగించడం జరుగుతుందని పేర్కొన్నారు. గొట్లగట్టు పీహెచ్‌సీ పరిధిలో 1-19 సంవత్సరాల లోపు పిల్లలు 4100 మంది ఉన్నారన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి

- ఎస్సై మాధవరావు



**హనుమంతునిపాడు, ఆగస్టు 8, ప్రభాతవార్త**
వాహనదారులు ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఎస్సై కే.మాధవరావు సూచించారు. శుక్రవారం విజిబుల్ పోలీసింగ్ వాహన తనిఖీలో భాగంగా వేములపాడు అడ్డరోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని చెప్పారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమాన విధించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంట స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ వైద్యులు డాక్టర్ జగన్‌మోహన్‌రావు గుండెపోటుతో మృతి



**సంతనూతలపాడు, ఆగస్టు 8, ప్రభాతవార్త**
సంతనూతలపాడుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ నత్తల జగన్‌మోహన్‌రావు(64) శుక్రవారం నాడు గుండెపోటుతో మృతి చెందారు. డాక్టర్ జగన్‌మోహన్‌రావుకు ఇరువురు కుమారులు గలరు. ఆయన సతీమణి సరళాదేవి కూడా వైద్యులుగా ఉన్నారు. ప్రభుత్వ వైద్యులుగా పని చేసి రిటైర్డ్ అయ్యారు. డాక్టర్ జగన్‌మోహన్‌రావు అంత్యక్రియలు ఈనెల 9న ఒంగోలులోని గద్దలగుంట నందు ఉదయం 10 గంటలకు జరగనున్నది. డాక్టర్ జగన్‌మోహన్‌రావు మృతికి పలువురు నివాళులర్పించారు. డాక్టర్ జగన్‌మోన్‌రావు మృతదేహాన్ని ఒంగోలులో సంతనూతలపాడు మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, దళిత సంఘ నాయకులు ఇస్తర్ల శ్రీనివాసరావు, మార్పుడి శ్రీనివాసరావు తదితరులు సందర్శించి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మంగమూరు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై హైకోర్టులో కేసు దాఖలు





**సంతనూతలపాడు, ఆగస్టు 8, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామ పంచాయతీకి వెను వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ మంగమూరుకు చెందిన టీడీపీ నేత నీటి సంఘం అధ్యక్షులు అబ్బూరి శ్రీను ఈ మేరకు హైకోర్టులో కేసు దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు 30684 కేసు నెంబరును కేటాయించారు. గతంలో మంగమూరు గ్రామ పంచాయతీని ఒంగోలు కార్పొరేషన్‌లో విలీనం చేస్తూ ఎన్నికలు నిర్వహించాలని కార్పొరేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. దీనిపై సదరు టీడీపీ నేత అబ్బూరి శ్రీను మంగమూరును గ్రామ పంచాయతీ కింద ఎన్నికలు నిర్వహించాలని కోర్టుకు వెళ్లారు. కోర్టు కూడా గ్రామ పంచాయతీ కింద ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. చాలా కాలం ఇదే సమస్య పట్ల మంగమూరుకు ఎన్నికలు నిలిచాయి. గత 13 సంవత్సరాల నుండి హైకోర్టులో మంగమూరు గ్రామ పంచాయతీ ఎన్నికల వివాదం కొనసాగింది. ఈ ఏడాది జూన్ నెలలో మంగమూరు గ్రామ పంచాయతీకి ఎన్నికల నిర్వహణకు కోర్టు పెండింగ్ అన్ని ముగిశాయి. జిల్లాలో ఇటీవల కొండపితో పాటు మంగమూరుకు కూడా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే ఎన్నికల నిర్వహణ అధికారులు కొండపికి పంచాయతీ ఎన్నికలు నిర్వహించి మంగమూరు గ్రామ పంచాయతీకి ఎన్నికలను నిలిపివేశారు. దీంతో సదరు టీడీపీ నేత అబ్బూరి శ్రీను మంగమూరు గ్రామ పంచాయతీకి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టులో మరలా కేసు దాఖలు చేశారు. హైకోర్టు దీనికి నెంబరును కూడా కేటాయించారు. మంగమూరు గ్రామ పంచాయతీకి ప్రస్తుతం ఎన్నికలు నిర్వహణకు ఎటువంటి కోర్టు పెండింగ్‌లు లేవు. రాష్ట్ర ఎన్నికల అధికారులు మంగమూరు గ్రామ పంచాయతీకి ఎన్నికల నిర్వహణకు అన్ని అడ్డంకులు తొలగిపోయాయి.

## భక్తిశ్రద్దలతో వరలక్ష్మీ వ్రతం



**తాళ్లూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**
శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. భక్తిశ్రద్దలతో పూజిస్తే వరాలు అందించే వరలక్ష్మీ దేవికి మహిళలు ఎంతో పవిత్రంగా వేకువజాము నుండే ఒక్క పొద్దులు ఉండి వ్రతాన్ని ఆచరించారు. బొద్దికూరపాడు గంగా పార్వతి వర్ధిని సోమేశ్వరస్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. మహిళలు వ్రతాన్ని ఆచరించి ఐదుగురు ముత్తయిదువులను తాంబూలాలు, ప్రసాదాలు ఇరుగు పొరుగు మహిళలకు అందించారు. దీంతో గ్రామాలలో భక్తి భావం వెల్లివిరిసింది. పలు ఆలయాలలో కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు.

## మర్రిపాలెం బీసీ కాలనీలో శ్రీ పట్టాభిరామస్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

- భక్తిశ్రద్దలతో హోమాలు, సహస్ర నామ పూజలు





**కొనకనమిట్ల, ఆగస్టు 8, ప్రభాతవార్త**
మండలంలోని మర్రిపాలెం బీసీ కాలనీలో గణపతి సహిత సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ పట్టాభి రామస్వామి, శీతాలమ్మ శిఖర, శిలాధ్వజ, విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు ఈనెల 6 నుంచి ప్రారంభమయ్యాయి. గురువారం నవగ్రహ ఆరాధన, రుద్ర స్వాహకార హోమాలు, దీక్షా హోమాలు, భక్తి శ్రద్దలతో నిర్వహించారు. క్షీరాదివాసం, సహస్ర నామ పూజ కార్యక్రమాలు వేద పండితులు నిర్వహించారు. 8న గ్రామోత్సవం, చండి హోమం, గ్రామ బలి హారణ, దాన్యాధివాసం, ఆదివాస హోమం తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. 9న విగ్రహ స్పర్శనమ్, శయ్యాది వాసం, శాంతి పౌష్టిక హోమాలు నిర్వహిస్తారు. 10న గర్తపూజ, యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, గోపుర శిఖర కలశ, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగా జరగనున్నాయి. శాంతి కళ్యాణంతో ఉత్సవాలు ముగిస్తాయని శ్రీరామ, సీతా లక్ష్మణ, ఆంజనేయ, గణపతి విగ్రహాలను బ్రహ్మశ్రీ ఒరుగంటి సీతారామ శర్మ, దర్మపత్ని సత్యవతిలు సమర్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## 11న మార్కాపురంలో మాదిగ, చర్మ, డప్పు కళాకారుల సదస్సు

- జయప్రదం చేయాలని కాలేబు మాదిగ పిలుపు



**కొనకనమిట్ల, ఆగస్టు 8, ప్రభాతవార్త**
మార్కాపురంలో ఈ నెల 11న జరిగే మాదిగ,చర్మ,డప్పు కళాకారుల సదస్సును జయప్రదం చేయాలని మాదిగ, చర్మ, డప్పు కళాకారుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సంద్రపాటి కాలేబు మాదిగ కోరారు. అందులో భాగంగా గురువారం మండలంలోని కొనకనమిట్ల, ఎదురాళ్ళపాడు, మునగపాడు ఎస్సీ కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 సంవత్సరాలు నిండిన మాదిగ చర్మ, డప్పు కళాకారులకు పెన్షన్ ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ మహిళలకు 2 ఎకరాల వ్యవసాయ భూమి ప్రభుత్వం ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ ఆడ పడుచు పెళ్లిళ్లకు పెళ్లి కానుక పథకం ద్వారా పెళ్లి రోజే 2 లక్షలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గ నాయకులు గంగవరపు నాగులు మాదిగ, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వరలక్ష్మీ వ్రతం వేడుకలు





**బల్లికురవ, ఆగస్టు 8, ప్రభాతవార్త**
వరలక్ష్మీ వ్రతం పర్వదిన వేడుకలు శ్రావణ శుక్రవారం వేళ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని బల్లికురవ, చెన్నుపల్లి, కొనిదేన, ఉప్పుమాగులూరు, వైదన, కొప్పెరపాడు, కొమ్మినేనివారిపాలెం గ్రామాలలో గ్రామ దేవతలు పోలేరమ్మ తల్లి, అంకమ్మతల్లి, ఈర్ల గంగమ్మ, తల్లి రేణుకమ్మ, తల్లి దేవాలయాలలో అమ్మవారి మూలవిరాట్లను శోభాయమానంగా అలంకరించారు. వరాలనందించే తల్లి వరలక్ష్మీ దేవి వరలక్ష్మీ వ్రతం ఎంతో మంగళకరమైందని, ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల లక్ష్మీదేవి కృపా కటాక్షాలు కలిగి ఐశ్వర్యం సిద్దిస్తుంది అనేది చరిత్ర తెలియజేస్తున్న సత్యం. కేవలం దనం మాత్రమే కాదు, ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, ఆరోగ్య సంపద, జ్ఞాన సంపద, ఇలా ఎన్నో సంపదలు వరలక్ష్మీ దేవి అనుగ్రహం వల్ల సిద్దిస్తాయి అనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. శ్రావణ శుక్రవారం రోజున స్త్రీలందరూ ఉదయాన్నే లేచి తలంటూ స్నానం చేసి, పట్టు వస్త్రాలు ధరించి, పంచ పల్లవాలైన రావి, మర్రి, మామిడి, ఉత్తరేణి, జువ్వి మొదలైన ఆకులతో కలశాన్ని ఏర్పాటు చేసి, వరలక్ష్మీ దేవిని సంకల్పం పలుకుతూ ఆహ్వానిస్తారు. సర్వమంగళ మాంగల్యే, శివే సర్వార్థ సాదికే, శరణ్య త్రయంబకే దేవి, నారాయణి నమోస్తుతే అంటూ ఆహ్వానిస్తూ, వేద పండితులు వేద మంత్రోచ్ఛరణ కొనసాగుతుండగా మహిళలు భక్తి, భక్తి పారవస్యంతో వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఇంకొల్లు సుధీర్ శర్మ వ్రత ప్రాముఖ్యతను మహిళలకు వివరించారు. సాయంత్రం వేళ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట ప్రదర్శనలు కొనసాగాయి.

# ఘనంగా కుంకుమార్చన



**బల్లికురవ, ఆగస్టు 8, ప్రభాతవార్త**
మండలంలోని కూకట్లపల్లి గ్రామంలో రామాలయం సమీపంలోని మహాలక్ష్మీ చెట్టు వద్ద లలితా పరమేశ్వరి అమ్మవారి కుంకుమ పూజ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. కూకట్లపల్లి, గొర్రెపాడు,గ్రామాలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజ అత్యంత ప్రీతిపాత్రమైంది. స్థానిక బొగ్గులకొండ కైలాస ఆశ్రమ శాంతి నిలయం భక్త బృందం ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు కొనసాగాయి. సాయంత్రం ఐదు గంటలకు ప్రారభమైన పూజా కార్యక్రమం రాత్రి 9 గంటల వరకు కొనసాగింది. అమ్మవారి ప్రతిమలకు అభిషేకం చేస్తూ భక్తజనం పులకించిపోయారు. సాయంత్రం వేళ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి.

## ఘనంగా శ్రావణ మాస వరలక్ష్మీ వ్రత పూజలు



**సంతనూతలపాడు, ఆగస్టు 8, ప్రభాతవార్త**
సంతనూతలపాడు కేంద్రంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో శుక్రవారం నాడు ఆలయ చైర్మన్ దుంపా సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శ్రావణ మాస వరలక్ష్మీ వ్రత పూజలు జరిగాయి. అర్చకులు దివి వెంకట రమణాచార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి వారికి శ్రావణ మాస వరలక్ష్మీ పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ దుంపా సుబ్బారెడ్డి, డైరక్టర్లు ఆనాల శ్రీనివాసరావు, మనుబోతు బ్రహ్మయ్య, ఎన్.సూర్య కుమారి రామయ్య, గద్దం శ్రీలక్ష్మీ, ఏడుకొండలు, మద్దిరాల శ్రీనివాసరావు, అంజమ్మలు చైర్మన్ సుబ్బారెడ్డి కుటుంబీకులు ఈ పూజల్లో కూర్చున్నారు. వీటిని ఆలయ చైర్మన్ దుంపా సుబ్బారెడ్డి పర్యవేక్షించారు. అనంతరం ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, టీడీపీ నాయకులు షేక్ నాయబ్ రసూల్, కొప్పోలు శ్రీనివాసరావు,అద్దేపల్లి కోటమరాజు,దాచర్ల విశ్వనాథం,తదితరులు పాల్గొన్నారు. సంతనూతలపాడులోని త్రిపురాంతకస్వామి ఆలయంలో పార్వతి అమ్మవారికి ఆలయ అర్చకులు ఎస్.బుజ్జిబాబు శర్మ ఆధ్వర్యంలో శ్రావణ మాస వరలక్ష్మీ వ్రత పూజలు జరిగాయి. సంతనూతలపాడులోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో దాతల సహకారంతో అర్చకులు పి.అజయ్‌బాబు చార్యులు ఆధ్వర్యంలో శ్రావణ మాస వరలక్ష్మీ వ్రత పూజలు జరిగాయి. సంతనూతలపాడులోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అర్చకులు నేలబట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రావణ మాస వరలక్ష్మీ వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని మైనంపాడు, పేర్నమిట్ట, చిలకపాడు, తదితర గ్రామాల్లోని ఆలయాల్లో శ్రావణ మాస వరలక్ష్మీ పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో మహిళలు తమ గృహాల్లో ఈ శ్రావణ మాస వరలక్ష్మీ పూజలు చేపట్టి తోటి ముత్తైదువులకు తాంబూలాలు, పండ్లను పంపిణీ చేశారు. సంతనూతలపాడు కేంద్రంలో మహిళలు అత్యధికంగా తమ గృహాల్లో శ్రావణ మాస వరలక్ష్మీ వ్రతం పూజలు నిర్వహించారు.

# ఘనంగా వరలక్ష్మీ వ్రతం


- పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలు





**ముండ్లమూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**
శుక్రవారం వరలక్ష్మీదేవి వ్రతము మండలంలోని మహిళలు అమ్మవారికి పూజా కార్యక్రమాలు చేసి ఘనంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. మండలంలోని ఉల్లగల్లు గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మహిళలు పాల్గొని వ్రతం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నరసింహమూర్తి పూజా కార్యక్రమాలు నిర్వహించి దేవునికి పూజ చేసి, శ్రీనివాసుని దర్శనంతో పాటు అందరికి ఆశీస్సులు అందజేశారు. అదే విధంగా దర్శి మండలంలోని ముండ్లమూరు మండలంలోని పలు దేవాలయాల్లో మహిళల ఇంట్లో వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## దర్శి ప్రాంత ప్రజల అభివృద్ధి కోరుతూ డాక్టర్ లక్ష్మీ వరలక్ష్మీ వ్రతం



**దర్శి, ఆగస్టు 8, ప్రభాతవార్త**
వరలక్ష్మీ దేవి అనుగ్రహం అందరికి అందాలని మన దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. గురువారం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ - డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు పూజలు నిర్వహించి మన కూటమి ప్రభుత్వంలో దర్శి ప్రాంతం అభివృద్ధి ప్రాంతంగా విరాజిల్లాలని ఆకాంక్షిస్తూ దేవుని కటాక్షం కోరారు. మహిళలకు ఎంతో పవిత్రమైన వరలక్ష్మీ వ్రతం ఆ దేవి అనుగ్రహం అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు, అమ్మవారి కృప కటాక్షాలు కలగాలని కోరుకుంటూ ప్రజలందరికి మంచి జరగాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించారు.

7_7.qxd 8/9/2025 12:20 AM Page 1



## నేడు గిద్దలూరులో జేవీవీ జిల్లా మహాసభలు

**కొనకనమిట్ల, ఆగస్టు 8, ప్రభాతవార్త**

జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభలు శనివారం గిద్దలూరు కేఎస్‌వి గ్రౌండ్ నందు 9.30గంటల నుంచి జరుగుతాయని జేవీవీ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి తెలిపారు. ప్రజా సైన్స్ ఉద్యమ కార్యకర్తలు, మేధావులు, నాయకులు పాల్గొంటారన్నారు. తొలుత ర్యాలీ, జెండా ఆవిష్కరణ అనంతరం మహాసభ ప్రారంభమవుతుందన్నారు. జేవీవీ ప్రతినిధులు, సభ్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## ఈతకెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి

### - జమ్మిదోర్నాల గ్రామంలో విషాధం





**పెద్దదోర్నాల, ఆగస్టు 8, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం జమ్మిదోర్నాల గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు చెరువులో ఈతకు వెళ్లి మునిగి మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. ఈ సంఘటనలో జమ్మిదోర్నాల గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి పులుకూరి అద్భుత కుమార్, 9వ తరగతి విద్యార్థి పవన్‌తో పాటు మరికొందరు సమీప చిన్నగుడిపాడు చెరువుకు ఈతకు వెళ్లారు. సరదాగా చెరువులో దిగి లోతైన నీటిలోకి వెళ్లి బయటకు రాలేకపోయారు.దీంతో తోటి పిల్లలు కేకలు వేసి గ్రామస్తులకు తెలియపరిచారు. గ్రామస్తులు పరిగెత్తుకుని వచ్చి నీటిలో మునిగిపోయిన విద్యార్థులను గాలించే ప్రయత్నం చేసిన అప్పటికే అద్భుత కుమార్ మృతి చెందారు. మరొక విద్యార్థినీ కూడా నీటి అడుగు భాగం నుండి వెలికి తీశారు. ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. ఈ ఘటనతోజమ్మిదోర్నాల గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యులు బంధువులు శోక సంద్రంలో మునిగిపోయారు. నీటిలో నుండి బయటకి తెచ్చి పరుండపెట్టిన ఆ చిన్నారుల మృతదేహాలను చూసి తల్లిదండ్రుల బంధువుల విలాపాలు చూపరుల హృదయాలను కదిలించాయి.చదువులో ప్రతిభావంతులైన ఈ ఇద్దరి విద్యార్థుల అకాల మృతిగ్రామాన్ని విషాధంలో ముంచివేసింది.పెద్దదోర్నాల ఎస్సై వి.మహేష్ సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అనుములవీడు వసతిగృహంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం




**రాచర్ల, ఆగస్టు 8, ప్రభాతవార్త**

మండలంలోని అనుములవీడు బిసి బాలుర వసతి గృహంలో శుక్రవారం వసతిగృహ సంక్షేమాధికారి ఎస్ మురళి ఆధ్యక్షతన ఫ్రెషర్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వసతి గృహంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టి విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వసతిగృహ సంక్షేమాధికారి ఎస్ మురళి మాట్లాడుతూ వసతిగృహంలోని విద్యార్థులు సోదరభావంతో ఉంటూ స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. వసతిగృహంలో చేరిన కొత్త విద్యార్థులు సీనియర్ విద్యార్థులను ప్రేమించి గౌరవంగా చూడాలని తెలిపారు. విద్యార్థులు విద్యపై ఆసక్తి కనబరచి కష్టపడి చదివి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధజంచి తల్లిదండ్రులకు, వసతిగృహానికి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, స్థానిక పెద్దలు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ వార్తలు

### - తప్పుడు సమాచారాల నివారణపై మాగుంట ప్రశ్న

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ తనిఖీ యూనిట్ల సమాచారంతో ఇంటర్నెట్‌లో నకిలీ వార్తలు, తప్పుడు సమాచారాలు ఇచ్చే అన్ని ప్రసార మాధ్యమాలు, నిర్వహిస్తున్న కంపెనీలు వ్యక్తుల గుర్తింపు, వసూళ్ల చేసిన మొత్తం, ప్రైవేటు తనిఖీ యూనిట్ల వాడకం గురించి ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు.. కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయక మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ సమాధానమిస్తూ.. తప్పుడు సమాచార వెబ్ సైట్ల వలన సామాజిక నిర్మాణం దెబ్బతినే అవకాశం ఉందని, దేశ సార్వభౌమాధికారం, రక్షణ, సమగ్రత, రాష్ట్ర, ప్రజా శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని అలాంటి వెబ్ సైట్లను అడ్డుకోడానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 200 ను ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. కేంద్రానికి సంబంధించి వచ్చే నకిలీ వార్తలను అడ్డుకోవానికి కేంద్ర సమాచార, ప్రసార శాఖ వాస్తవ తనిఖి యూనిటును 2019 నెలకొల్పిందని, నకిలీ వార్తల యదార్థతను యూనిటు పరిశీలించి యదార్థాన్ని తన సామాజిక మాధ్యమ నివేదికలలో ఉంచుతుందని తెలిపారు. యదార్ధ సేకరణకు ప్రైవేటు తనిఖీ యూనిట్లను ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, తప్పుడు సమాచారాల పరిష్కరణకు ఇతర చట్టపర నిబంధనలు ఏర్పాటు చేసిందని తెలిపారు. వార్తా పత్రికలు, టెలివిజన్, డిజిటల్ మాధ్యమాలు జర్నలిస్టిక్ ప్రవర్తన నిబంధనలకు, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, కేబుల్ టెలివిజన్ నెట్ వర్క్ రెగ్యులేషన్ చట్టం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూల్స్ కింద రూపొందించిన నిబంధనలకు తప్పక కట్టుబడి ఉండాలని, నిబంధనలను అతిక్రమించిన వాటిపై విచారణ జరిపి తగు చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానంలో

### వైభవంగా వరలక్ష్మీ వ్రతం పూజలు





**గిద్దలూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని చారిత్రక శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావనమాసం సందర్భంగా శుక్రవారం వరలక్ష్మీవ్రతం పూజలను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగాణం భక్తులతో రద్దీగా కళకళలాడింది. సాంప్రదాయ వస్త్రధారణలో అలంకారాల నడుమ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్రత పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి చిక్కుడు శ్రీనివాసులు ముందుగానే పకడ్బంధీ ఏర్పాట్లు చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. ఆలయ పూజారి విశేష అంకరణతో అమ్మవారిని అలంకరించి మంగళహారతులు నిర్వహించారు. అనంతరం మహిళలకు వరలక్ష్మీ వ్రతం మహిమ, ఆచరణ విధానం, కుటుంబ శ్రేయస్సు కోసం దీని ప్రాధాన్యం గురించి భక్తులకు వివరించారు. ఆలయ ఆవరణం పుష్పాలతో, దీపాలతో అలంకరించిన ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**

మండలంలోని గుమ్మళ్లపల్లె గ్రామంలో శుక్రవారం శ్రీసీతారాములవారి ఆలయంలో ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా గ్రామ నాయకులు,గ్రామస్తులు ఆయనకు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జనసేన పార్టీ ఇన్చార్జి బెల్లంకొండ సాయిబాబా, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బైలడుగు బాలయ్య, స్థానిక నాయకులు గుంద్రెడ్డి రమణయ్య, వైజా కృష్ణారెడ్డి, కటూరు కృష్ణ, టిడిపి, జనసేన మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువ ఆంధ్ర ప్రో కబడ్డీ రిఫరీగా ఎంపికైన జరుబుల శ్రావణి





**వేటపాలెం, ఆగస్టు 8, ప్రభాతవార్త**

వేటపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయునీగా పని చేస్తున్న జరుబుల శ్రావణి యువ ఆంధ్ర ప్రో కబడ్డీ సీజన్-1 కు రిఫరీగా ఎంపికయ్యారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా క్రీడా ఆణిముత్యం కబడ్డీలో 30 నేషనల్ ఆడి ప్రకాశం జిల్లా కీర్తి ప్రతిష్ఠలు నిలబెట్టిన శ్రావణి ఆగస్టు 15 నుంచి 25వ తేదీ వరకు జరుగు యువ ఆంధ్ర ప్రో కబడ్డీ సీజన్ -1కు ఆంధ్ర కబడ్డీ రెఫరీస్ బోర్డు నుండి ఎంపికైనట్లు ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ యలమంచిలి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా జే.శ్రావణి మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ రిఫరీస్ బోర్డు ఛైర్మన్ బి.మురళి కుమార్, కన్వీనర్ పి.రవీంద్రబాబు, ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుర్ర భాస్కరరావు, సెక్రటరీ వై.పూర్ణచంద్రరరావుకి ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రావణిని అభినందించారు.

## తోట బ్రహ్మయ్యను పరామర్శించిన మాదాసి



**టంగుటూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**

పొన్నలూరు మండలం ఏడ్లూరుపాడు గ్రామం రావిమాధవ మామగారైన తోట బ్రహ్మయ్య యాక్సిడెంట్ కారణంగా గాయపడి కందుకూరు హాస్పిటల్ నందు చికిత్స పొందుచుండగా, వారి ఆరోగ్య పరిస్థితిని పరామర్శించి, ధైర్యాన్ని చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తపరిచిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజకవర్గం మాజీ సమన్వయకర్త పీడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య. కందుకూరులో హాస్పిటల్ నందు డాక్టర్‌తో పాటు స్థానిక నాయకులు తోట బ్రహ్మయ్యని పరామర్శించారు.

## వైభవంగా వరలక్ష్మీ వ్రత పూజలు



**నాగులుప్పలపాడు, ఆగస్టు 8, ప్రభాతవార్త**

ఆర్యవైశ్య సంఘం ఉప్పుగుండూరు వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు వరలక్ష్మీ వ్రతాలు జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వాసవి క్లబ్ ఉప్పుగుండూరు వారి ఆధ్వర్యంలో అమ్మవారికి సారే చీర సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్యాణ మండపం అధ్యక్షుడు మోటుమర్రి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ కొంజేటి వెంకట సురేష్‌బాబు, క్లబ్ అధ్యక్షుడు కొంజేటి జలంధర్, వాసవి క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ అమర వేణు, ఇంటర్నేషనల్ ఫోగ్రాం కోఆర్డినేటర్ పులకణం రాజేష్, ఆర్యవైశ్యులు, క్లబ్ సభ్యులు, మహిళలు పాల్గొని ఈ క్యాక్రమాన్ని నిర్వహించారు.

## రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైన వేటపాలెం విద్యార్థినీలు



**వేటపాలెం, ఆగస్టు 8, ప్రభాతవార్త**

ఆగస్టు 29న హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా గురువారం బాపట్లలో రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు సెలక్షన్స్ జరిగాయి. వేటపాలెం గర్ల్స్ హైస్కూల్‌కు చెందిన కే.గాయత్రి, బి.బిందు వాలీబాల్ విభాగంలో షేక్ నస్రిన్, ఎల్.వైష్ణవి కబడ్డీ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 11 నుండి 14వరకు గుంటూరు నందు జరుగు రాష్ట్ర స్థాయి పోటీల్లో బాపట్ల జిల్లా తరుపున పాల్గొంటారు. వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు జడ దేవభిక్షం, జరుబుల శ్రావణిలకు, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీలకు ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## దళిత కాలనీలో పొంచి ఉన్న ప్రమాదాన్ని పరిశీలించిన విద్యుత్ శాఖ ఏఈ కె బాలగురవయ్య



**రాచర్ల, ఆగస్టు 8, ప్రభాతవార్త**

మండలంలోని అనుములవీడు గ్రామంలోని దళిత కాలనీలో 11కెవి విద్యుత్ లైన్ తీగల వలన పొంచి ఉన్న ప్రమాద స్థలాన్ని మండల విద్యుత్ శాఖ ఏఈ కె బాలగురవయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సి కాలనీలోని గృహాలపై, గృహాల పరిసరాలను పరిశీలించి విద్యుత్ లైన్ ద్వారా ఏర్పడిన, ఏర్పడుతున్న సమస్యలను, ఇబ్బందులను ఆయన స్వయంగా పరిశీలించి స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురిసినప్పుడు, ఈదురుగాలులు, ఉరుములు, మెరుపుల వలన జరిగే పరిణామాల గురించి స్థానిక ప్రజలు అధికారులకు వివరించారు. సమస్యను పరిశీలించిన ఏఒ బాలగురవయ్య సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వారి అనుమతితో సమస్యను పరిష్కరిస్తామని వారికి తెలిపారు. ఏఈ బాల గురవయ్య వెంట లైన్‌మెన్ రహమత్ బాష, హెల్పర్ రామిరెడ్డి ఉన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న కడియాల



**దర్శి, ఆగస్టు 8, ప్రభాతవార్త**

దర్శి టౌన్‌లోని సందువారిపాలెంకి చెందిన తాండవ, సందు వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులు రాయుడు - అనూష ఆశీర్వదించిన యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. డాక్టర్ లలిత్ సాగర్‌తో పాటు మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి-సుబ్బారావు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, నాయకులు కర్ణ శ్రీను, సందువారిపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నల్లమల అటవీ ప్రాంతం..ప్రకృతి అందాలకు నిలయం..





### చరిత్రకు గుర్తుగా.. పర్యాటకులను ఆకర్షించే దృశ్యాలు

**గిద్దలూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**

నల్లమల అటవీ ప్రాంతం.. ఇది కేవలం అటవీ ప్రాంతమే కాదు ప్రకృతి అందాలకు నిలయమని చెప్పుకోవచ్చు. ఆకాశాన్ని తాకే ఎత్తైన కొండలు, వాటి మధ్య పాకుతూ వెళ్ళే మబ్బులు, ఆకులు మధ్య నుంచి నిశబ్ధ గాలి ఇవన్నీ కలిసిపోయి ఒక అద్భుతమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఈ నల్లమల అటవీ ప్రాంతంలో ప్రతి చెట్టు, ప్రతి మలుపు, ప్రతి దారికి ఒక చరిత్ర ఉంది. మనిషికి ప్రకృతిని దగ్గర చేసే అవకాశం ఉంది. ఈ నల్లమల అటవీ ప్రాంతంలోని దాడుల్లో ప్రయాణించటం అంటే మన హృదయంలో ఒక మౌనమైన ప్రేరణను, అనుభూతిని పొందడంగా భావించవచ్చు.

### చరిత్రకు చిహ్నాలను దాచిన అటవీ ప్రాంతం :

నల్లమల అటవీ ప్రాంతంలో చరిత్రను తెలియజేసే పాత రైల్వే స్తంభాలు, బ్రిటిష్ పాలనలో ఈ నల్లమల అటవీ ప్రాంతం గుండా నిర్మించిన రైలు మార్గం ఆనవాళ్లు అప్పటి గణనీయమైన ఆలోచనా స్థాయికి నిదర్శనంగా తెలుపుతంది. ఆ అపరూప ప్రయత్నానికి గుర్తుగా మిగిలిపోయిన వంతెన శిథిలాలు ఖండిత శిలలు నేటికీ అడ వి మధ్య నిలిచి ఉన్నాయంటే ఆశ్చర్యం కలిగిస్తుంది. ఈ ప్రాంతం పర్యాటక ప్రియులకు ఒక అద్భుత గమ్యం. వానాకాలంలో ఈ మార్గం ఓ స్వర్గధామంలా మారిపోతుంది. చెట్ల నిండిన వాలుగా దారులు, వంకలు వంకలుగా వంగిన రహదారులు, మబ్బులతో ముసురిపోయిన కొండలు ఇవన్నీ కలిసినప్పుడు మనిషి మనసు ప్రకృతిలో కలిసిపోతుంది. ఇక్కడ వర్షం పడిన తరువాత మట్టి ఎలా వాసన వస్తుందో, ఎలా గాలి లాలిస్తుందో చెప్పడం కంటే అనుభవించడం గొప్ప విశేషం. వాహనాన్ని ఆపి కొంచెం నిశబ్దంగా నిలిస్తే పక్షుల పాటలు, ఆకుల సవ్వడి మనల్ని ఎప్పుడో మరొక లోకానికి తీసుకెళ్తాయి. అడవిని ప్రతి దారి వెనుక ఒక కథ ఉంటుంది. నల్లమల అడవిలు మాత్రం ఆ కథలకు ప్రాణం పోసే చరిత్ర ఈ మార్గాలలో అడుగు పెడుతున్న ప్రతి ప్రయాణీకుడు కూడా ఏదో ఒక కొత్త అనుభూతిని సొంతం చేసుకుంటాడు. కొందరికి ఇది స్వచ్ఛమైన ఆహ్లాదం, ఇంకా కొందరికి మనశ్శాంతిని, మరికొందరికి ప్రకృతి వాతావరణం ఆస్వాదించేలా ఉంటుంది. ఈ ప్రాంతాన్ని ఆస్వాదించాలంటే కేవలం అటవీ ప్రాంతంలోని రహదారులను, ప్రకృతి అందాలను సందర్శించాల్సిందే.

### నల్లమల అటవీ ప్రాంతం పర్యాటకులకు, పరిశోధనకు ఫొటోగ్రఫీకి చక్కని ప్రదేశం :

నల్లమల అటవీ ప్రాంతం పర్యాటక ప్రదేశం మాత్రమే కాక పరిశోధనకు, ఫోటోగ్రఫీకి, పుస్తక రచనకు, ఫిల్మ్ మేకింగ్‌కు, ప్రకృతిని పరిరక్షించాలనే ఉద్యమానికి ఒక బబలమైన స్ఫూర్తిగా నిలుస్తోంది. ఇక్కడ అడవి అంతర్గత చరిత్ర మిశ్రమం మారుతున్న కాలానికి తట్టుకుని నిలిచిన నిర్మాణాలు. ఇది అటవీ మార్గమా ? లేక ప్రకృతి తోలుబొమ్మల రంగస్థలమా ? ఎప్పుడైనా, ఎక్కడైనా చూడని అందం ఇక్కడ ఒక్కసారి తడిసి ముద్దవుతుంటే అతిశయోక్తి కాదు. ప్రతి యాత్రికుడికి, ప్రకృతి ప్రేమికుడికి, చరిత్ర ప్రియుడికి నల్లమల అటవీ ప్రాంతం అందాలు కళ్లకు కనిపించేలా ఉంటాయి. నల్లమల అటవీ ప్రాంతం అందాలను ప్రతిఒక్కరు సందర్శించి తిలకించాల్సిందే మరీ..





# వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రత పూజలు



**సింగరాయకొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త**
మండలంలోని పాత సింగరాయకొండ గ్రామంలో దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో మూడవ శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రత పూజలు వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి, రాజ్యలక్ష్మి, గోదాదేవి అమ్మవారు మూలవిరాట్లను ప్రత్యేక పుష్పాలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాజ్యలక్ష్మి అమ్మవారి విగ్రహాన్ని వేదికపై ప్రతిష్ఠించి, మహిళా భక్తులందరితో కలిసి సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని ఆలయ అర్చకులు మంత్రోచ్చారణలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ వ్రతంలో పాల్గొనేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్దసంఖ్యలో మహిళాభక్తులు తరలివచ్చారు. పూజానంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కృష్ణవేణి మాట్లాడుతూ, నేటి పౌర్ణమిని పురస్కరించుకొని దేవస్థానంలో వికానస మహామునికి పంచామృత అభిషేకం, గిరి ప్రదక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు ఉదయగిరి వెంకట శేషలక్ష్మి నరసింహస్వామి, ఉదయగిరిలక్ష్మీ నరసింహస్వామి అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష సహాయం

## - మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు



**సింగరాయకొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త**
హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కిందని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీమ్ అన్నారు. శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నుండి హజ్ యాత్రకు వెళ్లిన 72 మంది యాత్రికులకు గతంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున రూ.72 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. 2025 సంవత్సరానికి సంబంధించి విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండే యాత్రకు వెళ్లాలని యాత్రికులు కోరుకున్నా, వారి సంఖ్య తక్కువగా ఉండడంతో విమాన సర్వీసు రద్దయ్యిందని, దీంతో వారు హైదరాబాద్ నుంచే వెళ్లి యాత్ర పూర్తి చేశారని వివరించారు. అయినా ప్రభుత్వం హామీ మేరకు సహాయాన్ని అందించిందన్నారు. 2026లో హజ్ యాత్రికులు విజయవాడ నుండే బయలుదేరితే వారందరికీ కూడా అదే విధంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ముస్లింల సంక్షేమం పట్ల సీఎం చంద్రబాబుకు ఉన్న నిబద్ధతను గుర్తుచేస్తూ, గతంలో ఏ ముఖ్యమంత్రి ముస్లింల అభివృద్ధిపై అంతగా దృష్టి పెట్టలేదని ఆరోపించారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణాలు, సబ్సిడీలు, ఇమామ్, మోజన్‌లకు వేతనాలు, విదేశీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు వంటి పథకాలను అమలు చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు.

# చిరుకూరివారిపల్లిలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

## - ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఉగ్ర




**కనిగిరి, ఆగస్టు 8, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం చిరుకూరివారిపల్లి గ్రామంలో శుక్రవారం తెలుగు ప్రజల గర్వకారణమైన దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎన్టీఆర్ స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటపాటి జనార్ధన్, నాయకులు కొప్పలి సురేష్, ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగువారి ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా ప్రబలంగా చాటిన యుగపురుషుడు ఎన్టీఆర్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల టీడీపీ నాయకులు బొల్లా నరసింహారావు, యారవ ప్రసాద్‌రెడ్డి, పామూరు పట్టణ టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే రసూల్(కావేరి), మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతంగా నిర్వహించారు. ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పాలపర్తి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర



**పామూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**
పామూరు బాల సుబ్బయ్య నగర్ పాలపర్తి వెంకటేశ్వర్లు మేనకోడలు వివాహ వేడుకల్లో కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి రాధయ్య, కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు, సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, రాఘవ, పిడుగు శ్రీనివాసులు, ఆర్ఆర్ రఫీ, కావేరి రసూల్, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## వేములవారి వివాహ వేడుకలో పాల్గొన్న మెంట నరసింహారావు



**పామూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**
పామూరు కరెంట్ ఆఫీసు కాలనీ వద్ద జరిగిన వేముల వారి వివాహ వేడుకలో పాల్గొని వేముల రాజు దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలను టీడీపీ తెలుగు యువత పట్టణ అధ్యక్షులు మెంటా నరసింహారావు, అబ్బూరి శేషయ్య, వంకదారి వెంకటేశ్వర్లు, మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షులు షేక్ కాజా రహమతుల్లా, శేషం మోషేలు తెలిపారు. వేముల రాజు దంపతులను ఆశీర్వదించిన వారిలో పలువురు టీడీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

# వారంట్‌పై రౌడీ షీటర్ అరెస్ట్




**సింగరాయకొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త**
వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకుంటూ తిరుగుతున్న రౌడీషీటర్ తన్నీరు శివ మహేష్‌ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్సై బి మహేంద్ర తెలిపారు. శుక్రవారం ఓ ప్రకటన ద్వారా వివరాలు వెల్లడించారు. కోర్టు జారీ చేసిన వారంటు ఆధారంగా అతడిని అదుపులోకి తీసుకొని న్యాయమూర్తి ముందు హాజరుపర్చారు. అనంతరం అతడిని రిమాండ్‌కుతరలించారని ఎస్.ఐ చెప్పారు. పోలీసు అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఎవరైనా కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా ఉంటే, వారిపై కూడా ఇదే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకుని జైలుకు పంపనున్నట్లు స్పష్టం చేశారు.

# శ్రీవాసవీ అమ్మవారి ఆలయంలో ఘనంగా వరలక్ష్మి వ్రత పూజలు




**అద్దంకి ,ఆగస్టు 8, ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలోని శ్రీచక్ర సహిత శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణమాస 3వ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వరిని ప్రత్యేకపూజ, అమ్మవారి అభిషేకం, మండపారాధన, హోమం, అమ్మవారికి ప్రత్యేక ఆలంకరణలు చేశారు. సాయంత్రం 108 మంది మహిళలచే కుంకుమపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రత పూజలు అత్యంతవైభవంగా నిర్వహించారు.

## ఎంగిటి వారి గృహప్రవేశానికి ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్ హాజరు



**కనిగిరి, ఆగస్టు 8, ప్రభాతవార్త**
తాడేపల్లి మహానాడు కాలనీ రోడ్డు నెంబరు-16లో ఎంగిటి వెంకటేశ్వర్లు-శిరీష దంపతులు నిర్వహించిన నూతన గృహప్రవేశ వేడుకకు కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నూతనగృహ యజమానులకు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ.. మీ కొత్త ఇంట్లో సంతోషం, శాంతి, శ్రేయస్సు నిండి ఉండాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ముందుగా దద్దాల నారాయణయాదవ్‌ను దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల తిరుపతయ్య, నారాయణరావు, ఆంజనేయులు, ఎంగిటిపెద్దతిరుపతయ్య, గిద్దారోశయ్య, ఎంగిటి శ్రీనివాసులు, దిబ్బమడుగు గుంటేయ్య, నారాయణ, సైకంఏడుకొండలురెడ్డి, పొంకం చిన్న యోగయ్య (కత్తి), బోడే కొండారెడ్డి, సూరసాని వెంకట నారాయణరెడ్డి, సూరసాని పెద్దనారాయణరెడ్డి, ద్వారశాల వెంకటరెడ్డి, ముద్రబోయిన దుర్గారావు, పొట్లూరి కుమార్, ముంగమూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి చింతకుంట బజారువాసులకు ఊరట

## - పైపులైన్ మరమ్మత్తులు చేయించిన వార్డు అధ్యక్షుడు అచ్చల రవి



**కనిగిరి, ఆగస్టు 8, ప్రభాతవార్త**
కనిగిరి మున్సిపాలిటీకి చెందిన కొత్తూరు పరిధిలో గల చింతకుంట బజారులో గత వారం రోజులుగా మున్సిపాలిటీ వాటర్ పైపులైన్ డ్యామేజ్ కావడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షుడు అచ్చాల రవి తక్షణమే స్పందించి, ప్రొక్లైన్, జేసీబీలు సహాయంతో మరమ్మత్తులు చేపట్టాలని మున్సిపాలిటీ సిబ్బందిని కలిసి సమన్వయం కల్పించారు. ప్రజల అవసరాన్ని గమనించిన ఆయన తక్షణ చర్యలతో మరమ్మత్తులు త్వరితగతిన పూర్తయ్యాయి. దీని వల్ల చింతకుంట బజారు ప్రజలకు మళ్లీ స్వచ్ఛమైన మంచినీటి సరఫరా ప్రారంభమైందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యల పట్ల వార్డు అధ్యక్షుడి స్పందనను నివాసితులు ప్రశంసిస్తున్నారు.

# చేనేత కార్మికుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వ సహకారం

## - తెన్నేటి శిరీష



**చీరాల, ఆగస్టు 8, ప్రభాతవార్త**
జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చీరాల నియోజకవర్గం లోని దేవాంగపురి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ సతీమణి తెన్నేటి శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత కార్మికుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ, మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ వెంకట మురళి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్ర వర్మ, ఉగ్రనరసింహారెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్



**చీరాల, ఆగస్టు 8, ప్రభాతవార్త**
చీరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం ప్రజా దర్బార్‌ను శుక్రవారం నిర్వహించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యలను ఆయా శాఖల అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సుమారుగా 170 అర్జీలు రాగా పెన్షన్ 45, ఇళ్ల స్థలాలు 110, ఇతర సమస్యలు 15 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, గంజి పురుషొత్తం, జంగిలి రాముడు, కారంపూడి పద్మిని, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి



**సింగరాయకొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త**
స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని కనుమల్ల జాతీయ రహదారి అడ్డా రోడ్డు వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, టంగుటూరు మండలం వెలగపూడి గ్రామానికి చెందిన గుంతటి సింగయ్య (53), తండ్రి కోటయ్య అనే వ్యక్తి జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా, ఒంగోలు వైపు నుండి కావలి దిశగా వెళ్తున్న KA57F6393 నంబర్ ట్రావెల్స్ బస్సు అతడిని బలంగా ఢీకొట్టింది. బస్సు ఢీకొట్టిన ప్రభావంతో సింగయ్య మోసుకొస్తున్న బ్యాగు గాలిలో ఊడి, అతను రోడ్డుపై పడిపోయి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై బి.మహేంద్ర సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతోందని ఎస్సై బి. మహేంద్ర తెలిపారు.

# గుండ్లకమ్మ లాంటి జీవ నదులను కాపాడుకోవాలి



**అద్దంకి , ఆగస్టు 8, ప్రభాతవార్త**
గుండ్లకమ్మ లాంటి జీవ నదులను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై వుందని, మానవుని తప్పిదాలతో రోజు రోజుకు పర్యావరణం ప్రమాదంలో పడుతుందని బాపట్ల మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ నెల్లూరి ప్రసన్నకుమారి అన్నారు. గురువారం అద్దంకిలో జీవనది గుండ్లకమ్మ పరిరక్షణ అనే అంశంమీద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పర్యావరణ ప్రేమికులు మన్నం త్రిమూర్తులు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు అతివృష్టి, అనావృష్టిలను నిరోధించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతోపాటు జీవనదులను పరిరక్షించుకోవాలని అన్నారు. జ్యోతి చంద్రమౌళి మాట్లాడుతూ నల్లమలలో పుట్టిన జీవనది అయిన గుండ్లకమ్మ పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలలో నుండి 10మండలాల మీదుగా 225కిలోమీటర్ల ప్రవహించి, తూర్పు బంగాళాఖాతంలో కలుస్తుందన్నారు. నాటి గుండ్లకమ్మ నదికి, నేటి గుండ్లకమ్మ నదికి, పొంతనే లేదని, ఆయన అన్నారు. కొందరు స్వార్ధ పరుల అత్యాశలతో గుండ్లకమ్మ రూపు రేఖలే కోల్పోయిందన్నారు. మిత్రుడు మన్నం త్రిమూర్తులు గత 15సంవత్సరాలనుండి గుండ్లకమ్మను పరిరక్షించుకునే విషయంలో చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. అయితే అధికారులు గాని, పాలకులుగాని స్పందించడం లేదని, ఆయన అవేదన చెందారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు, పొల్యూషన్ కంట్రోల్, రివర్ కన్సర్వేషన్ యాజటేషన్ కమిటీ కన్వీనర్ మన్నం త్రిమూర్తులు, యు.దేవపాలన, మలాది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖమండపానికి మాగులూరి వారి విరాళం



**అద్దంకి , ఆగస్టు 8, ప్రభాతవార్త**
సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ నూతన ముఖమండపానికి జె.పంగులూరు మండలం ఆరికట్లవారిపాలెంకు చెందిన మాగులూరి దశరథ రామాంజనేయులు, ధర్మపత్ని లక్ష్మిలు 1,01,116లు ఆలయ ఎసి తిమ్మనాయుడుకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాగులూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వాడకం అదనపు లోడుకు 50 శాతం రాయితీ

## - డిసెంబరు 31వ తేది వరకు గడువు పొడగింపు
## - మార్చి నుండి జూన్ వరకు 2,982 మంది అదనపు లోడుకు చెల్లింపు
## - అద్దంకి డివిజన్‌లో 90 లక్షలు అదనపు లోడు డిపాజిట్ రాబడి
## - ఈఈ మస్తాన్‌రావు వెల్లడి

**అద్దంకి ,ఆగస్టు 8, ప్రభాతవార్త**
విద్యుత్ శాఖ అద్దంకి డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులు అదనపు లోడు డిపాజిట్‌లను 2982మంది చెల్లించారు. విద్యుత్‌శాఖ మార్చి 1 నుండి జూన్ 31 వరకు అదనపు లోడు ఫీజు చెల్లించేవారికి 50శాతం రాయితీ కల్పించింది. ఈ నేపద్యంలో 4నెలల కాలంలో 90లక్షల రూపాయలను అదనపులోడు డిపాజిట్ క్రింద వినియోగదారులు చెల్లించారు. అయితే ఆగష్టు 8నుండి ఈఏడాది డిసెంబరు 31వరకు అదనపు లోడు డిపాజిట్ చెల్లించేవారికి 50శాతం రాయితీ కొనసాగిస్తున్నట్లు ట్రాన్స్‌కో అద్దంకి డివిజన్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు తెలియజేశారు.

**అదనపు లోడు చెల్లింపు రాయితీ వివరాలు :**

| అదనపులోడు | పాత ధర | తగ్గింపు ధర | రాయితీ |
|---|---|---|---|
| 1 కిలో వాట్ | 2250 | 1250 | 1000 |
| 2 కిలో వాట్ | 4450 | 2450 | 2000 |
| 3 కిలో వాట్ | 6650 | 3650 | 3000 |
| 4 కిలో వాట్ | 8850 | 4850 | 4000 |
| 5 కిలో వాట్ | 11050 | 6050 | 5000 |

## సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి పాలకమండలి నియామక నోటిఫికేషన్ విడుదల



**అద్దంకి , ఆగస్టు 8, ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ పాలకమండలి నియామకం కొరకు దేవాదాయశాఖ కమీషనర్ నోటిఫికేషన్‌ను విడదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 56 ఆలయాల పాలకమండళ్ల నియామకం కొరకుఈ నోటిఫికేషన్ విడదల అయ్యింది. అందులోభాగంగా సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ పాలక మండలి నియామకం కొరకు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. మొత్తం పాలకమండలిలో 11మంది డైరెక్టర్‌లు వుంటారు. వీరిలో 50శాతం రిజర్వేషన్ నిబంధనలను పాటిస్తారు. అందులో మహిళ రిజర్వేషన్ కూడ ఉంటుంది. ఈ నెల 7వ తేదిన నోటిఫికేషన్ విడదలకాగ, ఆరోజు నుండి 20రోజులలోపు సింగరకొండలోని ఆలయ ఎసి కార్యాలయంలో అర్హులైన వారు తమ ధరఖాస్తులను సమర్పించాలని ఆలయ ఎసి తిమ్మానాయుడు తెలియజేశారు.

## కొండపి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు మంత్రి డోలా అభినందనలు

### - ఆసుపత్రిలో మహిళకు మొదటిసారి సిజేరియర్ డెలివరీ చేసిన వైద్యులు



**టంగుటూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**
కొండపి ఆసుపత్రి సీహెచ్‌సీ లో మహిళకు సిజేరియన్ డెలివరి చేసిన వైద్య బృందానికి మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అభినందనలు తెలిపారు. గురువారం నాడు కొండపి మండలం గుర్రపడియకు చెందిన సొంగా గౌతమి పురిటి నొప్పులతో ఆసుపత్రుల్లో చేరింది. సాధారణ కాప్పు కష్టంగా మారిన తరుణంలో వైద్యులు సిజేరియన్ డెలివరీ చేశారు. తల్లి, బిడ్డ సురక్షితంగా ఉన్నారు. ఈ సందర్భంగా గౌనకాలజిస్టు డాక్టర్ కే.నాగమణి, డాక్టర్ గీత, డాక్టర్ నిఖిల్, డాక్టర్ వరుణ్ తేజ్, ఆసుపత్రి సిబ్బందిని మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొండపి ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటిసారి సిజేరియన్ డెలివరీ చేయడం అభినందనీయమని ఇది ఆసుపత్రిలో అందుతున్న నాణ్యమైన వైద్య సేవలకు నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కావాల్సిన పరికరాలు ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పేదలు వైద్యం కోసం ఆర్ధికంగా చితికి పోకూడదనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి డోలా తెలిపారు.

# వల్లూరు హుండీ ఆదాయం రూ.23,47,024



**టంగుటూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**
టంగుటూరు మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వల్లూరమ్మ దేవస్థానం నందు హుండీ లెక్కించగా 133 రోజులకు గాను రూ.23,47,024, అమెరికా డాలర్లు 141 వచ్చాయని ఆలయ కార్యనిర్వహణాధికారి బి.రమేష్‌బాబు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు సీమెచ్ వేణుగోపాల్ పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు పోలీసు వారు, కరూర్ వైశ్యబ్యాంకు వల్లూరు సిబ్బంది, ఆలయ అర్చక స్వాములు సిబ్బంది పాల్గొన్నారు.

9-8Pg5 9th pg_9-8Pg5.qxd 8/9/2025 12:08 AM Page 1



# గాజా స్వాధీనానికి ఇజ్రాయెల్ కేబినెట్ ఆమోదం


## మరో కీలకమలుపు తిరిగిన యుద్ధం, నెతన్యాహు వ్యాఖ్యాలపై హమాస్ తీవ్ర స్పందన



**జెరూసలెం,ఆగస్టు 8:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య దాదాపు 23 నెలలుగా కొనసాగుతున్న యుద్ధం మరో కీలక మలుపు తిరిగింది. గాజా సిటీని పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకునేందుకు రూపొందించిన ప్రణాళికకు ఇజ్రాయెల్ భద్రతా క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం శుక్రవారం ప్రకటించింది. ఈ నిర్ణయంతో గాజాలో సైనిక కార్యకలాపాలు మరింత విస్తృతం కానున్నాయి. భద్రతా కేబినెట్ సమావేశానికి ముందు మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ప్రధాని నెతన్యాహు ఈ విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. మా భద్రతను పటిష్ఠం చేసుకునేందుకు, హమాస్‌ను పూర్తిగా తొలగించేందుకు, అక్కడి ప్రజలకు స్వేచ్ఛ కల్పించేందుకు గాజా మొత్తాన్ని నియంత్రణలోకి తీసుకోవాలని ఇజ్రాయెల్ భావిస్తోందని స్పష్టం చేశారు. అయితే, గాజాను శాశ్వతంగా అట్టిపెట్టుకునే ఉద్దేశం తమకు లేదని, అక్కడ ఒక భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసి, సరైన రీతిలో పాలించగల అరబ్ దళాలకు పాలనా బాధ్యతలు అప్పగిస్తామని నెతన్యాహు వివరించారు. నెతన్యాహు వ్యాఖ్యలపై హమాస్ తీవ్రంగా స్పందించింది. చర్చల ప్రక్రియను దెబ్బ తీసేందుకే ఆయన ఈ ప్రకటన చేశారని, యుద్ధం వెనుక ఉన్న ఆయన నిజమైన ఉద్దేశాలు ఇప్పుడు బయటపడ్డాయని హమాస్ ఒక ప్రకటనలో ఆరోపించింది. మరోవైపు, గాజాలో మానవతా సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతోంది. 2023 అక్టోబర్‌లో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 61,258 మందిపాలస్తీనియన్లు మరణించగా, 1,52,045 మంది గాయపడినట్లు గాజా ఆరోగ్య అధికారులు గురువారం తెలిపారు. ఇజ్రాయెల్ దిగ్బంధనం కారణంగా గాజాలో కరవు పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో యూఏఈ, జోర్డాన్, జర్మనీ, బెల్జియం, ఫ్రాన్స్ దేశాలు బుధ వారం 107 సహాయక ప్యాకేజీలను విమానాల ద్వారా గాజాలో జారవిడిచాయి. అయితే, భూమార్గాల ద్వారా పెద్ద ఎత్తున సహాయాన్ని అనుమతిస్తే తప్ప, ఈఎయిర్‌డ్రాప్స్ వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని ఐక్యరాజ్యసమితి అధికారులు పేర్కొంటున్నారు. మానవతా సహాయం అందించేందుకు వీలుగా జులై 27నుంచి గాజాలోని కొన్ని జన సాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సైనిక కార్యకలాపాలకు వ్యూహాత్మక విరామం పాటిస్తున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. డేర్ అల్‌బలా, అల్‌మవాసి, గాజా సిటీ వంటి ప్రాంతాల్లో ఈ విరామాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపింది.

# శృంగారానికి సమ్మతి వయసును తగ్గించే ప్రశ్నేలేదు..

## సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం



**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** శృంగార కార్యకలాపాలకు చట్టపరమైన అంగీకార వయసును 18 ఏళ్ల నుంచి తగ్గించే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తేల్చి చెప్పింది. కౌమార దశలో ఉండే ప్రేమ వ్యవహారాలను కారణంగా చూపి, ఈ వయసును తగ్గించాలన్న వాదనలను తీవ్రంగా వ్యతిరేకించింది. మైనర్ల రక్షణే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, ఈ విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేసింది. ఈ వయోపరిమితిని 18 నుంచి 16 ఏళ్లకు తగ్గించాలంటూ సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ చేసిన వాదనకు స్పందనగా ప్రభుత్వం ఈ విషయాన్ని కోర్టుకు తెలిపింది. మైనర్లను లైంగిక వేధింపుల నుంచి కాపాడేందుకు 18 ఏళ్ల వయోపరిమితి చాలా కీలకమని ప్రభుత్వం తన వాదనలో పేర్కొంది. ఈ నిబంధనను కఠినంగా, దేశవ్యాప్తంగా ఒకేలా అమలు చేయాలని నొక్కి చెప్పింది. ఒకవేళ ఈ వయసును తగ్గిస్తే, బాలల పరిరక్షణ కోసం దశాబ్దాలుగా చేసిన కృషి నీరుగారిపోతుందని, పోక్సో లైంగిక నేరాల నుంచి బాలల పరిరక్షణ చట్టం వంటి కఠిన చట్టాలు బలహీనపడతాయని ఆందోళన వ్యక్తం చేసింది. 18 ఏళ్ల లోపు వారికి లైంగిక అంగీకారంపై సరైన అవగాహన, పరిణతి ఉండవని, వయసు తగ్గింపు వారి సంక్షేమానికి పెను ముప్పుగా మారుతుందని కేంద్రం వివరించింది. యువతీ యువకుల మధ్య శృంగార భరిత ప్రేమ పేరుతో ఈ వయోపరిమితిని సవరించడం చట్టవ్యతిరేకమే కాక ప్రమాదకరం కూడా అని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి లిఖితపూర్వకంగా తెలియజేశారు. కౌమార వయసులో ఉన్నవారి మధ్య ఇష్టపూర్వక సంబంధాలను కూడా ప్రస్తుత చట్టం నేరంగా పరిగణిస్తోందన్న వాదనలపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతున్న నేపథ్యంలో కేంద్రం ఈ స్పష్టత నిచ్చింది. టీనేజ్ ప్రేమ వ్యవహారాల వల్ల యువకులు క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని, దీనివల్ల సామాజికంగా నష్టం జరుగుతోందని మార్పును కోరుతున్న వారు వాదిస్తున్నారు. అయితే, ప్రేమ పేరుతో బాల్య వివాహాలను ప్రోత్సహించే ప్రమాదం ఉందని, వయసు తగ్గింపును దుర్వినియోగం చేసే అవకాశం ఉందని ప్రభుత్వ ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.




## డయాబెటిస్‌పై భారతీయులకు అవగాహన తక్కువే!

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** భారతీయుల్లో మధుమేహంపై అవగాహన కాస్త తక్కువేనని తాజాసర్వేలు చెపుతున్నాయి. చాలామందికి తాము మధుమేహంతో బాధపడుతున్న విషయం తెలియదని, ఫలితంగా జాగ్రత్తలు తీసుకోవడం లేదని తేలింది. 2019లో లాన్సెట్ గ్లోబల్ హెల్త్ జర్నల్ ప్రచురించిన పరిశోధనాత్మక కథనం ప్రకారం 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఐదుగురిలో ఒకరు మధుమేహంతో బాధపడుతున్నారని పేర్కొంది. ఇందులో 40 శాతం మందికి తాము మధుమేహంతో బాధపడుతున్నట్లు అసలు తెలియకపోవడం విచారకరమని తెలిపింది. ఆరోగ్య స్పృహతో ముందుజాగ్రత్త చర్యగా బ్లడ్ షుగర్ స్థాయులను తరచూ పరీక్షించుకుంటున్న వారి సంఖ్య చాలా తక్కువని ఆందోళన వ్యక్తం చేసింది. ఇక, మధుమేహం బారిన పడిన విషయం తెలిసి జాగ్రత్తలు తీసుకుంటున్న వారి సంఖ్య కూడా తక్కువేనని, కేవలం 46 శాతం మంది తమ బ్లడ్ షుగర్ స్థాయులను నియంత్రణలో ఉంచుకోగలుగుతున్నారని తెలిపింది. ఆహారంలో మార్పులు, జాగ్రత్తల ద్వారా వారు మధుమేహాన్ని నియంత్రించుకుంటున్నారని వివరించింది. దాదాపు 60 శాతం మంది విజయవంతంగా బ్లడ్ షుగర్ స్థాయులను తగ్గించుకుని జీవక్రియకు సంబంధించిన వ్యాధుల ముప్పును దూరం పెట్టగలుగుతున్నారని లాన్సెట్ నివేదిక తెలిపింది. మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మధుమేహ బాధితులు ప్రతీ ఏడుగురిలో ఒకరు భారత్‌లోనే ఉన్నారని ఈ నివేదిక వెల్లడించింది. మధుమేహ బాధితులలో పురుషులు 19.6 శాతం, మహిళలు 20.1 శాతం ఉన్నారని లాన్సెట్ నివేదిక వెల్లడించింది. భారతీయుల్లో మధుమేహంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఈ నివేదిక తెలిపింది.

# 80యేళ్ల వృద్ధుడిని వలలో వేసుకున్న సైబర్ చీటర్

## రెండేళ్లపాటు రూ.8.7కోట్లు కొల్లగొట్టిన వైనం



**ముంబయి, ఆగస్టు 8:** ఆన్‌లైన్‌లో అపరిచితుల పట్ల ఎంత జాగ్రత్తగా ఉండాలో చాటిచెప్పే దారుణ ఘటన ముంబయిలో వెలుగుచూసింది. ఫేస్‌బుక్‌లో పరిచయమైన మహిళల ప్రేమ, సానుభూతి వలలో చిక్కుకున్న 80 ఏళ్ల వృద్ధుడు ఏకంగా రూ.8.7 కోట్ల వరకు పోగొట్టుకున్నారు. దాదాపు రెండేళ్ల పాటు 734 ఆన్‌లైన్ లావాదేవీల ద్వారా ఈ భారీ మోసం జరిగింది. చివరికి ఈ షాక్‌తో బాధితుడు ఆసు పత్రి పాలవ్వగా, ఆయనకు డిమెన్షియా ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. 2023 ఏప్రిల్‌లో బాధితుడైన వృద్ధుడు ఫేస్‌బుక్‌లో షార్వి అనే మహిళకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపారు. అయితే ఆమె యాక్సెప్ట్ చేయలేదు. కొద్దిరోజుల తర్వాత ఆమె నుంచే రిక్వెస్ట్ రావడంతో ఆయన ఇంకేమీ ఆలోచించకుండా యాక్సెప్ట్ చేశారు. అక్కడి నుంచి వాట్సాప్‌లో వారి సంభాషణలు మొదలయ్యాయి. తాను భర్త నుంచి విడిపోయానని, పిల్లల ఆరోగ్యం బాగోలేదని నమ్మబలికిన షార్వి, నెమ్మదిగా డబ్బు అడగడం ప్రారంభించింది. ఆమె మాటలు నమ్మిన వృద్ధుడు డబ్బు పంపడం మొదలుపెట్టారు. కొద్ది రోజులకే, షార్వి స్నేహి తురాలినంటూ కవిత అనే మరో మహిళ రం గంలోకి దిగింది. అసభ్యకర సందేశాలు పం పుతూ ఆమె కూడా డబ్బు డిమాండ్ చేసింది. ఆ తర్వాత, షార్వి సోదరినంటూ డైనాజ్ అనే మహిళ పరిచయమైంది. షార్వి చనిపోయిందని, ఆసుపత్రి బిల్లులు కట్టాలని కోరింది. పాత వాట్సాప్ చాట్‌లను చూపించి బెదిరించి డబ్బు గుంజింది. డబ్బు తిరిగి ఇవ్వాలని అడిగితే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది. చివరగా, డైనాజ్ స్నేహితురాలి నంటూ జాస్మిన్ కూడా సహాయం పేరుతో డబ్బు వసూలు చేసింది. ఇలా 2023 ఏప్రిల్ నుంచి 2025 జనవరి మధ్య కాలంలో బాధితుడు మొత్తం 734 లావాదేవీల ద్వారా రూ. 8.7 కోట్లు బదిలీ చేశారు. తన ఆస్తంతా అయిపో వడంతో కోడలి దగ్గర రూ.2లక్షలు అప్పు చేశారు. అయినా వేధింపులు ఆగకపోవడంతో తన కొడుకును రూ. 5లక్షలు అడిగారు. దాంతో ఆయనకు అనుమానం వచ్చింది. తండ్రిని నిలదీయగా అసలు విషయం బయటపడింది. తాను మోసపోయానని గ్రహించిన వృద్ధుడు తీవ్ర షాక్‌కు గురై ఆసుపత్రిలో చేరగా, వైద్యులు ఆయనకు డిమెన్షియా ఉన్నట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై గత నెల 22న సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ నలుగురు మహిళల పాత్రల వెనుక ఉన్నది ఒక్కరే అయి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# వెనిజులా అధ్యక్షుడిని పట్టిస్తే రూ.430కోట్లు రివార్డు!

**వాషింగ్టన్, ఆగస్టు 8:** అమెరికాలో డ్రగ్స్ వ్యాప్తిని, హింసను ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నారంటూ వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోపై అగ్రరాజ్యం మండిపడుతోంది. ఈ ఆరోపణలతో మదురోను అరెస్టు చేయాలని శత విధాలా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే మదురో అరెస్టుకు సహకరిస్తే ఏకంగా 50 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో దాదాపు 430 కోట్లు ముట్టజెబుతామంటూ సంచలన ప్రకటన చేసింది. డొనాల్డ్ ట్రంప్ ఫస్ట్ టర్మ్ లో ఈ నజరానా 15 మిలియన్ డాలర్లు ఉండగా జో బైడెన్ ప్రెసిడెంట్ అయ్యాక ఈ రివార్డును 25 మిలియన్ డాలర్లకు పెంచారు. తాజాగా ఈ మొత్తాన్ని 50 మిలియన్ డాలర్లకు పెంచుతున్నట్లు అమెరికా అటార్నీ జనరల్ పామ్ బాండీ ఎక్స్‌లో ఓ వీడియో పోస్టు చేశారు. 'అమెరికాలో డ్రగ్స్ వ్యాప్తికి, హింసను ప్రేరేపించేందుకు నికోలస్ మదురో ట్రెన్ డె అరాగువా, సినలో, కార్టల్ ఆఫ్ ది సన్స్ వంటి వాటిని వినియోగిస్తున్నారు' అని పామ్ బాండీ ఆరోపించారు. ఇప్పటివరకు నికోలస్ మదురోకు సంబంధించిన 7 టన్నుల కొకైన్ తో పాటు ఆయన సన్నిహితులకు సంబంధించిన 23 టన్నుల కొకైన్‌ను డ్రగ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ సీజ్ చేసిందని బాండీ వెల్లడించారు. వెనెజువెలా, మెక్సికోలలోని డ్రగ్ మాఫియాకు ఇదే ప్రధాన ఆదాయ వనరుగా మారిందన్నారు. ఫెంటెనిల్ స్మగ్లింగ్‌తో కూడా మదురోకు సంబంధాలున్నాయని బాండీ పేర్కొన్నారు. ఇప్పటికే 2020 మార్చిలో ఆయనపై దక్షిణ న్యూయార్క్ డిస్ట్రిక్ట్‌లో కేసులు నమోదైనట్లు చెప్పారు. కాగా, మదురోకు సంబంధించిన ప్రైవేట్ జెట్‌లు, తొమ్మిది వాహనాలు సహా 700మిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను అమెరికాలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ సీజ్ చేసింది.



## కాంగ్రెస్‌వన్నీ ఓటు బ్యాంకు రాజకీయాలే: అమిత్‌షా

**సీతామర్హి (బీహార్), ఆగస్టు 8 :** బీహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)ను వ్యతిరేకించడాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్రంగా తప్పుబట్టారు. కొన్ని పార్టీలు దేశప్రయోజనాల్ని పక్కన పెట్టి, ఓటు బ్యాంకు పాలిటిక్స్‌కు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఇదంతా జరుగుతోందని ఆయన విమర్శించారు. శుక్రవారం అమిత్ షా బీహార్‌లో పర్యటించారు. సీతామర్హిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ బీహార్‌లో ప్రతిపక్ష పార్టీలైన ఆర్జేడీ, కాంగ్రెస్‌లపై విరుచుకుపడ్డారు. చొరబాటుదారులు వారి ఓటు బ్యాంకు అని అందుకే ప్రతిపక్షపార్టీలు సర్‌ని వ్యతిరేకిస్తున్నాయని అమిత్ షా ఆరోపించారు. ఈ ఎస్ఐఆర్ అనే ప్రక్రియ దేశంలో మొదటి సారి జరగడం లేదని, ఈ విధానాన్ని మాజీ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించారని కేంద్ర మంత్రి చెప్పారు. బీహార్‌లో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. నేను ఇక్కడికి వచ్చేముందు నన్ను విలేకర్లు సర్ గురించి ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు. అయితే, దీని గురించి నేను ప్రజలను అడగాలనుకుంటున్నాను. మనం ఓటర్ల జాబితా నుండి వలసదారులను తొలగించకూడదా అన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ ఎవరిని రక్షించాలనుకుంటున్నారు బయటి నుండి వచ్చి బీహార్ ప్రజల ఉద్యోగాలు లాక్కునే బంగ్లాదేశీయులను మీరు రక్షించాలనుకుంటున్నారా, అంటూ అమిత్ షా ఆర్జేడీ టార్గెట్‌గా ప్రశ్నలు సంధించారు. అటు, కాంగ్రెస్ పైనా అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.



# తమిళనాడుకు సొంత విద్యావిధానం

## ఆవిష్కరించిన సిఎం స్టాలిన్!



**చెన్నై, ఆగస్టు 8:** కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు మధ్య హిందీ వివాదం కొనసాగుతున్న వేళ ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ శుక్రవారం తమ ప్రజల కోసం సొంతంగా రాష్ట్ర విద్యా విధానాన్ని ఆవిష్కరించారు. కేంద్రం తీసుకొచ్చిన జాతీయ విద్యావిధానానికి కౌంటర్‌గా ఆయన ఈ నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టబోతున్నారు. చెన్నైలోని అన్నా సెంటినరీ లైబ్రరీ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో స్టాలిన్ ఈ రాష్ట్ర విద్యావిధానాన్ని ఆవిష్కరించారు. కేంద్రం చెబుతోన్న త్రిభాషా సూత్రాన్ని తోసిపుచ్చుతూ ద్విభాషా అజెండాతో దీన్ని రూపొందించారు. ఈ ముసాయిదా పాలసీని రూపొందించేందుకు 2022లో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ మురుగేశన్ నేతృత్వంలో 14 మంది సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ గతేడాది తమ ప్రతిపాదనలను సిఎంకు అందించింది. దాన్ని పరిశీలించిన స్టాలిన్ సర్కార్ తాజాగా నూతన విద్యావిధా నాన్ని ఆవిష్కరించింది. మాతృభాషతో పాటు ఆంగ్లం, కృత్రిమ మేధ, సైన్స్ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చేలా ఈ స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించారు. అంతేకాదు నీట్ లాంటి ప్రవేశ పరీక్షలను తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కొత్త విద్యా విధానంలో ప్రవేశపరీక్షకు బదులుగా మార్కుల ఆధారంగా ప్రవేశాలు ఇవ్వాలని నిర్ణయించారు. 11, 12 తరగతుల మార్కుల ఆధారంగా ఆర్ట్స్, సైన్స్ వంటి కోర్సుల్లో యూజి ప్రవేశాలు కల్పించేలా కొత్త పాలసీలో ప్రతిపాదనలు చేశారు. త్రిభాషా సూత్రాన్ని తప్పనిసరి చేసే జాతీయ విద్యావిధానం అమలు విషయంలో కొంతకాలంగా కేంద్రం, తమిళనాడుల మధ్య వివాదం కొనసాగుతోంది. హిందీ భాషను తమపై బలవంతంగా రుద్దాలని కేంద్రం ప్రయత్నిస్తోందని స్టాలిన్ సర్కారు ఆరోపిస్తోంది. జాతీయ విద్యావిధానాన్ని అమలుచేయడం లేదన్న కారణంతో సమగ్ర శిక్ష పథకం కింద రాష్ట్రానికి అందాల్సిన రూ.2,152 కోట్ల నిధులను కేంద్రం మంజూరుచేయడం లేదని ఆరోపణలు చేసింది.



# భారత్‌తో ఎలాంటి వాణిజ్య చర్చల్లేవు

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పష్టీకరణ


**వాషింగ్టన్, ఆగస్టు 8:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారీగా సుంకాల భారాన్ని మోపారు. దీనికి భారత్ కూడా దీటుగా స్పందిస్తూ.. దేశంలోని రైతుల ప్రయోజనాలే ముఖ్యమని పేర్కొంది. ఈ క్రమంలో ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ విధించిన సుంకాల భారాన్ని చర్చలతో పరిష్కరించుకోవాలని భారత్ చూస్తోంది. అయితే, అందుకు అధ్యక్షుడు సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. టారిఫ్‌ల వివాదం పరిష్కారం అయ్యేవరకు న్యూఢిల్లీతో ఎలాంటి వాణిజ్య చర్చలు ఉండవని ఓవల్ కార్యాలయంలో ఓ వార్తా సంస్థ అడిగిన ప్రశ్నకు ట్రంప్ సమాధానమిచ్చారు.

**భారత్ వ్యూహాత్మక భాగస్వామి..**

ట్రంప్ వ్యాఖ్యలకు విరుద్ధంగా అమెరికా విదేశాంగ శాఖ మరో ప్రకటన చేసింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టామీ పిగోట్ విలేకరులతో మాట్లాడుతూ భారత్ అమెరికాకు వ్యూహాత్మక భాగస్వామి అని పేర్కొన్నారు. టారిఫ్‌ల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాల్లో ఉద్రిక్తత కొనసాగుతున్నప్పటికీ ఆ దేశంతో పూర్తి స్థాయి చర్చల్లో పాల్గొంటామన్నారు. వాణిజ్యం, రష్యా నుంచి చమురు కొనుగోలు వంటి విషయాల్లో ట్రంప్ స్పష్టంగా ఉన్నారన్నారు. దానికి ప్రతిస్పందనగానే ట్రంప్ నేరుగా చర్యలు తీసుకున్నారన్నారు. రష్యా నుంచి చమురు కొనొద్దన్న తన హెచ్చరికలను పట్టించుకోని భారత్‌పై ట్రంప్ భారీగా సుంకాలు విధించారు. ఇప్పటికే 25శాతం సుంకాలను విధించిన ఆయన దానిని 50 శాతానికి పెంచారు. పెంచిన 25 శాతం సుంకాలు ఈ నెల 27నుంచి అమలులోకి రానున్నాయి. అయితే, ట్రంప్ టారిఫ్‌లకు భారత్ కూడా దీటుగా స్పందించింది. దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే తమకు ముఖ్యమని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. అవసరమైతే ఆ భారాన్ని తామే మోస్తామన్నారు.

# విద్యార్థుల డేటాను ఇవ్వాల్సిందే

## భారత్‌కు ట్రంప్ సూచన



**వాషింగ్టన్, ఆగస్టు 8:** అమెరికా విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలను శ్వేత జాతీయులకు అనుకూలంగా మార్చేందుకు ట్రంప్ సర్కారు మరో చర్య తీసుకొంది. తమ విద్యార్థుల జాతి, లింగ, టెస్ట్ స్కోర్, గ్రేడింగ్ పాయింట్ల సగటు వివరాలను ఇక నుంచి అక్కడి విద్యా శాఖ ఇవ్వాల్సిందేనని ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. కాలేజీలు మైనారిటీ విద్యార్థులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయేమో గమనించేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నారు. కాలేజీల్లో అడ్మిషన్ల సమయంలో జాతిని పరిగణనలోకి తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ 2023లో అక్కడి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును విద్యాసంస్థలు బైపాస్ చేస్తున్నాయనే ఆరోపణలు న్నాయి. ఆ తీర్పును అమలు చేయాలంటూ ఎప్పటి నుంచో చేస్తున్న అమెరికాలోని సంప్రదాయవాదుల డిమాండ్‌కు అనుకూలంగా ఈ నిర్ణయం తీసుకొన్నారు. విద్యాసంస్థల్లో వామపక్ష భావజాల నియంత్రణకు తీసుకొంటున్న చర్యల్లో దీనిని భాగంగా చూస్తున్నారు.

జాతి ఆధారంగా అడ్మిషన్లు ఇచ్చే చాలా విశ్వవిద్యాలయాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపిస్తుందని అక్కడి న్యాయనిపుణులు చెబుతున్నారు. దీనిపై యేల్ లా స్కూల్ ప్రొఫెసర్ జస్టిస్ డ్రైవర్ మాట్లాడుతూ ట్రంప్ కార్యవర్గం విద్యావ్యవస్థపై చేస్తున్న దాడిలో ఇది మరో వినాశకర పరిణామం అని అభివర్ణించారు. అమెరికా విద్యా సంస్థల్లో బ్లాక్, బ్రౌన్ వర్ణ విద్యార్థులు చేరకుండా అణచివేసేందుకు తీసుకొం టున్న చర్యగా పేర్కొన్నారు. ఆ విద్యార్థులను చేర్చుకోకుండా యూనివర్సిటీలను బెదరించడానికి దీనిని ట్రంప్ కార్యవర్గం వాడుకొంటుందన్నారు. ఇప్పటికే అమెరికా కాలేజీలు, విశ్వవిద్యాలయాలపై ట్రంప్ తీసుకున్న చర్యలను కోర్టుల్లో సవాల్ చేశారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం కేసులో ఇదే జరిగింది. తాజాగా గురువారం జారీ చేసిన మార్గదర్శకాలతో అక్కడి విద్యాశాఖకు స్కూళ్లు, ఇతర విద్యా సంస్థలపై బలమైన నియంత్రణలను కట్టబెట్టినట్లయింది. ఇప్పటికే ఉన్నతవిద్య కోసం అక్కడి ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్ తీసుకొన్న అంతర్జాతీయ విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సరికొత్త నిబంధనల కారణంగా వారికి వీసాల జారీలో తీవ్ర జాప్యం చోటుచేసుకొంది. దీంతో ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమైనా తాము తరగతులకు వెళ్లలేకపోతుండటంపై పలువురు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

# సంక్షిప్తంగా..

## ప్రధాన తంత్రికే నేలమాళిగ తెరిచే నిర్ణయం..

**తిరువనంతపురం,ఆగస్టు 8:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కేరళలోని శ్రీపద్మనాభస్వామి ఆలయంలో అత్యంత రహస్యమైన 'నేల మాళిగ' తెరిచే అంశం మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత తెరపైకి వచ్చిన ఈ వివాదంపై తుది నిర్ణయం తీసుకునే కీలక బాధ్యతను ఆలయ తంత్రికే (ప్రధాన పూజారి)అప్పగించారు. దీంతో ఈ మిస్టరీ వీడుతుందా లేదా అనే ఉత్కంఠ మళ్లీ మొదలైంది. తిరువనంతపురంలో ఆలయపాలక మండలి, సలహా మండలి సంయుక్త సమావేశం జరిగింది. ఈసమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధినెలమాళిగ అంశాన్ని ప్రస్తావించారు. 2020లోసుప్రీంకోర్టు దీనిపై నిర్ణయం తీసుకునే అధికారాన్ని కమిటీలవిచక్షణకే వదిలేసినా, ఇప్పటివరకు ఎలాంటి ముందడుగుపడలేదని ఆయన గుర్తుచేశారు. అయితే, ఈ కీలక సమావేశానికి ఆలయతంత్రి గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో, కమిటీలు ఈ సున్నితమైన విషయంపై తుది నిర్ణయాన్ని తంత్రికే వదిలేశాయి.

## చేయని నేరానికి 20 యేళ్లు జైల్లో..




**మెల్‌బోర్న్, ఆగస్టు 8:** కడుపున పుట్టిన నలుగురు పిల్లలను కడతేర్చిందన్న నేరారోపణలపై 20 యేళ్లుగా జైలు జీవితం గడిపిన ఓ మహిళకు 2 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్లు (రూ. 11 కోట్లు) పరిహారంగా ఇచ్చేందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ కేసులో ఆమె నిర్దోషి అని తేలడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. న్యూసౌత్ వేల్స్‌కు చెందిన కాథ్లీన్ ఫోల్బిగ్ (58)కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. 1989-99 మధ్య కాలంలో ఆ నలుగురూ ఆకస్మికంగా మృతి చెందారు. కన్నతల్లే వారిని హత్య చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం, పిల్లల పెంపకం, కష్టాలపై కాథ్లీన్ ఫోల్బిగ్ తన డైరీలో రాసుకున్న రాతలు, ఇతరత్రా సాక్ష్యాల ఆధారంగా 2003లో ఆమెకు 30 యేళ్ల జైలు శిక్ష విధించింది. తాను ఏ తప్పు చేయలేదని ఆమె న్యాయపోరాటం చేశారు. ఆమె పిల్లలు నలుగురూ సహజ కారణాలతోనే మరణించి ఉంటారని శాస్త్రీయ ఆధారాలు తేల్చాయి.

## కొత్త ఆదాయపు పన్ను బిల్లుపై విపక్షాల అభ్యంతరం




**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ఆరు దశాబ్దాలుగా అమలులో ఉన్న ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఆదాయపు పన్ను నూతన బిల్లు 2025ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. అయితే ఈ బిల్లును తాజాగా కేంద్ర ప్రభుత్వం ఉపసం హరించుకున్నట్లు తెలుస్తోంది. దీన్ని అప్‌డేట్ చేసి మళ్లీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ కథనాలు వెల్లడించాయి. ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లును ఈ యేడాది ఫిబ్రవరి 13న కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించారు. ఈ కమిటీ దీన్ని అధ్యయనం చేసి జులై 21న తమ నివేదికను పార్లమెంట్‌కు సమర్పించింది.

# ట్రంప్‌ను ఎలా డీల్‌చేయాలో మోడీకి సలహా ఇస్తా: నెతన్యాహు



**జెరూసలెం,ఆగస్టు 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఎలా వ్యవహరించాలనే అంశంపై భారత ప్రధాని నరేంద్ర మోదీకి కొన్ని సూచనలు ఇవ్వగలనని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఇద్దరూ తనకు అత్యంత సన్నిహితులని పేర్కొంటూ, ఈ విషయంలో తాను సహాయపడగలనని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్న భారతజర్నలిస్టుల బృందంతో మాట్లాడుతూ నెతన్యాహు ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఇద్దరూ నాకు మంచి స్నేహితులు. ట్రంప్‌తో డీల్ చేసే విషయంలో మోదీకి కొన్ని సలహాలు ఇవ్వాలనుకుంటున్నాను. అయితే, ఆ విషయాలను నేను బహిరంగంగా కాకుండా పర్సనల్ గా చెబుతాను అని స్పష్టం చేశారు. త్వరలోనే తాను భారత్‌లో పర్యటించాలని ఆశిస్తున్నట్లు కూడా నెతన్యాహు తన మనసులోని మాటను బయట పెట్టారు.

09-08pg6exHMNWJQE 10 pg_09-08pg6exHMNWJQE.qxd 8/9/2025 12:15 AM Page 1



# దాల్ మిల్ సూరి పై పిడి యాక్ట్ నమోదు

## జిల్లా వ్యాప్తంగా 36 కేసులు: ఎస్పీ వి.రత్న



వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ వి ర త్న

**పుట్టపర్తి, ఆగస్టు 08, ప్రభాతవార్త** వివిధ వ్యాపారాల పేరుతో కోట్లాది రూపాయలు మోసాలకు పాల్పడినందున దాల్మిల్ సూరి అతని సోదరుడు పాండులపై కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ విరత్న పేర్కొన్నారు. ఇప్పటికే వీరు పాల్పడ్డ మోసాలపై బాధితులు ఒక్కొక్కరు వచ్చి ఫిర్యాదులు చేస్తుండంతో వీరి మోసాలు బయటపడ్డాయి. కోట్లాది రూపాయలు మోసాలకు పాల్పడడమే కాక ఆర్థిక నేరాలకు పాల్పడినట్లు తెలియజేశారు. దీనితో దాల్ మిల్ సూరి పై కలెక్టర్ ఉత్తర్వులు మేరకు పిడి యాక్ట్ కూడా నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డి.ఎస్.పివిజయ కుమార్తో కలిసి ఎస్పీ విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. దాల్ మిల్ సూరి అలియాస్ మొరంశెట్టి సురేష్ అలియాస్ సురేష్ కుమార్ అలియాస్ ఎం.సురేష్ అలియాస్ సూరి, తండ్రి వెంకటరామప్ప, అనే వ్యక్తి వృత్తిరీత్యా వృత్తి దాల్ వ్యాపారం చేసుకుంటూ ధర్మవరం రోడ్డు, కొత్తచెరువు గ్రామంలో నివాసం ఉంటున్నాడన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే, కాక వివిధ రాష్ట్రాలలో నేరాలు, మోసాలు, భూమి అక్రమాలు, దోపిడీ, వైట్ కాలర్ నేరాలు, ఎస్సీ, ఎస్టీకులాల వారిపై దౌర్జన్యాలు మరియు అనేక పౌర మరియు ఆర్థిక వివాదాలలో అనేక కేసులు నమోదయాయ అన్నారు. అతని నేరపూరిత వైఖరి కారణంగా సాధారణ ప్రజల మరియు అమాయక గ్రామస్తుల ప్రాణాలకు ముప్పు ఉందన్నారు. దాల్ మిల్ సూరి పాల్గొంటున్న నేర కార్యకలాపాలు సమాజానికి చాలా హానికరం మరియు అతను సమాజంలో స్వేచ్ఛగా తిరుగుతుంటే అది చట్టాన్ని గౌరవించే పౌరులు , అమాయక సాధారణ ప్రజల మనస్సులలో భయాందోళనలను సృష్టిస్తున్నట్లు తెలియజేశారు. దాల్ మిల్ సూరి, అతని అనుచరులు హింసాత్మక, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. తన చర్యల ద్వారా అతను బూట్ లెగర్లు, దోపిడీదారులు, మాదకద్రవ్యాల నేరస్థులు, గూండాలు, అనైతిక రవాణా నేరస్థులు మరియు భూ కబ్జాదారుల చట్టం, 1986 లోని తిశి సెక్షన్ 2 లోని క్లాజ్ (జి)లో నిర్వచించబడిన "గూండా" గా వ్యవహరిస్తూ ఉన్నాడన్నారు. ఇప్పటివరకు అతను, 36, కేసులు మరియు అనేక సివిల్ మరియు నగదు లావాదేవీలలో పాల్గొన్నట్లు తెలియజేశారు. పైన పేర్కొన్న అన్ని క్రిమినల్ కేసులలో దాల్ మిల్ సురేష్ మరియు అతని అనుచరులు కోర్టులలో బెయిల్ పొంది స్వేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. దాల్ మిల్ సురేష్ అనే వ్యక్తి తన వ్యాపార వ్యూహాలతో అప్పు మీద ఆహార ధాన్యాల హోల్సేల్ వ్యాపారం చేస్తూ, అమాయక రైతులను / సన్నకారు వ్యాపారులను మోసం చేశాడు, వారి భారీ మొత్తాలను దోచుకున్నాడన్నారు.

# ఇనామ్ గ్రామాల సమస్యలు పరిష్కరిస్తాం :
## మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ.ఆగస్టు 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సెటిల్ చేయని 70 ఎస్టేట్, 60 ఇనామ్ గ్రామాలు ఉన్నాయని.సంబంధిత భూ సమస్యలపై రానున్న సమావేశాల్లో నిర్ణయాలు తీసుకుంటామని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చేందుకు ఉద్దేశించిన నాలా చట్టాన్ని రద్దు చేస్తూ రూపొందించిన బిల్లుపై మంత్రి మండలి చర్చించామన్నారు. సిఎం ఆదేశాలతో నాలా రద్దు ముసాయిదా బిల్లులపై సుదీర్ఘ కసరత్తు చేసి పకడ్బందీగా రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఫ్రీ హోల్డ్ భూముల విషయంపై పూర్తి స్థాయిలో చర్చిస్తున్నామన్నారు. బలహీనవర్గాలకు నష్టం జరగకుండా అదే విధంగా అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేలా ఇక విధానపరమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఇందుకు సంబంధించి అక్టోబరు 2లోగా నిర్ణయం తీసుకోవాలని అనుకున్నామని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 13 నెలల్లోనే రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలో పలు రకాల సంస్కరణలు చేపట్టిందని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అర్బన్ మ్యూటేషన్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వెంటనే అందిస్తున్న విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గుంటూరుకు చెందిన ఆలపాటి సుధాకర్ ఆయన భార్య ఆలపాటి నాగ లీలావతికి దాఖలు దస్తావేజు ట్రాన్స్ ఫర్ చేసిన విధానాన్ని పరిశీలించి, వారికి సర్టిఫికేట్ను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా నాలుగు రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అర్బన్ మ్యూటేషన్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని సులభతరమైన విధానాలను అవలంబించి తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తుందన్నారు. మద్యం కుంభకోణంలో వైసిపి నాయకులు రూ.2 వేల నోట్లను 2024 వరకు తీసుకున్నారని ఆరోపించారు. వెంకటేష్ నాయుడు మద్యం కుంభకోణంలో రూ.2 వేల నోట్లు మార్పిడి చేసింది నిజమేనని సిట్ తేల్చిందన్నారు. మద్యం కుంభకోణం తరువాత కూడా రూ.2 వేల నోట్లు చలామణిలో ఉన్నాయని తెలిపారు. వైసిపి నాయకులు బంగారం ఎక్కడ కొనుగోలు చేశారనే అంశంపై విచారణ జరుగుతోందన్నారు. సాంకేతిక యుగంలో కూడా రూ.లక్ష కోట్ల వరకు లావాదేవీలు నగదు రూపంలో జరిగాయంటే ఎంత పెద్ద ఎత్తున అవినీతి జరిగిందో చెప్పవచ్చన్నారు.

# మహాలక్ష్మిగా దుర్గమ్మ అనుగ్రహం
## - వేదోక్తంగా పవిత్రోత్సవాలు


చూడముచ్చటైన అలంకరణతో దుర్గమ్మ ఆలయం

**ఇంద్రకీ లాద్రి, ఆగ స్టు 8, ప్రభాత వార్త** శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా దుర్గమ్మవారు శ్రీ వరలక్ష్మి దేవిగా అభయ ప్రధానం చేశారు. శుక్రవారం నాడు ఉదయం 9.30గంటలకు భక్తులకు దర్శనం ప్రారంభయింది. శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ఏకాంతంగా నిర్వహించారు.

**- వేదోక్తంగా పవిత్రోత్సవాలు :** దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం పవిత్రోత్స వాలు కార్యక్రమాన్ని జరిపారు. శ్రీ అమ్మవారికి, ఉపాలయంలోని శ్రీ స్వామి అమ్మవార్లకు సమర్పించే పవిత్రాలను ఊరేగింపుగా మంగళవాయిద్యాలతో శ్రీ అమ్మవారి చెంతకు తీసుకొచ్చి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధ్వజస్థంభంకు, శ్రీ అమ్మవారికి, ఉపాలయాల్లోని మూర్తులకు పవిత్రాలు సమర్పించారు. ఈ ఉత్స వాలకోసం ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష, పరోక్ష ఆర్జితసేవలు ఈనెల 10 వరకు నిలిపేస్తామని ఇఓ తెలిపారు.

**- ఈనెల 22న సామూహిక వరలక్ష్మి వ్రతాలు:** ఈనెల 22న సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తామని ఇఓ తెలిపారు. ఉదయం 7 నుండి 9 వరకు రు.1500 ఉభయ రుసుము చెల్లించిన ఆర్జిత సేవా భక్తులు పాల్గొనాలన్నారు. భక్తులకు ఉచిత ప్రసాదం కిట్లు అందిస్తామన్నారు. వ్రతం అనంతరం రు.300 క్యూలైన్లో దర్శనానికి అనుమతిస్తామన్నారు. అలాగే ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఉదయం 10 నుండి 11.30 వరకు నిర్వహిస్తామని భక్తులకు ఉచితంగా ఈవ్రతంలో పాల్గొనే అవకాశం వుందన్నారు. ఉచిత సామూహిక వ్రతాల్లో పాల్గొనే భక్తులు ముందుగా ఆగస్టు 18 నుండి ఆలయంలోని టోల్ఫ్రీ కౌంటర్లో దరఖాస్తులు తీసుకుని తమ వివరాలు పూర్తి చేసి అందించాలన్నారు. ఒక దరఖాస్తుకు ఒక్క మహిళకి మాత్రమే పాల్గొనే అవకాశం వుంటుందన్నారు. పాల్గొన్న మహిళలకు ప్రసాదం కిట్లు అందిస్తామన్నారు. వ్రతం అనంతరం రు.100 దర్శనం క్యూలైన్లో వెళ్ళి శ్రీ అమ్మవారిని దర్శించుకోవాలన్నారు.


దాతలకు దుర్గమ్మ జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

**-క్యూలైన్లన్నీ ఉచితమే:** శుక్రవారం నాడు భక్తులరద్దీ ఎక్కువగా వుండడంతో ఇఓ రద్దీ తగ్గే వరకు అన్ని క్యూలైన్లు ఉచితమేనని ఆదేశాలివ్వడంతో క్యూలైన్లలో భక్తులు త్వరితంగా దర్శనం చేసుకున్నారు. భక్తులకు క్యూలయిన్లలో ఉచితంగా మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు.

**-- గిరి ప్రదక్షణలో మార్పు:** శనివారం శ్రావణమాసం పౌర్ణమి సందర్భంగా నిర్వహించబోయే గిరి ప్రదక్షణలో
శ్రీ స్వామి అమ్మవార్ల రథం మాత్రమే గిరి ప్రదక్షణ జరుగుతుందని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. శ్రీ స్వామి అమ్మవార్లకు పవిత్రోత్స వాలు నిర్వహిస్తున్న సందర్భంగా శ్రీ స్వామి అమ్మవార్లను ఆలయంలోనే వుంచి పూజాదికాలు నిర్వహిస్తామని తెలిపారు.

# ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తాం
## పోలీసులను అడ్డుపెట్టు కొనే స్థాయికి దిగజారం: జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత

**పులివెందుల , ఆగస్ట్ 8,ప్రభాత వార్త :** డైరెక్షన్ రాజకీయాలు చేసేది వైకాపా పార్టీని అని, పులి వెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలో పోలీసులను అడ్డు పెట్టుకోవాల్సి న అవసరం లేదని, దౌర్జన్యాలకు బెది రింపులకు పాల్పడి రాజకీ యాలు చేయడం వైయస్ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య అని జగన్ సొంత చెల్లెలు సునీతను,చిన్నమ్మ సౌభాగ్యమ్మలు కూడా చంపుతారు ఏమో నన్న భయంతో పులివెందులకు కూడా పోలేక పోతున్నారు అని మేము ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు నిర్వహించాలని చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.గతంలో లాగా మేము నామినేషన్లు వేయడానికి వచ్చిన వారిని బెదిరించి నామినేషన్ పత్రాలు చించలేదన్నారు.పోలీసులను సతీష్ రెడ్డి, అవినాష్ రెడ్డి ల మాదిరిగా అసభ్యంగా మాట్లాడి భయ భ్రాంతులకు గురి చేయలేన్నారు. పులివెందులలో 2019 లో వచ్చిన మెజారిటీ 2024 సాధారణ ఎన్నికల్లో జగన్ కి వచ్చిన మెజారిటీ ఎంతో గమనించాలన్నారు. జడ్పీటీసీ రూరల్ పరిధిలో కేవలం 10601 ఓట్లలో వచ్చిన మెజారిటీ 3400 మాత్రమే అన్నారు.రెవెన్యూ, పోలీసులను బెదిరిస్తు ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నది వైసిపి నే అన్నారు. గతంలో తప్పుడు కేసులు పెట్టారు. గత పాలనలో పింఛన్లు, సంక్షేమ పథకాలు టీడీపీకి కార్యకర్తల కు ఇవ్వలేదన్నారు.ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి అవినాష్ మాట్లాడడం దయ్యాలు వేదాలు వర్ణించినట్టుగా ఉందన్నారు. వైసీపీ అరాచకాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందనీ, 40 ఏళ్లుగా అన్ని పదవులలో ఉండి కూడా మంచినీళ్ళు కూడా ప్రజలకి ఇవ్వలేని పరిస్థితులు ఉన్నారన్నారు. ప్రజల అమాయకులు కాదని చంద్రబాబు నాయుడు చేసే అభివృద్ధిని చూసి ఓటు వేస్తారన్నారు. ఓటమి భయంతోనే వైసిపి నాయకులు అలా టీడీపీ పై అనుచిత ఆరోపణలు చేస్తున్నారన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో గత ఐదేళ్లలో అభివృద్ధి పనులు చేయని ప్రభుత్వానికి కాకుండా వచ్చిన ఏడాదిలోనే మేము చేసిన అభివృద్ధిని చూసి సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, టిడిపి నాయకులు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎఎస్ఆర్ జిల్లాలో పాఠశాలల అభివృద్ధికి రూ.45.02 కోట్లు
## - గిరిజన స్కూళ్ల అభివృద్ధికి మంత్రి లోకేష్ చొరవ



**విజయవాడ, ఆగస్టు 8ప్రభా తవార్తప్రతి నిధి:** రాష్ట్ర విద్యారం గంలో దశాబ్దా లుగా వేళ్లూను కున్న సమస్యలను పరి ష్కరించేందుకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రాని క్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారు. విద్యాశాఖను సవాల్ గా స్వీకరించిన లోకేష్ గత ఏడాదికాలంగా విప్లవాత్మక సంస్కరణలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులు అనునిత్యం పడుతున్న ఇబ్బందులను వివిధ ప్రసార సాధనాల ద్వారా తెలుసుకున్న లోకేష్... వారి సమస్యల శాశ్వత పరిష్కారానికి నడుంకట్టారు. గిరిజన ప్రాంతాలలో నూరుశాతం శాశ్వత భవనాలను ఏర్పాటు చేయాలని సంకల్పించారు. మంత్రి నారా లోకేష్ చొరవతో మారుమూల ప్రాంతమైన అల్లూరు సీతారామరాజు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం రూ. 45.02కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం తాజాగా జి.ఓ నెం.264ని విడుదల చేసింది. ఇందులో ఇప్పటివరకు భవనాలు లేని, పూర్తిగా నూతన భవనాలు అవసరమైన 286 పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణానికి 85పాఠశాలల్లో మేజర్, మైనర్ మరమ్మతుల కోసం మొత్తంగా రూ. 45.02కోట్లు కేటాయించారు. ఈ పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా మంత్రి లోకేష్ ఆదేశాలు జారీచేశారు. గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలపై ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది.

# వేలాది మంది ప్రయాణికులకు ఉచితంగా ఆహారం, మంచినీళ్లు పంపిణీ
## మరోసారి దాతృత్వాన్ని చాటుకున్న గుంతకల్లు రైల్వే డివిజన్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 8,ప్రభాతవార్త** నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ బాగల్ కోట్ నుంచి బుధవారం మైసూర్కు బయలుదేరిన బసవ ఎక్స్ప్రెస్లో యాంత్రిక లోపం ఏర్పడడంతో దాదాపు 15గంటల ఆలస్యంతో గుంతకల్లుకు చేరుకుంది. డివిజనల్ ఉన్నతాధికారులు సమావేశ మందిరం నుంచి ఎప్పటికప్పుడు ఇస్తున్న సలహా, సూచనలతో సీనియర్ డిఓఎం శ్రావణ్కుమార్,సీనియర్ డిసిఎం మనోజ్,ఏసిఎం ధనుంజయ కుమార్సింగ్లు సకాలంలో సమయస్ఫూర్తితో స్పందించి తమ తమ సిబ్బందితో సమన్వయంతో పనిచేయడంతో అగ్రహారాలు కోపోద్రిక్తులైన ప్రయాణికులను ఓర్పు, ఓదార్పు,సహనంతో సర్దిచెప్పి గుంతకల్లు నుంచి మైసూర్కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రిలీఫ్ ట్రైన్లో సాగనంపారు. ఈ నెల 5 నుంచి మైసూర్-బాగల్కోట్-మైసూర్ మధ్య తిరిగే నెంబర్ 17307-08 బసవ ఎక్స్ప్రెస్ రైలుకు చెందిన ఎస్-8 బోగీలో యాంత్రిక లోపం ఏర్పడటంతో రైలు లోకో పైలెట్లు ఎంతగా ప్రయత్నించినా గరిష్ట వేగం 50కి.మీల వేగానికి చేరుకోగానే రైలు ముందుకు సాగలేని పరిస్థితి. తిరుగు ప్రయాణంలో ఈ విషయాన్ని నిర్ధారించుకున్న షోలాపూర్ సిఅండ్డబ్ల్యూ సిబ్బంది పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో షోలాపూర్ సిఅండ్డబ్ల్యూ సీనియర్ డిఎంఇ గుంతకల్లు,బెంగళూరు,మైసూర్ డివిజన్ల సిఅండ్డబ్ల్యూ డిఎంఇలకు ముందస్తు సమాచారం ఇచ్చారు. రైల్వే సిబ్బంది నానా అవస్థలతో ప్రయత్నించి ఆదోని వరకు తీసుకొచ్చారు. నానా అవస్థలు పడి ఎట్టకేలకు ప్రయాణికులను ప్రత్యేక కోచింగ్ స్పెషల్స్లో బసవ ఎక్స్ప్రెస్ ప్రయాణికులు గురువారం సాయంత్రం గుంతకల్లుకు చేర్చారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సీనియర్ డిఓఎం శ్రావణ్ కుమార్, సీనియర్ డిసిఎం మనోజ్, ఏసిఎం ధనుంజయ కుమార్ సింగ్లు తమ తమ సిబ్బందితో ఆవేశంలో ఉన్న ప్రయాణికులకు సర్దిచెప్పేందుకు శాయశక్తుల ప్రయత్నించి సఫలీకృతులయ్యారు. మానవత్వం, సామాజిక బాధ్యతతో ప్రయాణికులకు ఉచితంగా ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్తో పాటు ధర్మవరం స్టేషన్లో రాత్రి భోజన ఏర్పాట్లను సైతం చేశారు.

# రాఖీ పండుగ సందర్భంగా మాజీ సిఎం జగన్ శుభాకాంక్షలు



**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాఖీ పండుగ సందర్భంగా రాష్ట్రంలో ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు.. ప్రతి ఒక్క పాపకు, ప్రతి ఒక్క మహిళకు మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. రక్షాబంధనం అన్నది ఆత్మీయతలు, అనురాగాల పండుగ అని.. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, రక్షణపరంగా.. మహిళలకు ఎప్పుడూ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలందరి దేవుడి ఆశీస్సులు, చల్లని దీవెనలు ఎల్లకాలం లభించాలని కోరుకుంటున్నానని వైఎస్ జగన్ తన సందేశంలో పేర్కొన్నారు.

# శ్రీసిటీ పదహారేళ్ల ప్రగతి ప్రస్థానం
## 45 వేల కోట్ల పెట్టుబడులు, 31 దేశాలకు చెందిన 240, పరిశ్రమల్లో సుస్థిర అభివృద్ధి

**సత్యవేడు, ఆగస్టు 8 ప్రభాతవార్త:** భారతదేశ పారిశ్రామిక నమూనాను మార్చి ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన శ్రీసిటీ దిగ్విజయంగా తన 17 సంవత్సరాల ప్రయాణాన్నిపూర్తి చేసుకుంది. ఆంధ్రప్రదేశ్లోని వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష నుంచి పుట్టిన శ్రీసిటీ, అనతికాలంలోనే ప్రపంచ స్థాయి పారిశ్రామిక మౌలిక వసతులతో, అత్యధిక పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షిస్తూ దేశంలోని వివిధ పారిశ్రామికనగరాల్లో అగ్రగణ్యంగా నిలిచింది. ఆంధ్ర-తమిళనాడు సరిహద్దులో తిరుపతి జిల్లాలో 2008, ఆగస్టు 8న ప్రారంభించబడిన శ్రీసిటీ, 8 వేల ఎకరాల విస్తీర్ణంలో భారతదేశంలో అతి పెద్ద ఏకీకృత వ్యాపార నగరం(ఇంటర్గేటెడ్ బిజినెస్ సిటీ) ఈ పారిశ్రామిక కేంద్రం దాదాపు 45 వేల కోట్ల పెట్టుబడులతో 240, ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలకు నిలయమైంది. 35 జపనీస్ కంపెనీలకు ఆతిథ్యం ఇస్తూ దేశంలో రెండవ అతి పెద్ద జపనీస్ పెట్టుబడుల గమ్యస్థానంగా నిలిచింది. తన ప్రయాణంలో శ్రీసిటీ పలు అద్భుతమైన మైలురాళ్ళను అధికమించింది. రూ.65 వేల కోట్లకు పైగా ఎగుమతులు చేపట్టింది. 65 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. వీరిలో 52 శాతం మహిళలు ఉంటూ స్త్రీ సిటీ అనే బిరుదు దక్కించుకుంది. నాలుగు ఓడరేవులు, రెండు అంతర్జాతీయ విమానాశ్రయాలు సమీపంలో ఉంటూ ప్రపంచ స్థాయిమౌలిక సదుపాయాలు ఐజీబీసీ గోల్డ్-రేటెడ్గ్రీన్ ఎన్విరాన్మెంట్తో మేకిన్ ఇండియా ఫర్ ది వరల్డ్ అవతరించింది.

# రాష్ట్రంలో 33 యేళ్ల లీజుకు 22 ఎపిటిడిసి హోటళ్లు, రిసార్ట్లు
## - టెండర్ల ప్రక్రియకు ప్రభుత్వ అనుమతి

**విజయవాడ.ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ)కు చెందిన ఆరు క్లస్టర్ల లోని 22 హోటళ్ళు,రిసార్ట్ల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు అవసరమైన టెండర్లు (ఆర్ఎఫ్పీ) ప్రక్రియ పూర్తి చేసేందుకు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్కు అనుమతిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రీ బిడ్ సమావేశాల్లో ప్రైవేటు ఏజెన్సీల నుంచి వచ్చే ప్రతిస్పందన ఆధారంగా ఆర్ఎఫ్పీ ప్రక్రియలో స్వల్ప మార్పులు చేసే అధికారం ఎండీకి ప్రభుత్వం కల్పించింది. పర్యాటకులకు మెరుగైన వసతులు కల్పించే ఉద్దేశ్యంతో ఏపీటీడీసీకి చెందిన హోటళ్ళు,రిసార్టుల నిర్వహణను చూస్తున్నారు.

# కల్లూరులో రోడ్డుపై ఇనుప కంచె
## - హైకోర్టు జోక్యంతో అడ్డంకులు తొలగింపు

కల్లూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త: ఎర్రావారిపాలెం మండలంలోని బండ్లగానేపల్లె గామ పంచాయతీ రహదారిపై అనధికారికంగా వేసిన ఇనుప కంచె తొలగింపుకు హైకోర్టు జోక్యం కీలకమైంది.గ్రామస్తుల రాకపోకలకు మార్గం అయిన పంచాయతీ రోడ్డును కొంతమంది వ్యక్తులు ఇనుప కంచె వేసి మూసివేయడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. స్థానికులు పంచాయతీ, రెవెన్యూ అధికారులు, పోలీసులకు పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో, బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో దాఖలైన రిట్ పెటిషన్లో, హోమ్ డిపార్ట్మెంట్, తిరుపతి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ఎర్రవారిపాలెం పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓలను, రోడ్డు అడ్డుకున్న వారిని ప్రతివాదులుగా చేర్చారు. ప్రజా రహదారి అడ్డుకోవడం రాజ్యాంగబద్ధమైన హక్కుల ఉల్లంఘన అని ఐపిసి సెక్షన్ 341, 283 ప్రకారం క్రిమినల్ కేసు నమోదవుతుంది పిటిషనర్ అడ్వకేట్ వాదించారు. వాదనలను పరిశీలించిన హైకోర్టు, స్పందించి పోలీసు అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాల అనంతరం, తిరుపతి ఎస్పి ఆధ్వర్యంలో ఎర్రవారిపాలెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, ఇనుప కంచెను తొలగించి, రహదారిని మళ్లీ ప్రజా రాకపోకలకు అందుబాటులోకి తెచ్చారు. గ్రామస్తులు ఈ చర్యను స్వాగతిస్తూ, మా సమస్యను పరిష్కరించడంలో సహకరించిన వైఎస్ఆర్సిపి లీగల్ సెల్, చిత్తూరు జిల్లా లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ పసపల సుధాకర్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి, అలాగే స్పందించిన హైకోర్టు, పోలీసు అధికారులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా వరలక్ష్మి వ్రతాలు


యానంలో వరలక్ష్మీ అమ్మవారిని రూ.25లక్షల కరెన్సీతో అలంకరించిన దృశ్యం

**విజయవాడ, ఆగస్టు 8, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా శ్రీవరలక్ష్మి వ్రతాలు ఘనంగా నిర్వహించిన మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనేక ప్రాంతాల్లో సామూహిక వరలక్ష్మీవ్రతాలు నిర్వహించగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యానాంలో 25 లక్షల కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరించారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో వరలక్ష్మి వ్రతం అంగరంగ వైభవంగా జరిగింది. బంగారు చీరతో విశేష అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ శ్రీవరలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు కామాక్షి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కామాక్షి అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మి పూజలో పాల్గొన్న వందలాదిమంది భక్తులు నంద్యాల జిల్లా మహానందిలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు.ఆలయ ఆవరణలోని కోనేరులో అమ్మవారి నిమజ్జనం చేసారు

అన్నమయ్య జిల్లా రాయచోటిలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి సర్వాంగ సుందరంగా అమ్మవారి అలంకరణ వరలక్ష్మి వ్రత విశిష్టతను భక్తులకు తెలియజేసిన అర్చకులు .తెలుగు పంచాంగం ప్రకారం శ్రావణ మాసం వ్రతాలకు, నోములకు విశిష్టమైనది. స్త్రీలు తమ సుమంగళితనం కోసం ఈ మాసంలో ఎన్నో నోములు చేస్తుంటారు. వాటిల్లో వరలక్ష్మి వ్రతం ముఖ్యమైనది. తెలుగు రాష్ట్రాల్లో దాదాపుగా అందరు మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా చేసుకుంటారు. అయితే లక్ష్మీదేవి అనుగ్రహం కోసం చేసే వరలక్ష్మి వ్రతంలో తెలిసి తెలియక చేసే పొరపాట్ల వలన వ్యతిరేక ఫలితాలు చోటు చేసుకునే ప్రమాదముంది. ఇక పండుగ రోజు వ్రతం చేసుకునే మహిళలు తలంటు స్నానం చేయకూడదు. అంటే తలారా స్నానం చేయాలి కానీ తలకు నూనె అంటుకుని స్నానం చేయరాదు. ఈ విషయాన్ని తప్పకుండా గుర్తుంచుకోవాలి.

# విశాఖ గ్యాస్ సిలిండర్ ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్గ్రేషియాన ప్రకటించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలో ఫిషింగ్ హార్బర్ వద్ద వెల్డింగ్ షాపులో గ్యాస్ సిలెండర్ పేలి మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్గ్రేషియా ప్రకటించారు. ప్రమాదంలో మృతి చెందిన ముగ్గరికి రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు. ఆంధ్ర రాష్ట్ర సచివాలయం వేదికగా 'స్వతంత్ర దినోత్స వం' సందర్భంగా 'ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్' విజయవాడ జోన్ స్పోర్ట్స్ మీట్ ను ఎపీఎస్పీఎఫ్ డిజీ డాక్టర్ త్రివిక్రమ వర్మ,ఐజి బివి రామిరెడ్డి ఆదేశాల మేరకు వాలీబాల్,బాట్మింటన్ పోటీలను 8.8.25న ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయవాడ జోన్ కమాండెంట్ మద్దాడ శంకర్రావు మాట్లాడుతూ ఈ జోన్ నందు ఉన్నటువంటి ఐదు యూనిట్లు అనగా ఏపీ సెక్రటేరియట్,ఏపీ హైకోర్టు,విజయవాడ గాడ్స్ డాక్టర్ ఎన్టిటిపిఎస్,ఇబ్రహీంపట్నం,ఎయిర్పోర్ట్,గన్నవరం నుండి సిబ్బంది హాజరై వారి ప్రతిభను ఈ ఆటల పోటీలందు కనబర్చారని,ఈ ఆటల పోటీలు దైనందిన జీవితంలో ఒత్తిడిని తగ్గిస్తాయని,వ్యక్తిత్వాన్ని మెరుగుపరుస్తాయన్నారు. రాష్ట్ర సచివాలయ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పివిఎస్ఎన్ మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ఆటలు సమిష్టి కృషిని,మానసిక,శారీరక ధృడత్వాన్ని ఇస్తాయని తెలిపారు. వాలీబాల్,బాట్మింటన్ ఆటల పోటీలకు ఎస్బిఐ,యుబిఐ,కెనరాబ్యాంక్,ఐసిఐసిఐ బ్యాంకు,కియా వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఆటల పోటీలకు ఇనస్పెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు,ఎస్.రమణ,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. విజేతలకు బహుమతి ప్రదానం చేయడం జరిగింది.

# విశ్రాంత ఐపిఎస్ అధికారి రఘువీర్రెడ్డిపై విచారణ

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** గత సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా నాయకుల అరాచకాలకు,కోడ్ ఉల్లంఘనలకు సహకరించారనే అభియోగాలు ఎదుర్కొంటున్న విశ్రాంత ఐపిఎస్ అధికారి కె.రఘువీర్రెడ్డిపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇంటెలిజెన్స్ ఐజీ పిహెచ్డీ రామకృష్ణను విచారణాధికారిగా,అనంతపురం రేంజి డిఐజీ డాక్టర్ షేముషిని ప్రజెంటింగ్ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 2024 ఎన్నికల సమయంలో రఘువీర్రెడ్డి నంద్యాల ఎస్పీగా పనిచేశారు. ప్రచార సమయంలో నంద్యాల వైకాపా అభ్యర్థి శిల్పా రవిచందకిశోర్రెడ్డి ఇంటికి సినీనటుడు అల్లు అర్జున్ వచ్చారు. వైకాపా వారు వ్యూహాత్మకంగా పట్టణ శివారు నుంచి ఆయనను భారీ ప్రదర్శనగటా తీసుకొచ్చారు. ఆయన పర్యటనకు అనుమతి లేకపోయినా పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాట్లు చేశారు. అదే రోజు అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు పర్యటన ఉండగా...పోటీగా వైకాపా ర్యాలీకి అనుమతినిచ్చి వారికి అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ విషయాన్ని కొందరు ఎన్నికల కమీషన్ దృష్టికి తీసుకెళ్ళారు.

# నవోదయ ఎంట్రన్స్ ఎగ్జామ్ - వారంలో ముగియనున్న దరఖాస్తు గడువు

**విజయవాడ,ఆగస్టు8ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనకబడి, పేద విద్యార్థులకు నవోదయ పాఠశాలల్లో ప్రవేశం ఓ సువర్ణ అవకాశం. ఈ పాఠశాలల్లో 6వ తరగతిలో ప్రవేశిస్తే ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా విద్యను అందిస్తాయి. 202627 సంవత్సరంలో 6వ తరగతిలో చేరడానికి ప్రవేశ పరీక్ష ప్రకటన జారీ చేసింది. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నవోదయ విద్యాలయ సమితి వీటిని నిర్వహిస్తుంది. వచ్చే విద్యా సంవత్సరానికి: నవోదయలో 6వ తరగతిలో ప్రవేశానికి 5వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి ఆన్ లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నవోదయ వెబ్సైట్ నుంచి దరఖాస్తు డౌన్లోడ్ చేసుకొని దానిలో వివరాలను పూర్తి చేయాలి. విద్యార్థి ఫొటో, సంతకం, తండ్రి సంతకం తప్పనిసరి. పూర్తి చేసిన దరఖాస్తును అధికారిక వెబ్సైట్లో అప్లోడ్ చేయాలి. దరఖాస్తుకు ఈ నెల 13వ తేదీ వరకు గడువు ఉంది. ప్రవేశ పరీక్ష డిసెంబర్ 13వ తేదీన జరగనుంది. ఫలితాలు వచ్చే ఏడాది ఏప్రిల్ 11వ తేదీన విడుదల చేస్తారు నవోదయ విద్యాలయాల్లో బాల, బాలికలకు వేర్వేరుగా వసతి గృహాలు, భోజన వసతి ఉంటాయి. ఉచిత విద్య, సీబీఎస్ఈ సిలబస్, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, ఇతర సదుపాయాలు విద్యార్థులకు అందిస్తారు. పుట్టిన తేది ప్రకారం అర్హత: నవోదయ విద్యాలయాల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలనే విద్యార్థి ఆయా ప్రాంతాల్లో 3, 4 తరగతులు చదివి ఉండాలి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతు ఉండాలి.

9-8P g7exHMNWJQE 11pg_9-8P g7exHMNWJQE.qxd 8/9/2025 12:13 AM Page 1



# డిస్కమ్‌లకు రూ.1.75 లక్షల కోట్లు చెల్లించండి

## రాష్ట్ర డిస్కంలకు రూ.15 వేల కోట్ల బాకీ

## నాలుగేళ్లలో బకాయిలు పూర్తి చేయాలని సుప్రీం తీర్పు

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా విద్యుత్ పంపిణీ సంస్థల(డిస్కమ్‌ల)కు పెండింగ్ బకాయిలను చెల్లించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. విద్యుత్ సరఫరా నిమిత్తం పంపిణీ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వాలు దాదాపు రూ.1.75 లక్షల కోట్ల మేర బకాయిలు ఉన్నాయని, వాటిని నాలుగేళ్లలోగా చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అదే 2024 ఏప్రిల్ 1వ తేదీ తర్వాత పెండింగ్ పడిన బాకీలను మూడేళ్లలోపు కట్టాలని తేల్చిచెప్పింది. విద్యుత్ సరఫరాకు అయ్యే వ్యయంపై వార్షిక ఆదాయ అవసరాలు దాఖలు చేస్తున్నప్పటికీ, పూర్తిస్థాయి వ్యయాన్ని వినియోగదారుల నుంచి రాబట్టుకోవడానికి విద్యుత్ నియంత్రణ మండళ్లు అనుమతి ఇవ్వట్లేదని పిటీషన్లు సుప్రీంకోర్టులో రిట్ దాఖలు చేశారు. ఇందువల్ల బకాయిల వసూళ్ల నిమిత్తం విద్యుత్ అప్పిలేట్ అథారిటీని ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని, ప్రభుత్వాలు బకాయిలు విడుదల చేయడం లేదంటూ దాఖలైన కేసును విచారించి సుప్రీం ఈమేరకు తీర్పు వెలువరించింది.

దీంతో తెలంగాణ సర్కార్‌రాష్ట్ర డిస్కంలైన దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల రెండింటికి రూ.14,928 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉంది. తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్‌కు ఇచ్చిన హామీలో భాగంగా ట్రూఅప్ చార్జీలపై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో 2016-17 నుంచి 2022-23 ఆర్థిక సంవత్సరం వరకూ అంచనా వేసిన విద్యుత్ వినియోగం వ్యయం కన్నా రూ.12,550 కోట్ల వాస్తవ వ్యయం ఎక్కువగా ఉందని నియంత్రణ కమిషన్ భావించింది. ఆ మొత్తాన్ని వినియోగదారుల నుంచి వసూలు చేయాలని దక్షిణ తెలంగాణ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించగా, గత ప్రభుత్వం జోక్యం చేసుకొని, ఐదు సమాన వాయిదాల్లో ఈ మొత్తాన్ని చెల్లిస్తామని విద్యుత్ నియంత్రణ కమిషన్‌కు పూచీ ఇచ్చింది. అయితే గత ప్రభుత్వం దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, ఆ బకాయిలతో పాటు, ఇంధన సర్దుబాటు చార్జీల రూపంలో మరో రూ.2,378 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తం బకాయిలు రూ.14,928 కోట్లను తామే చెల్లిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చినా వాటిని చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచింది. ఈ వివరాలను ప్రభుత్వం సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో వెల్లడించింది.



## క్రీడా పాఠశాలలు పతకాలు సాధించే కర్మాగారాలుగా మారాలి

### క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్ష

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర పభుత్వ క్రీడా పాఠశాలలు, అకాడమీలు పతకాలు సాధించే కర్మగారాలుగా మారాలని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఇక వ్యక్తిత్వ వికాసంలోనూ మూడు నెలలకొకసారి విద్యార్థుల ఫలితాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం ఎల్బీస్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి తో కలిసి ఆయన స్పోర్ట్స్ స్కూళ్లు, అకాడమీలలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని స్పోర్ట్స్ స్కూళ్లు, అకాడమీల పనితీరు, సవాళ్లు, భవిష్యత్ ప్రణాళికపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2025-26 విద్యాసంవత్సరానికి పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరగాలని, హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌తోపాటు కరీంనగర్, ఆదిలాబాద్ స్కూళ్లలో ఆధునిక క్రీడా శిక్షణ, విద్యలో మెరుగుదల సాధించాలని శ్రీహరి పేర్కొన్నారు. అదేవిధంగా హకీంపేట్‌లో తక్షణ మరమ్మతులు, అన్ని స్కూళ్లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ అథారిటీ అకాడమీల పనితీరు మెరుగుపరిచి క్రీడాకారుల్లో స్ఫూర్తిని కలిగించే కార్యక్రమాలు చేపట్టాలి. స్పోర్ట్స్ స్కూల్, అకాడమీల్లో త్రైమాసికంగా బ్యాటరీ టెస్టులు నిర్వహించి, కంప్యూటరైజ్డ్ రిపోర్టులు విద్యార్థుల తల్లిదండ్రు లకు పంపించాలన్నారు. విధుల్లో అలసత్వం వహించే వారిని ఉపేక్షి ంచమని మంత్రి శ్రీహరి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌తోపాటు హకింపేట స్పోర్ట్స్ స్కూల్ ప్రత్యేక అధికారి టి. మమత, డిప్యూటీ డైరెక్టర్లు జి చంద్రరెడ్డి జి. రవీందర్, డా. రవిశంకర్ పల్లెల, ఎస్.ఎం. బాషా, జి. అశోక్‌కుమార్, పి.సందీప్‌కుమార్, సురేష్ కాలేరు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డులు

### 10 ఏర్పాటుకు సర్కార్ గ్రీన్‌సిగ్నల్

### త్వరలో తుది ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** తెలంగాణలోని రైతులు పండించిన పంట ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మరింత వెసులుబాటు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మార్కెటింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగు వేసింది. రాష్ట్రంలో కొత్తగా 10 వ్యవసాయ మార్కెట్ యార్డులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి త్వరలో తుది ఉత్తర్వులను జారీ చేయనుంది. ఈ కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డులను రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్ జిల్లాలోని కోడేరు, పెద్దకొత్తపల్లి. వనపర్తి జిల్లాలోని పానగల్, వీవనగండ్ల, ఖిలాఘన్‌పూర్, గోపాల్‌పేట. పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు, హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి. నల్గొండ జిల్లాలోని దామరచర్ల. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని మత్కేపల్లి ఉన్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 197 వ్యవసాయ మార్కెట్ యార్డులు ఉన్నాయి. వీటికి అదనంగా మరో 10 మార్కెట్ యార్డులు ఏర్పాటు చేస్తూ సర్కార్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ కొత్త వ్యవసాయ మార్కెట్ల యార్డులు అందుబాటులోకి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా వాటి సంఖ్య 207కి చేరనుంది. ఈ కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో స్థలాలను సైతం గుర్తించినట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. వీటి ఏర్పాటుకు గాను ప్రాథమిక, తుది నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కానందున ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో మార్కెట్ యార్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. వీటితోపాటు మరో ఐదు మార్కెట్ యార్డుల ఏర్పాటుకు ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు వ్యవసాయ శాఖ వర్గాలు వెల్లడించాయి.

## అక్కను వేధిస్తున్నాడని బావను రైలు కిందకుతోసి హత్య

**హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** మద్యం మత్తులో అక్కను వేధిస్తున్నాడని బావను రైలు కిందకు తోసేసి హత్య చేసిన ఘటన ఇది. గురువారం కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్లో సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ జావెద్ వివరాలు వెల్లడించారు. పాత మలక్పేటకు చెందిన సిరాజ్(29) యాక్కుత్పురకు చెందిన సానియా(23)ను నాలుగేళ్ల క్రితం పెళ్లి చేసుకుని అత్తారింటో ఉంటున్నాడు. మద్యం తాగి తరచూ భార్యను కొట్టేవాడు. ఈ నెల 2న ఓల్డ్ మలక్‌పేటలోని తమ ఇంటికి సిరాజ్ దంపతులు వచ్చారు. అక్కడా వారి ద్దరూ మరోసారి గొడవపడ్డారు. అనంతరం బావ కొడుతు న్నాడంటూ.. తన తమ్ముడు సయ్యద్ జమీర్(21)కు సానియా ఫోన్ చేసింది. స్నేహితుడైన ఎండీ జునైద్(23)తో కలిసి రాత్రి అక్కడికి జమీర్ చేరుకున్నాడు. అర్ధరాత్రి ఇద్దరూ సిరాజ్ను బైక్‌పై మలక్‌పేట రైల్వేస్టేషన్ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ బావ, బావమరిది మధ్య ఘర్షణ జరిగింది. ఆగ్రహించిన జమీర్.. సిరాజ్‌ను అటుగా వెళ్తున్న రైలు కిందకు తోయగా.. అక్కడికక్కడే మృతి చెందాడు. స్టేషన్ ప్రాంగణంలోని నిఘా కెమెరాలతో సయ్యద్ జమీర్, అతనికి సహకరించిన జునైద్ను గురువారం రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



ఎప్‌సెట్ కౌన్సిలింగ్ అవకతవకలపై ఆందోళన వ్యక్తంచేస్తూ ప్రతులను దగ్ధం చేస్తున్న బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ తదితరులు

## ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌లో బాలికల సీట్ల కేటాయింపులో అవకతవకలు

### బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షణలో ఉన్న విద్యా శాఖలో అవినీతి, అవకతకలు జరుగుతున్నాయని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆరోపించారు. రాష్ట్ర ఇంజినీరింగ్ కౌన్సిలింగ్‌లో జరిగిన సీట్ల తారుమారు, అవకతవకల జాబితాను విద్యార్థులతో కలిసి శుక్రవారం కాచిగూడలో ఆయన తగులబెట్టారు. ఇంజినీరింగ్ సీట్లలో జరిగిన అవకతవకలపై విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. అవకతవకలను, తప్పులను సరిదిద్దాల్సిన ఉన్నతాధికారులు తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఉన్నత విద్యా మండలి వెబ్‌సైట్ నుండి విద్యార్థుల సీట్ల జాబితాను తొలగించారని ఆయన ఆరోపించారు. తెలంగాణ ఎప్‌సెట్ అధికారిక వెబ్‌సైట్ నుండి కాలేజీల వారీగా అడ్మిషన్ల వివరాలు, విద్యార్థులకు కేటాయించిన సీట్ల కేటగిరీల వివరాలను తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. 'ఓపెన్ గర్ల్స్ కోటా సీట్లను అబ్బాయిలకు కట్టబెట్టిన అధికారులు, ఇప్పుడు తమ తప్పులను దాచిపెట్టేందుకు సీట్ల కేటగిరీల వివరాలను మాయం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన మంత్రి సీతక్క శుభాకాంక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని యావత్ ప్రపంచం ఆగస్టు 9న ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క రాష్ట్ర ఆదివాసీ గిరిజన సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీలు ఈ దేశంలో అత్యంత పురాతన జీవన సాంకేతికతను, విలువలతో కూడిన జీవన ధోరణిని కొనసా గిస్తున్నారన్నారు. ప్రకృతితో మమేకమైన జీవనశైలి, సమూహ జీవనం, సాంస్కృతిక వైవిధ్యం ఆదివాసీల ప్రత్యేకత అని కొనియాడారు. వారి చరిత్రను, వారసత్వాన్ని కాపాడు కోవడమే కాదు, వారిని అన్ని రంగాల్లో ముందుకు నడిపించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సవా ళ్లను పరిష్కరించేందుకు విద్య, వైద్యం, ఉపాధి, జీవనోపాధిలో సాధికారత సాధించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆదివాసీల ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తూ, ప్రతి రంగంలో ఆదివాసీలను ముందుకు తీసుకెళ్లేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

# బిసిల నోటికాడి బుక్కను కొట్టొద్దు

### మతం పేరిట రిజర్వేషన్లను అడ్డుకోవద్దు

### వ్యవసాయ వర్సిటీలో బిసి సెల్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హైదరాబాద్ (అత్తాపూర్), ఆగస్టు 8, ప్రభాతవార్త :** బీసీలకు 42 శాతం రిజర్వేన్లు తీర్మానం చేశాం. అందులో మత పరమైన రిజర్వేషకు స్థానం లేదని రాష్ట్ర బలహీన వర్గాల సంక్షేమ, రవాణ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీసీల నోటి కాడి బుక్కలా రిజర్వేషన్ ఫలాలను కొట్టేయ వద్దని ఆయన రాజకీయ పార్టీలను కోరారు. శుక్రవారం రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యా లయం పరిపాలన భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ సెల్‌ను రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఉపకులపతి ప్రొ. అల్దాస్ జానయ్యలతో కలసి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ప్రారంభిం చారు. అనంతరం న్యూఅకాడమిక్ బ్లాక్‌లో సెమినార్ హాల్‌ను మంత్రి ప్రారంభించి మంత్రి మాట్లాడుతూ... 42 శాతం బీసీలు ఒక్క గొంతుక కావాలని పిలుపునిచ్చారు.

ఇక్కడ అరవై సంవత్స రాలుగా బీసీ సెల్ లేకపోవడం బాధాకర మన్నా రు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ఏర్పాటుకు అనుమతి వ్వాలని కోరిన గత పాలకులు మోకాల డ్డారని అన్నారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 3, 4 ప్రకారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభు త్వం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపిం దన్నారు. మతం పేరుతో రిజ ర్వేషన్లను అడ్డుకోవద్దని అన్ని రాకీయ పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

**దేశం పుష్పగుచ్ఛం లాంటిది: బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్**

దేశం రంగు, రంగుల పూలతో కూడిన పుష్పగుచ్ఛం లాంటిదని తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ జి.నిరంజన్ అన్నారు. అదే మాదిరి కుల, మత, వర్గాలు, ప్రాతీయత మన దేశంతో ముడిపడి ఉన్నాయని గుర్తు చేశారు. దేశంలో జనాభ పరంగా అత్యధిక శాతం ఉన్నది బీసీలు అని ఆయన చెప్పారు. జాతీయ బీసీ కమీషన్ గుర్తించి 130 కులాలలో ఇప్పటికి 40 కులాల జాడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రధాని రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలి : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**

రాష్ట్ర ప్రజలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెబినేట్ తీర్మాణించిన బిల్లుకు ఒక బీసీ బిడ్డగా ప్రధాన మంత్రి కేంద్ర ప్రభుత్వ ఆమోదం తెలపాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కోరారు. పట్టుదల గల నాయకుడిగా ఇచ్చిన మాట ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి బీసీల పక్షాన నిలిచారని గుర్తు చేశారు.

## కేంద్రమంత్రి సంజయ్ ప్రకటనలు హద్దులు మీరాయి

### బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఆగస్టు 8:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్ర మంత్రి బండి సంజయ్ శుక్రవారం సిట్ ఎదుట విచారణకు హాజరైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన విచారణకు వెళ్లే ముందు.. వచ్చిన తర్వాత గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఈ విమర్శలపై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కౌంటర్ ఇచ్చారు. ఇంటెలిజెన్స్ విభాగంపై సంజయ్‌కు కనీస పరిజ్ఞానం లేదని కెటిఆర్ మండిపడ్డారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా పని చేస్తు న్నా.. ఆయనకు ఆ మాత్రం పరిజ్ఞానం లేకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంతో ఆయన చేస్తున్న ప్రకటనలు హద్దులు మీరాయని ఆరోపించారు. చౌకబారు రాజకీయాలతో ఆయన మరింత దిగజారారని రాజకీయ ఉనికి కోసం రోడ్లపై చౌకబారు నాటకాన్ని ఎంచుకున్నారని ఎక్స్ వేదికగా కెటిఆర్ పోస్ట్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల్లో నిజం ఉంటే వెంటనే ఆధారాలతో నిరూ పించాలని.. లేదంటే 48 గంటల్లో వ్యాఖ్యలు ఉపసంహరించుకొని క్షమాపణలు చెప్పాలని సవాల్ విసిరారు. లేదంటే లీగల్ నోటీసులు పంపుతామని హెచ్చరించారు.

## సిఎస్ఇఎం టిప్‌లైన్ కేసుల విచారణాధికారులకు శిక్షణ

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** బాలలపై జరిగే లైంగిక వేధింపులు, లైంగిక దాడుల కేసులతో పాటు బూతు బొమ్మలతో బాలలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటనలపై నమోదయ్యే కేసులను విచారించే సిఎస్ఇఎం (చైల్డ్ సెక్సువల్ ఎక్స్‌ప్లోయిటేషన్ అండ్ అబ్యూస్ మెటీరియల్) విచారణాధికారులకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) నిర్వహించిన వారం రోజుల శిక్షణ ముగిసింది. కమాండ్ కంట్రోల్‌లోని టిజిసిఎస్‌బి కార్యాలయంలో గల సైబర్ అకాడమిలో ఈ నెల ఒకటవ తేదీన మొదలైన ఈ శిక్షణ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో టిజిసిఎస్‌బి డైరక్టర్ శిఖా గోయల్ మాట్లాడుతూ ఈ శిక్షణలో టిజిసిఎస్‌బితో పాటు ఇండియన్ చైల్డ్ ప్రొటెక్షన్ కలిసి నిర్వహించాయని, శిక్షణలో భాగంగా విచారణాధికారులకు అనేక అంశాలపై తర్ఫీదు ఇచ్చామని తెలిపారు. అమెరికాకు చెందిన నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లోయిటెడ్ చిల్డ్రన్ అనే సంస్థ నుంచి వచ్చే సైబర్ టిప్‌లైన్ నివేదికల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, కేసుల క్లిష్టత దృష్ట్యా శిక్షణ నిర్వహించామని ఆమె తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ పోలీసు విభాగం 561 టిప్‌లైన్‌ల ఆధారంగా 510 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసిందని ఆమె వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 పోలీసు విభాగాలకు చెందిన 151 మంది విచారణాధికారులు శిక్షణలో పాల్గొన్నారని, శిక్షణలో భాగంగా 204 సైబర్ టిప్‌లైన్ ఫైళ్లను సమీక్షించి కేసుల నిర్వహణపై అనుభవం పొందారని ఆమె తెలిపారు. దీంతో పాటు ఈ శిక్షణలో చట్టపరమైన మాడ్యూళ్లు, ఒసింట్, ఫోరెన్సిక్ టూల్స్, సెర్చ్ అండ్ సిజ్ పద్దతులు, సోషల్ మీడియా ట్రేసింగ్, అసెస్‌మెంట్ అండ్ ఫీడ్ బ్యాక్ అంశాలపైనా వీరికి నిపుణులైన వారి చేత తర్ఫీదును ఇప్పించామని శిఖా గోయల్ తెలిపారు. బాలల రక్షణ, సైబర్ నేరాల నివారణకు టిజిసిఎస్‌బి చేబడుతున్న నిరంతర కృషిలో ఇది ఒక భాగమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వానికి ఏజెంటుగా ఎన్నికల కమిషన్

### సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 8, ప్రభాతవార్త:** మోడీ ప్రభుత్వానికి ఏజెంటుగా ఎన్నికల కమిషన్ (ఈసీ) పనిచేస్తున్నదని సీపీఎం కేంద్ర కమిటి సభ్యులు ఎస్ వీరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)ను వ్యతిరేకిస్తూ గోల్కొండ చౌరస్తా నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం జరిగిన నిరసన సభలో వీరయ్య మాట్లాడుతూ బీహార్లో అక్రమంగా, అప్రజాస్వామికంగా 62లక్షల ఓటర్లను రకరకాల పేరుతో తొలగించే ప్రక్రియకు ఈసీ ఒడిగట్టిందని విమర్శించారు. స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్(సర్) పేరుతో ఒక్క నెలలోనే ఇన్ని ఓట్లను తొలగించిందని తెలిపారు. నిరుపేదలు, అసంఘటిత కార్మికులు, గ్రామీణ పేదలను ఓటర్ల లిస్టులో నుంచి తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీకి ఓట్లు పడవని భావించిన ప్రతీ చోటా ఏదో ఒక పేరుతో వాళ్ల ఓట్లను తొలగించే కుట్రకు పాల్పడుతున్నదని విమర్శించారు. ఇది అప్రజాస్వామిక చర్య అనీ, అందుకే సీపీఐ(ఎం) దీన్ని వ్యతిరేకిస్తున్నదని స్పష్టం చేశారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా వ్యతిరేకిస్తున్నాయని గుర్తు చేశారు. అయినా మోడీ ప్రభుత్వానికి ఏజెంటుగా వ్యవహరిస్తూ, ఊడిగం చేస్తున్న ఈసీ ఉలుకూ పలుకు లేకుండా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఇదోక కుట్ర పూరితమైన ప్రక్రియ అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉండాల్సిన మోడీ.. ప్రధాన మంత్రి స్థానంలో ఉన్నారనే విష యాన్ని అనేక ఆధారాలు బట్టబయలు చేస్తున్నాయని వివరించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఈసీ బీజేపీకి తొత్తుగా మారటం వల్ల, మోడీకి ఏజెంటుగా వ్యవహరించటం వల్ల ఐదు కోట్ల ఓట్లు పోలైన ఓట్ల కంటే లెక్కించిన ఓట్లు అదనంగా ఉన్నాయని తెలిపారు. ఇది ఎన్నికల కమిషన్ ప్రకటించిన లెక్కేనని గుర్తు చేశారు. బీజేపీ అనుసరిస్తున్న పద్దతులను పరిశీలిస్తే దేశంలో ఒక భయానక పరిస్థితులు తలెత్తుతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని కేవలం బీహార్కు సంబంధించిన విషయంగానే చూడొద్దని సూచించారు. రానున్న కాలం గడ్డు కాలంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. దేశంలో ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడిందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలకు, ప్రజాస్వామిక వాదులపైనా ఉందన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం వెంకటేశ్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, పాలడుగు భాస్కర్, బండారు రవికుమార్, రాష్ట్రకమిటీ సభ్యులు ఎంవీ రమణ, పి.ఆశయ్య, భూపాల్, బాబూరావు, నగర నాయకులు ఎం శ్రీనివాస్, ఎం శ్రీనివాస్ రావు, మహేందర్, ఎం. దశరథ్, ఆర్ వెంకటేశ్, రంగారెడ్డి జిల్లా నాయకులు చంద్రమోహన్, కవిత, జగదీశ్ తదితరులు పాల్గన్నారు.




బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)ను వ్యతిరేకిస్తూ ర్యాలీ నిర్వహించిన దృశ్యం

## 11 నుంచి నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

### రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాఖీ పండగ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా రాఖీ పండగను సంతోషంగా జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. కష్టసుఖాల్లో తోడుండాలని రాఖీ ద్వారా ఆడబిడ్డలు తమ సోదరులను కోరుతారని, కుటుంబ బంధాలకు తోబుట్టువుల ప్రేమ, అప్యాయతలకు సాక్ష్యంగా నిలిచే ఈ పండుగ ఎంతో విశిష్టమైనదన్నారు. రాఖీ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి ప్రత్యేకం గా ఒక విజ్ఞప్తి చేశారు. ఈ నెల 11న రాష్ట్రవ్యాప్తంగా నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయ బోతున్నామని, ఈ విషయాన్ని రాఖీ కట్టే సమయంలో తమ అక్కాచెల్లెళ్లకు, అన్నాదమ్ముళ్లకు తెలియజేయాలన్నారు. 1 నుంచి 19 సంవత్సరాల వయసున్న పిల్లలందరికీ ఈ మాత్రలు వేయించాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ సెంటర్లు, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. చిన్నారుల పేగుల్లో ఉండే నులిపురుగులను నివారించి, రక్తహీనత ను అధగమించేందుకు, రోగనిరోధక శక్తి పెంపొందించేందుకు ఈ మాత్రలు ఉపయోగపడుతాయని మంత్రి వివరించారు.

## సర్కార్ రుణాల రీషెడ్యూల్

### రిజర్వు బ్యాంక్ గ్రీన్‌సిగ్నల్

### ప్రభుత్వానికి రూ. 2 వేల కోట్లు ఆదా

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వాలు తీసుకున్న వడ్డీ రుణాలను రీషెడ్యూల్ చేసేందుకు ఎట్టకేలకు రిజర్వ్ బ్యాంక్ అంగీకరించింది. గత ప్రభుత్వంతో పాటు, ప్రస్తుత ప్రభుత్వ హయంలో తీసుకున్న సుమారు రూ. 25 వేల కోట్ల కొత్త అప్పును కూడా తక్కువ వడ్డీ, ఎక్కువ వాయిదాల్లో చెల్లించేందుకు రిజర్వు బ్యాంక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో రాష్ట్ర సర్కార్‌కు ఏటా దాదాపు రూ. 2 వేల కోట్లు ఆదా కానున్నాయని ఆర్థిక శాఖ అధికవర్గాలు వెల్లడించాయి. గత ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల పేరుతో ప్రైవేటు ఫైనాన్సింగ్ సంస్థల ద్వారా అధిక వడ్డీలకు రుణాలు తీసుకొచ్చింది. వీటన్నింటిని పదేళ్ల కాలపరిమితిలో చెల్లించే ప్రాతిపదికన రుణాలు సేకరించింది.

సాధారణంగా రిజర్వ్ బ్యాంక్ ద్వారా తీసుకునే రుణాలకు 7 నుంచి 7.5 శాతం లోపే ఉంటాయి. వాటిని 25 ఏళ్ల నుంచి 30 ఏళ్లలోపు చెల్లించవచ్చు. కానీ ప్రైవేటు ఫైనాన్సింగ్ సంస్థల దగ్గర చేసిన అప్పులకు 11 శాతం వడ్డీ, 10 ఏళ్లలో కచ్చితంగా చెల్లించాల్సి ఉంది. ఇది సర్కారుకు పెద్ద భారంగా మారింది. అందుకే వీటిని రీ షెడ్యూల్ చేయాలని తెలంగాణ సర్కార్ పలుసార్లు రిజర్వ్ బ్యాంక్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర అర్థిక పరిస్థితిని అధ్యయనం చేసిన సెంట్రల్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ పాత అప్పులను రీ షెడ్యూల్ చేసేందుకు అంగీకారం తెలిపింది.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న విద్యాసాగర్‌రావు, మధుసూదన్‌రావు, సత్యనారాయణ తదితరులు

## జూబ్లీహిల్స్ టికెట్ 'కమ్మ' సామాజిక వర్గానికే కేటాయించాలి

### కమ్మ రాజకీయ ఐక్యవేదిక అధ్యక్షుడు గోపాలం విద్యాసాగర్

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారికే జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని తెలంగాణ కమ్మ రాజకీయ ఐక్యవేదిక అధ్యక్షులు గోపాలం విద్యా సాగర్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కమ్మ సామాజికవర్గం 60వేలకు పైగా ఉంటుందని కమ్మసామాజిక వర్గం ఎటువైపు ఉంటే ఆపార్టీనే విజయం సాధిస్తుందన్నారు. ఎన్టీఆర్ టిడిపి పార్టీ పెట్టాక అందరిని ఆదారించారని ఎస్సీ, ఎస్టీ, బీసీలను ప్రోత్సహించారన్నారు. కానీ తెలంగాణ ఏర్పడిన తరువాత కమ్మలకు తగిన ప్రాధాన్యత దక్కలేదన్నారు. దాదాపు 35 నియోజకర్గాల్లో తమ సామాజిక వర్గం ప్రభావం ఉంటుందని ఇంతకు ముందు ఇక్కడ ఎమ్మెల్యేగా చేసిన మాగంటి గోపినాథ్ కూడా తమ సామాజిక వర్గమేనని తెలిపారు. జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే టికెట్ కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారికి ఇచ్చినట్లయితే గెలిపించుకునే బాధ్యత తమదని.. కావున కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు కమ్మసామాజిక వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు అన్నే సత్యనారాయణ, రామకృష్ణ, వివిఎస్ఎన్ చౌదరి, బోడేపూడి మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రోకలిబండతో తండ్రిని చంపిన తనయుడు

**నవాబుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త :** క్షణికావేశంలో రోకలిబండతో కన్నతండ్రిని హత్య చేసిన ఘటన మండల పరిధిలోని కామారంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని కామారం గ్రామానికి చెందిన చిలుక కృష్ణయ్య (50) కొన్ని నెలల క్రితం తన భార్యను హత్యచేసి జైలు జీవితం గడిపి ఇటీవలే గ్రామానికి తిరిగివచ్చాడు. కృష్ణయ్య తన కుమారుడు చిలుక వెంకటేష్ పేరు మీదున్న 30 గుంటల భూమిని తన పేరుపై చేయించాలని తరచూ కొడుకుతో గొడవ పెట్టుకునేవాడు. శుక్రవారం కూడా భూమి విషయంలో తండ్రి కృష్ణయ్య కొడుకు వెంకటేష్‌తో గొడవ పెట్టుకుని కొడుకుపై ఆవేశంతో చేయిచేసుకోగా ఆవేశంతో నిందితుడు అందుబాటులో ఉన్న రోకలి బండను తీసుకొని కొట్టగా తలకు తీవ్రగాయాలై కృష్ణయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. నిందితుడు వెంకటేష్ తన పెద్దనాన్నలైన చెన్నయ్య, సత్య నారాయణలకు తాను నాన్నను హత్య చేశానని చెప్పి అక్కడి నుండి పరారయ్యారు. మృతుడి సోదరుడు చెన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై ఎం.విక్రమ్ తెలిపారు.

09-08pg10 ONG_09-08pg10.qxd 8/9/2025 12:02 AM Page 1



## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్..

# టీమిండియాకు అగ్ని పరీక్ష



### 5 మ్యాచ్‌ల్లో 2 గెలుపు

### మరో ఐదు సిరీస్‌లను గెలవాల్సిందే

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో పాల్గొనడం టీమిండియాకు పెద్ద అగ్ని పరీక్ష అయింది. ఇప్పటికే ఇంగ్లాండ్‌తో సిరీస్ ఆడిన తర్వాత, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఇటీవల ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌ను టీమిండియా ఆడింది. ఈ రెండు జట్ల మధ్య జరిగిన 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ 2-2తో డ్రాగా ముగిసింది. ఈవిధంగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్‌లో టీమ్ ఇండియా ఇప్పటివరకు 5 మ్యాచ్‌లు ఆడింది. వాటిలో రెండు గెలిచి, మరో రెండింటిలో ఓడిపోయి, ఒకటి డ్రాగా ముగిసింది. ఫలితంగా డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ప్రస్తుతం టీమిండియా మూడవ స్థానంలో ఉంది. ఇప్పుడు ఈ సైకిల్‌లో టీమ్ ఇండియా మరో ఐదు జట్లతో టెస్ట్ సిరీస్‌లు ఆడాల్సి ఉంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనాలంటే వీటన్నింటినీ గెలవడం టీమిండియాకు చాలాముఖ్యం. ఇందులో భాగంగా టెస్ట్ సిరీస్‌ల షెడ్యూల్ సెప్టెంబర్ 9 నుండి ప్రారంభమయ్యే 2025 ఆసియా కప్‌లో టీం ఇండియా ఆడాల్సి ఉంది. ఆ టోర్నీ చివరి మ్యాచ్ సెప్టెంబర్ 29న జరుగుతుంది. ఇది ముగిసినతర్వాత, భారత జట్టు అక్టోబర్ 2025లో స్వదేశంలో వెస్టిండీస్‌తో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడుతుంది. మొదటి టెస్ట్ మ్యాచ్ అక్టోబర్ 2 నుండి అహ్మదాబాద్‌లో, రెండవ మ్యాచ్ అక్టోబర్ 10 నుండి ఢిల్లీలో జరుగుతుంది. ఈ టెస్ట్ సిరీస్ తర్వాత, శుభ్‌మాన్ గిల్ అతని, బృందం నవంబర్ నెలలో స్వదేశంలో దక్షిణాఫ్రికాతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. మొదటి టెస్ట్ మ్యాచ్ నవంబర్ 14 నుండి, రెండవ టెస్ట్ మ్యాచ్ నవంబర్ 22 నుండి ప్రారంభం అవుతాయి. దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్ ఆడిన తర్వాత, భారత జట్టు ఆగస్టు 2026లో శ్రీలంకలో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో రెండు జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరుగుతుంది.

ఈ మధ్యలో టీం ఇండియా టి20 ప్రపంచ కప్ 2026, ఒఐడి టి20 మ్యాచ్‌లు ఆడాలి. భారత దేశం నవంబర్ 2026లో న్యూజిలాండ్‌లో రెండు టెస్ట్ మ్యాచ్‌లు, మూడు వన్డేలు, ఐదు టి20 మ్యాచ్‌లు ఆడనుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్‌లో టీమ్ ఇండియా తన చివరి టెస్ట్ సిరీస్‌ను 2027 జనవరిలో ఆస్ట్రేలియాతో ఆడనుంది. ఈ టెస్టును టీమ్ ఇండియా స్వదేశంలో ఆడనుంది. టీమిండియా మిగిలిన ఐదు మ్యాచ్‌ల్లో ఎంత వరకూ ఆధిక్యం సాధించి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌కు అర్హత సాధిస్తుందనేది ప్రశ్నార్థక మవుతోంది.




### బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో..

## సెమీ ఫైనల్‌కు భారత్ బాక్సర్లు

### దేశానికి 14 పతకాలు ఖరారు

**న్యూఢిల్లీ:** ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్-2025, అండర్ 19లో ఐదుగురు భారతీయ పురుష బాక్సర్లు సెమీఫైనల్‌కు చేరుకున్నారు. దీంతో యువత విభాగంలో భారత్‌కు మొత్తం 14 పతకాలు ఖాయం అయ్యాయి. థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో జరుగుతున్న ఈ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ సెమీ ఫైనల్స్‌లో ఐదుగురు భారతీయ పురుషుల బాక్సర్లు, తొమ్మిది మంది మహిళా బాక్సర్లు తమ తమ వెయిట్ కేటగిరీలలో సెమీఫైనల్‌కు చేరుకుని పతకాలను ఖాయం చేసుకున్నారు. శివం (55 కిలోలు), మోసమ్ సుహాగ్ (65 కిలోలు), రాహుల్ కుందు (75 కిలోలు), గౌరవ్ (85 కిలోలు), హేమంత్ సంగ్వాన్ (90 కిలోలు) తమ ప్రత్యర్థులను అద్భుతంగా ఓడించి, అండర్ 19 విభాగంలో భారత్ 12 పతకాలతో తిరిగి వచ్చేలా చూసుకున్నారు. ఉదయం సెషన్‌లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అబ్దులాజీజ్ అబ్దునజరోవ్‌పై పూర్తిగా ఆధిపత్యం చెలాయించిన శివం 5:0 తేడాతో విజయం సాధించి భారత విజయ యాత్రను ప్రారంభించాడు. ఆ తర్వాత మోసమ్ సుహాగ్ 65 కిలోల క్వార్టర్ ఫైనల్స్‌లో కిర్గిజ్‌స్థాన్‌కు చెందిన ముఖమ్మద్ అలింబెకోవ్‌పై 3:2 తేడాతో విజయం కొనసాగించాడు. ఆ తర్వాత రాహుల్ కుందు దక్షిణ కొరియాకు చెందిన యుంజో జియోంగ్‌పై విరుచుకుపడ్డాడు. రిఫరీ చివరికి 75 కిలోల పోటీని ఆపవలసి వచ్చింది. గౌరవ్ చివరి నాలుగు దశల్లో 85 కిలోల విభాగంలో చైనీస్ తైపీకి చెందిన కువాంగ్ యావో చెంగ్‌పై, 90 కిలోల బరువు విభాగంలో హేమంత్ సంగ్వాన్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ముహమ్మద్రిజో సిద్దికోవ్‌పై విజయం సాధించారు. అయితే, 90+ కిలోల బరువు విభాగంలో ఇరాన్‌కు చెందిన అబ్బాస్ ఘర్షస్బ్‌పై విజయం సాధించడంలో క్రిష్ విఫలమయ్యాడు.

## హండ్రెడ్ లీగ్‌లో..

## సూపర్ ఛార్జెర్స్ విక్టరీ

### 8 వికెట్ల తేడాతో వెల్ష్‌ఫైర్ ఓటమి

**న్యూఢిల్లీ:** ద హండ్రెడ్ లీగ్-2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ కావ్యామారన్ ఓనర్‌షిప్‌లోని నార్త్రన్ సూపర్ ఛార్జర్స్ తొలి విజయం సాధించింది. వెల్ష్‌ఫైర్‌తో జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్లు తేడాతో గెలు పొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెల్ష్‌ఫైర్ నిర్ణీత 100 బంతుల్లో 9 వికెట్లు నష్టానికి 143 పరుగులు చేసింది. వెల్ష్‌ఫైర్ ఇన్నింగ్స్‌లో జానీ బెయిర్‌స్టో (42), స్టీవ్ స్మిత్ (29) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. కెప్టెన్ టామ్ ఏబెల్ 18, లూక్ వెల్స్ 0, టామ్ కొహ్లెర్ కాడ్‌మోర్ 10, సైఫ్ జైబ్ 13, పాల్ వాల్టర్ 15, క్రిస్ గ్రీన్ 3, డేవిడ్ షేన్ 0, జోష్ హల్ 3 (నాటౌట్), రిలే మెరిడిత్ 7 (నాటౌట్) పరుగులు చేశారు. సూపర్ ఛార్జర్స్ బౌలర్లలో ఇమాద్ వసీం, మాథ్యూ పాట్స్, ఆదిల్ రషీద్ తలో 2 వికెట్లు తీయరగా, మొహ్మద్ అమిర్, టామ్ లాస్ చెరో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం బరిలోకి దిగిన సూపర్ ఛార్జర్స్ మరో 11 బంతులు మిగిలి ఉండగానే కేవలం 2 వికెట్లు కోల్పోయి 144 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. జాక్ క్రాలే (38 బంతుల్లో 67, 5 ఫోర్లు, 4 సిక్సర్లు), హ్యారీ బ్రూక్ (15 బంతుల్లో 25 నాటౌట్, ఫోర్, 2 సిక్సర్లు) విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడి సూపర్ ఛార్జర్స్‌ను విజయతీరాలకు చేర్చారు. డేవిడ్ మలాన్ (29 బంతుల్లో 41, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) కూడా సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు. వెల్ష్‌ఫైర్ బౌలర్లలో రిలే మెరిడిత్‌కు 2 వికెట్లు దక్కాయి. కాగా ఈ సీజనుకు ముందే కావ్యా నేతృత్వంలోని సన్ గ్రూప్ నార్త్రన్ సూపర్ ఛార్జర్స్‌లోని మొత్తం వాటాను కొనుగోలు చేసింది.

## హాకీ ఛాంపియన్‌గా పంజాబ్




**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా సబ్ జూనియర్ పురుషుల జాతీయ ఛాంపియన్‌షిప్-2025లో హాకీ పంజాబ్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. డివిజన్ ఎ ఫైనల్‌లో హాకీ జార్ఖండ్‌ను 4-3 తేడాతో ఓడించి పంజాబ్ జట్టు విజేతగా నిలిచింది. జార్ఖండ్, పంజాబ్ మధ్య శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా సాగింది. ఈ పోరులో రెండు జట్లు చివరి విజిల్ వరకు పోరాడాయి. జార్ఖండ్ రెండో క్వార్టర్‌ను ఘనంగా ప్రారంభించిన ఆశిష్ తని పూర్తి (21వ నిముషం) మరియు అనిష్ డంగ్‌డంగ్ (24వ నిముషం) వరుసగా రెండు గోల్స్ చేశారు. అయితే, అక్షి త్ సలారియా (29), వరీందర్ సింగ్ (30) వరుసగా గోల్స్ చేయడంతో హాకీ పంజాబ్ త్వరగా స్కోరును సమం చేసింది. జార్ఖండ్‌కు చెందిన సుఖు గురియా (42) ఆటను తన జట్టుకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నించాడు, కానీ పంజాబ్‌కు చెందిన మన్దీప్ సింగ్ (45, 53) డబుల్ గోల్స్ చేయడంతో పంజాబ్ జట్టు 15వ హాకీ ఇండియా సబ్ జూనియర్ పురుషుల జాతీయ ఛాంపియన్‌షిప్ 2025 ఛాంపియన్‌గా నిలిచింది. ఇక కాంస్య పతక పోరులో ఉత్తరప్రదేశ్ హాకీ జట్టు చేతిలో హాకీ మధ్యప్రదేశ్ ఓటమి చెందడంతో టోర్నమెంట్‌లో మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ ఈవెంట్ చివరి రోజున, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ మధ్య జరిగిన మ్యాచ్ మొదటి అర్ధభాగంలో రెండు గోల్స్ ఆధిక్యంలో ఉంది. అయితే, చివరి రెండు క్వార్టర్లలో ఉత్తర ప్రదేశ్ మధ్యప్రదేశ్ జట్టును ఓడించింది,

### ప్రపంచ క్రీడల్లో.. టాప్ సీడ్

## అభిషేక్, మధుర నిష్క్రమణ




**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రీడలు-2025లో టాప్ సీడ్ భారత కాంపౌండ్ మిక్స్‌డ్ జట్టు క్వార్టర్స్‌లో నిష్క్రమించింది. అయితే వ్యక్తిగత కాంపౌండ్ ఈవెంట్లలో నలుగురు భారతీయ ఆర్చర్లు ర్యాంకింగ్ రౌండ్‌కు చేరుకున్నారు. శుక్రవారం చైనాలోని చెంగ్డులో జరిగిన క్రీడల్లో అభిషేక్ వర్మ-మధుర ధమన్ గోంకర్‌లతో కూడిన టాప్ సీడ్ భారత కాంపౌండ్ మిక్స్‌డ్ జట్టు క్వార్టర్ ఫైనల్‌లో నిష్క్రమించింది. ఈ జంట క్వార్టర్ ఫైనల్లో (151-154) దక్షిణ కొరియా మిక్స్‌డ్ టీమ్ జోడీ యూయున్ మూన్-యున్వ్లా లీ చేతిలో ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్నారు. అభిషేక్ 80/80తో పరిపూర్ణ స్కోరు సాధించినప్పటికీ పతకం లేకుండానే పోటీ నుండి నిష్క్రమించారు. షాంఘై ప్రపంచ కప్ ఛాంపియన్ మధుర దారుణంగా ఆడింది. 8వ రింగ్‌లో మూడు షాట్లు కొట్టి 71/80 స్కోర్ చేసింది. ఇక నలుగురు ఆర్చర్లు అభిషేక్, మధుర, పర్నీత్ కౌర్, రిషబ్ యాదవ్ క్వార్టర్ ఫైనల్స్‌లో తమ స్థానాన్ని బుక్ చేసుకోవడంతో పతక ఆశలు సజీవంగానిలిచాయి. అభిషేక్, రిషబ్ వరుసగా ప్యూర్టో రికన్, గ్వాటెమాలన్ ఆర్చర్లపై సునాయాస విజయాలు సాధించి పురుషుల కాంపౌండ్ ఈవెంట్‌లో తమ స్థానాన్ని బుక్ చేసుకున్నారు. షూటాఫ్‌లో పర్నీత్ ఐదవ సీడ్ మెక్సికన్ ఆర్చర్ మరియానా బెర్నాల్‌పై విజయం సాధించింది.

## వాణిజ్యం

### సెన్సెక్స్, నిఫ్టీలకు నష్టాలు తెచ్చిన ట్రంప్ కామెంట్స్

**ముంబయి, ఆగస్టు 8:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల్లో నష్టాలు కొనసాగుతున్నాయి. రష్యా చమురు పరంగా సమస్య పరిష్కారం అయ్యేంత వరకూ భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండబోవంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌చేసిన వ్యాఖ్యలు మన మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించాయి. దీనికితోడు ఎఫ్ఐఐల అమ్మకాలు, తొలిత్రైమాసిక ఫలితాలు ఇన్వెస్టర్లను మెప్పించలేకపోయాయి. దీనితోసూచీలు వరుసగా ఆరోవారంలోకూడా నష్టాల్లోనే ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎయిర్‌టెల్ వంటి కంపెనీల షేర్లు అమ్మకాల ఒత్తిడిని చవిచూసాయి. 24,400ను నిఫ్టీ తాకలేకపోయింది. మూడునెలల కనిష్టానికి చేరింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువలు రూ.5 లక్షల కోట్లు క్షీణించి రూ.440లక్షలకోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 80,478.01 పాయింట్లవద్ద ప్రారంభం అయి రోజంతా నష్టాల్లోనే కదలింది. ఇంట్రాడేలో 79,775.84 వద్దకనిష్టాన్ని తాకింది. చివరికి 765.47 పాయింట్ల నష్టంతో 79,857.79వద్ద ముగిసింది. నిఫ్టీసైతం 232 పాయింట్లనష్టంతో 24,363.30 వద్ద స్థిరపడింది. డాలరుతోరూపాయి మారకం విలువలు 87.71గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతి ఎయిర్‌టెల్, టాటామోటార్స్, కోటక్ మహీంద్ర మహీంద్ర అండ్ మహీంద్ర, యాక్సిస్ బ్యాంకు షేర్లునష్టాల్లోముగిసాయి.

### ఐపిఒ నుంచే దూసుకుపోతున్న ఎన్ఎస్డీఎల్ షేర్లు..!

**ముంబయి, ఆగస్టు 8:** అంతర్జాతీయంగా పేరు పొందిన డిపాజిటరీ సంస్థ నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్(ఎన్నెస్‌డిఎల్) సంస్థ షేర్లు దూసుకుపోతున్నాయి. మూడురోజుల క్రితమే మార్కెట్‌లోకి వచ్చిన సంస్థ వరుసగా లాభాల్లో కొనసాగుతోంది.

ఐపిఒ ఇష్యూధర రూ.800 కాగా ప్రస్తుతం రూ.1324 వద్ద ట్రేడ్ అవు తోంది. తొలి పబ్లిక్ ఇష్యూలో భాగంగాషేర్లు దక్కించుకున్నవారికి 60శాతానికి పైగా ప్రతిఫ లాన్ని అందించింది. అంటే ఐపిఒలో ఎవరైనా రూ.లక్ష ఇన్వెస్ట్‌చేసి ఉంటే వారిసొమ్ము మూడు రోజుల్లోనే రూ.1.60 లక్షలు దాటిందని అంచనా వేస్తున్నారు ఈ ఐపిఒలో క్యూఐబి కోటా 103 రెట్లు కొనుగోళ్లు జరిగింది.

# కృత్రిమమేధలో జిపిటి5తో జాగ్రత్త



### మైక్రోసాఫ్ట్ సిఇఒకు ఎలాన్ మస్క్ అలర్ట్!

**న్యూయార్క్, ఆగస్టు 8:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రపంచంలో మరో పెను సంచలనం నమోదైంది. టెక్ దిగ్గజం ఓపెన్ ఎఐ తన సరికొత్త, అత్యంత శక్తిమంతమైన ఎఐ మోడల్ జిపిటి5ను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసింది. ఈ అత్యాధునిక టెక్నాలజీని వినియోగదారులందరికీ ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించడం టెక్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్, మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్లను ఉద్దేశించి చేసిన ఒక వ్యాఖ్య ఇప్పుడు ప్రకంపనలు సృష్టిస్తోంది. ఎలాన్ మస్క్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, ఓపెన్ఎఐ మైక్రోసాఫ్ట్‌ను బతికుండగానే మింగేస్తుందంటూ సత్య నాదెళ్లకు సూటి హెచ్చరిక జారీ చేశారు. ఎఐ రంగంలో ఓపెన్ఎఐకి మైక్రోసాఫ్ట్ ప్రధాన భాగస్వామిగా ఉన్న తరుణంలో మస్క్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఓపెన్ఎఐ సిఇఒ సామ్ ఆల్ట్‌మన్ మాట్లాడుతూ, ఇది ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఎజిఐ) దిశగా వేసిన అతిపెద్ద ముందడుగు అని అభివర్ణించారు. జిపిటి3ని ఒక హైస్కూల్ విద్యార్థితో, జిపిటి4ని కాలేజీ విద్యార్థితో పోల్చిన ఆయన, జిపిటి5 ఒక పిహెచ్‌డీ స్థాయి నిపుణుడితో సమానమని అన్నారు. దీని సామర్థ్యం చూసి తాను భయపడ్డానన్నారు.

తాను పరిష్కరించలేకపోయిన ఒక క్లిష్టమైన సమస్యను జిపిటి5 సునాయాసంగా పరిష్కరించినప్పుడు, తాను పనికిరానివాడినని అనిపించిందని ఆల్ట్‌మన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎలాన్ మస్క్ హెచ్చరికపై మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల హుందాగా స్పందించారు. గత 50 ఏళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకోవడం, భాగస్వామ్యాలు, పోటీ అన్నీ ఉంటాయి. మా అజూర్ ప్లాట్‌ఫామ్‌పై గ్రాక్ 4 కోసం ఎదురుచూస్తున్నాం, గ్రాక్ 5 కోసం కూడా ఆసక్తిగా ఉన్నామని నాదెళ్ల బదులిచ్చారు. మైక్రోసాఫ్ట్ తన 365 కోపైలట్, గిట్‌హబ్ కోపైలట్, అజూర్ ఎఐ ఫౌండ్రీ వంటి అన్ని ప్రధాన ఉత్పత్తులలో జిపిటి 5ను అనుసంధానించినట్లు ఆయన ప్రకటించారు. మరోవైపు, తన సొంత ఎఐ ప్లాట్‌ఫామ్ గ్రాక్‌ను వెనకేసుకొచ్చిన మస్క్, ఇప్పటికీ గ్రాక్ 4 హెవీ మోడలే అత్యంత శక్తిమంతమైనదని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ప్రముఖ ఎఐ కోడింగ్ ఎడిటర్ కర్సర్ ఎఐ కూడా తమ ప్లాట్‌ఫామ్‌లో జిపిటి5ను ఉచితంగా అందిస్తున్నట్లు ప్రకటించింది. తాము పరీక్షించిన వాటిలో ఇదే అత్యంత తెలివైన కోడింగ్ మోడల్ అని తెలిపింది. జీపీటీ5 ఉచితంగా అందుబాటులోకి రావడంతో ఏఐ రంగంలో పోటీ మరింత తీవ్రరూపం దాల్చింది.



## నాకు బోర్డు సంపూర్ణ మద్దతు

### - ఇంటెల్ సిఇఒ

**సియాటెల్, ఆగస్టు8:** కంప్యూటర్ చిప్ దిగ్గజం ఇంటెల్ కార్పొరేషన్ సిఇఒ లిప్ బు టాన్ తనకు కంపెనీ బోర్డుసభ్యుల మద్దతు పూర్తిగా ఉందని తెలిపారు. తనపై తప్పుడు ప్రచారానికి సంబంధించి వివరణ ఇచ్చేందుకు శ్వేతసౌధాన్ని సంప్రదించామన్నారు. అమెరికా, ఆర్థిక జాతీయభద్రతను మెరుగుపరిచేలా ఉన్న అధ్యక్షుడి లక్ష్యాలను పంచు కుంటానన్నారు. గతంలో తాను పనిచేసిన వాల్డన్ ఇంటర్నేషనల్; కాడెన్స్ డిజైన్ సిస్టమ్స్ గురించి తప్పుడు సమాచారం వ్యాప్తిచేసార న్నారు. ఎల్లవేళలా తాను అత్యున్నత స్థాయి న్యాయనైతిక విలువలకే కట్టుబడి ఉన్నానని ఆయన ఉద్యోగులకు రాసిన లేఖలో తెలిపారు. ప్రస్తుత కీలక స్థితిలో ఇంటెల్‌కార్పొరేషన్‌కు నాయకత్వం వహించడం కేవలం ఉద్యోగం కాదని అదొక గౌరవమని, నాపేరుప్రతిష్టలు కేవలం విశ్వాసంతోనే సాధించుకున్నట్లు చెప్పారు. మలేసియాలో పుట్టిపెరిగిన లిప్‌బుటాన్ వివాదాస్పద వ్యక్తంగా పేరుపడ్డారు. రాజీనామా చేయాలని అంటూ అమెరికా అధ్యక్షుడు తన ట్రూత్ మీడియా పోసు పెట్టడంతో అగ్గిరాజుకుంది. టాన్ తాను సొంతంగా వెంచర్‌ఫండ్లు స్థాపించి వందలాదిచైనా కంపెనీల్లో పెట్టుబడులు పెట్టినట్లు ప్రచారం జరిగింది. వాటిలోకొన్ని చైనా మిలిటరీ సంస్థలుకూడా ఉన్నట్లు ఒక అంతర్జాతీయ వార్తాసంస్థ వెల్లడించడంతో అగ్గిరాజేసుకుంది.

### ట్యారిఫ్ ఎఫెక్ట్! ఆర్డర్లు నిలిపివేసిన వాల్‌మార్ట్, అమెజాన్!




**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం భారత వస్త్ర పరిశ్రమను పెను సంక్షోభంలోకి నెట్టింది. భారత వస్తువులపై ఏకంగా 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ఆయన ప్రకటించడంతో వాల్‌మార్ట్, అమెజాన్, టార్గెట్, గ్యాప్ వంటి దిగ్గజ రిటైల్ సంస్థలు భారత్ నుంచి ఆర్డర్లను తక్షణమే నిలిపివేశాయి. ఈ మేరకు భారత ఎగుమతి దారులకు శుక్రవారం సమాచారం అందినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అమెరికాలోని కొనుగోలుదారులు తమకు లేఖలు, ఈమెయిళ్ల ద్వారా ఈ విషయం తెలియజేశారని, తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వస్త్రాలు, టెక్స్‌టైల్స్ రవాణాను నిలిపివేయాలని కోరినట్లు ఎగుమతిదారులు చెబుతున్నారు. పెరిగిన సుంకాల భారాన్ని పంచుకోవడానికి అమెరికన్ కంపెనీలు అంగీకరించడం లేదు. మొత్తం భారాన్ని భారత ఎగుమతిదారులే భరించాలని స్పష్టం చేస్తున్నాయి. ఈ కొత్త సుంకాల వల్ల ఎగుమతి ఖర్చులు 30 నుంచి 35 శాతం వరకు పెరిగే అవకాశం ఉండటంతో ఈ భారాన్ని మోయడం అసాధ్యమని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఈ పరిణామం ఫలితంగా అమెరికాకు వెళ్లే ఆర్డర్లు 40 నుంచి 50 శాతం వరకు పడిపోవచ్చని, తద్వారా భారత పరిశ్రమకు ఏటా 4 నుంచి 5 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 35 వేల కోట్లకు పైగా) నష్టం వాటిల్లుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వెల్‌స్పన్ లివింగ్, గోకుల్‌దాస్ ఎక్స్‌పోర్ట్స్, ఇండో కౌంట్, ట్రైడెంట్ వంటి ప్రధాన భారతీయ ఎగుమతి సంస్థలపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ కంపెనీలు తమ మొత్తం అమ్మకాల్లో 40 నుంచి 70 శాతం వరకు అమెరికా మార్కెట్‌పైనే ఆధారపడి ఉన్నాయి. ఈ పరిస్థితి మన పోటీ దేశాలైన బంగ్లాదేశ్, వియత్నాంలకు వరంగా మారే ప్రమాదం ఉంది. ఆ దేశాలపై అమెరికా కేవలం 20 శాతం సుంకాన్నే విధిస్తోంది. దీంతో భారత ఎగుమతిదారులు తమ మార్కెట్ వాటాను కోల్పోతామని ఆందోళన చెందుతున్నారు. ఇది భారత పరిశ్రమకు పెద్ద ఎదురుదెబ్బ అని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ అభిప్రాయపడింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 36.61 బిలియన్ డాలర్ల విలువైన భారత టెక్స్‌టైల్స్, వస్త్రాల ఎగుమతుల్లో అమెరికా వాటానే 28 శాతంగా ఉంది. తాజా పరిణామాలతో భారత ఎగుమతిదారులు తీవ్ర గందరగోళంలో పడిపోయారు.




### 12.5% పెరిగిన ఎస్‌బిఐ నికరలాభం!

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో అద్భుతమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి గాను రూ. 19,160 కోట్ల నికర లాభాన్ని ఆర్జించినట్టు శుక్రవారం వెల్లడించింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 12.5 శాతం అధికం. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో బ్యాంకు నికర లాభం రూ. 17,035 కోట్లుగా ఉంది. బ్యాంకు నిర్వహణ లాభం కూడా గణనీయంగా పెరిగింది. గతేడాదితో పోలిస్తే 15.49 శాతం వృద్ధితో రూ. 30,544 కోట్లకు చేరినట్టు ఎస్‌బిఐ తెలిపింది. అయితే, రుణాలపై వచ్చే వడ్డీకి, డిపాజిట్లపై చెల్లించే వడ్డీకి మధ్య వ్యత్యాసమైన నికర వడ్డీ ఆదాయం మాత్రం దాదాపు స్థిరంగా రూ. 41,072.4 కోట్ల వద్ద నిలిచింది. ఈ త్రైమాసికంలో ఎస్‌బిఐ ఆస్తుల నాణ్యత మరింత మెరుగుపడటం విశేషం. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 1.83 శాతానికి తగ్గగా, నికర నిరర్థక ఆస్తులు 0.47 శాతానికి పరిమితమయ్యాయి. మంచి రుణాలు మొండి బకాయిలుగా మారే రేటును సూచించే స్లిప్పేజ్ రేషియో కూడా 0.75 శాతానికి తగ్గింది. ఇది బ్యాంకు ఆర్థిక పటిష్ఠతకు సంకేతంగా నిలుస్తోంది. వివిధ రంగాలకు అందించే రుణాల్లోనూ బ్యాంకు బలమైన వృద్ధిని నమోదు చేసింది. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎస్ఎంఇ)కు ఇచ్చే రుణాలు వార్షిక ప్రాతిపదికన 19.10 శాతం పెరిగాయి. వ్యవసాయ రుణాలు 12.67 శాతం, రిటైల్ రుణాలు 12.56 శాతం చొప్పున వృద్ధి చెందాయి. కార్పొరేట్ రుణాలు 5.7 శాతం పెరిగాయి. మరోవైపు, బ్యాంకు వద్ద కరెంట్, సేవింగ్స్ ఖాతాల్లోని (కాసా) డిపాజిట్లు 8 శాతం పెరిగాయి. బ్యాంకు మొత్తం అడ్వాన్సులు రూ. 42.5 లక్షల కోట్లకు చేరాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps